

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | నవంబర్ 5, 2023 | www.navatelangana.com

అజేయుడు 'దయన్న' ... మరోమారు పాలకుర్తి బరిలో





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్‌రావు అజేయుడిగా తన జైత్రయాత్రను కొనసాగిస్తున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం నుండి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ఆ నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వ్ కావడంతో పాలకుర్తి నుండి పోటీచేసి వరుసగా మూడు సార్లు విజయం సాధించి హ్యాట్రిక్‌తో రికార్డు సృష్టించారు. రెండుసార్లు హ్యాట్రిక్ సాధించిన ఎమ్మెల్యేగా 'దయన్న' అరుదైన రికార్డు సృష్టించారు. పాలకుర్తి నియోజకవర్గంలో వరుసగా 2009, 2014, 2018లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో 1994, 1999, 2004లో వరుసగా ఎమ్మెల్యేగా గెలిచారు. 2008లో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలో ఒకసారి టిడిప నుండి పోటీ చేసి ఎంపిగా విజయం సాధించారు. వర్ధన్నపేట, పాలకుర్తి నియోజకవర్గాల నుండి డబుల్ హ్యాట్రిక్ సాధించి వరుసగా 6సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఎర్రబెల్లి దయాకర్‌రావు మరోమారు పాలకుర్తి నియోజకవర్గం నుండి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం నుండి 1994, 1999, 2004లో వరుసగా టిడిపి నుండి ఎమ్మెల్యేగా విజయం సాధించి హ్యాట్రిక్ సాధించారు. వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వ్ చేయడంతో పాలకుర్తి నియోజకవర్గం నుండి పోటీ చేశారు. 2009, 2014లలో టిడిపి అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించగా, 2018లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించా రు. మరోమారు బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. 'ఎర్రబెల్లి' టిఆర్ఎస్‌లో చేరి గత ఎన్నికల్లో విజయం సాధించాకనే సీఎం కేసీఆర్ తన కేబినెట్‌లో కీల కమైన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా పథకం మంత్రిగా చేశారు. టీడీపీలో పనిచేసిన సందర్భంలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా మంత్రి పదవి దక్కని 'ఎర్రబెల్లి'కి సీఎం కేసీఆర్ మంత్రిని చేయడం పట్ల అత్యంత విధేయతను ప్రదర్శించారు.

అపారమైన అనుభవంతో..

రాజకీయాల్లో అపారమైన అనుభవాన్ని గడించిన ఎర్రబెల్లి దయాకర్‌రావును ప్రజలు ముద్దుగా 'దయన్న'గా పిలుచుకుంటారు. క్లిష్ట సమయాల్లోనూ తనదైన శైలిలో దయాకర్‌రావు విజయం సాధించడం గమనార్హం. 2009 ఎన్నికల్లో టిడిపి నుండి పాలకుర్తిలో తొలిసారి పోటీ చేసిన దయాకర్‌రావు తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి డాక్టర్ దుగ్యాల శ్రీనివాసరావుపై 2,673 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2014లో మళ్లీ టీడీపీ నుండి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి 'దుగ్యాల'పై 4,313 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఈ రెండు ఎన్నికల్లో 'ఎర్రబెల్లి', 'దుగ్యాల' నువ్వా ? నేనా ? అన్నట్టు తలపడ్డారు.

భారీ మెజార్టీతో రెండో హ్యాట్రిక్

పాలకుర్తి నియోజకవర్గంలో 2018లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన ఎర్రబెల్లి దయాకర్‌రావు భారీ మెజార్టీతో విజయం సాధించి రెండో హ్యాట్రిక్ సాధించారు. ఈ ఎన్నికల్లో 'ఎర్రబెల్లి' తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి జంగా రాఘవరెడ్డిపై 53 వేల 53 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. 'ఎర్రబెల్లి' తన కెరీర్‌లో ఎమ్మెల్యేగా సాధించిన మెజార్టీల్లో ఇదే భారీ మెజార్టీ కావడం గమనార్హం.

పాలకుర్తి నుండి మరోమారు ..

పాలకుర్తి నియోజకవర్గం నుండి మరోమారు బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎర్రబెల్లి దయాకర్‌రావు రంగంలోకి దిగారు. తొలినుండే తనదైన ప్రచారంతో దూసుకుపోతున్నారు. ఒకపక్క 'ఎర్రబెల్లి', మరోవైపు ఆయన సతీమణి ఉషాదయాకర్‌రావు నియోజకవర్గవ్యాప్తంగా సుడిగాలి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈసారి ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 'ఎర్రబెల్లి' పాలకుర్తిలోనే క్యాంప్ వేసి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పార్టీ శ్రేణుల్లో ఎలాంటి అసహనానికి చోటు ఇవ్వకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రచారంలో వేగాన్ని పెంచారు.

ఏదేమైనా ఈ ఎన్నికల్లోనూ భారీ మెజార్టీతో విజయం సాధించి ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధికసార్లు గెలిచిన ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అదేజరిగితే ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో 'ఎర్రబెల్లి' తనదైన ముద్ర వేసినట్టేనని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

తూర్పులో పోటా పోటీగా ప్రచారాలు

- గెలుపుపై ధీమాలో ఎవరికి వారే...
- హోరెత్తుతున్న ప్రచార శైలీ
- ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తున్న నేతలు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గం శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున కొండా సురేఖ, బీ ఆర్ఎస్ పార్టీ నుండి నన్నపునేని నరేందర్, బిజెపి పార్టీ నుండి ఎర్రబెల్లి ప్రదీప్ రావు బరిలో దిగుతున్న విషయం విధితమే. తూర్పు నియోజకవర్గంలోనే ప్రజలకు ఎల్లవేళలా అండదండలను అందించే వారం మేమంటే మేమే అని ఓటర్ల ముంగీటికి నాయకులు వెళ్తున్నారు. ఎట్టకేలకు తూర్పులో ప్రధాన పార్టీల అభ్యర్థుల తమ అభ్యర్థిత్వం పూర్తిగా ఖరారు కావడంతో నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో పార్టీ కార్యకర్తల్లో జోష్ అందుకున్నది. ఈ క్రమంలో కొంతమంది కార్పొరేటర్లు ఒక పార్టీ నుండి మరొక పార్టీకి మారుతున్న పరిస్థితులు అడప దడపా గోచరిస్తున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీలు గడపగడపకు వెళ్లి సమస్యల పరిష్కార దిశకు సహకరిస్తామని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. వివిధ పార్టీలోని నాయకులు అనుకూల వర్గీయుల మద్దతు కూడగట్టెందుకు సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల వర్గీయులు తమ అనుచరులతో కలిసి అసమ్మతి నాయకులు ఎవరైనా ఉంటే ఆయా నాయకుల దగ్గరకు వెళ్లి కలుస్తూ తమకు అనుకూ లంగా మారల్చుకునేట్లు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. సదరు నాయకులు కూడా కొన్ని ఆయా పార్టీలకు అనుకూలంగా మద్దతు ఇచ్చేందుకు ఉత్సాహన్ని ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తుంది. ఈసారి ఎలాగైనా వరంగల్ తూర్పులో ఎవరికి వారే తమ జెండాను ఎగరవేస్తామని ధీమాతో ఉన్నారు.

ఇప్పటికే వరంగల్ తూర్పులో ప్రతి డివిజన్‌లో తమదంటూ ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని వివిధ పార్టీల అభ్యర్థులు కార్యకర్తలతో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. వివిధ డివిజన్ లోని ఓటర్ల ఎలక్షన్ల తీరును గమనిస్తు ఉండడం విశేషం. ఈసారి తెలంగాణ ఉద్యమకారులు,ప్రజలు తూర్పులో జరుగుతున్న ఎలక్షన్ల వైఖరిని సునిశితంగా గమనిస్తున్నారు. తూర్పు లోని రాజకీయ ప్రధాన పార్టీలు వ్యూహాలను ప్రతి వ్యూహాలతో తమ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. గతం నుండి కొండా సురేఖ గెలుపు బాటలో కొండా మురళి వెన్నంటి ఉంటూ ప్రత్యేక కార్యాచరణతో కాంగ్రెస్ కార్యకర్తలను కొండ వర్గీయులను మమేకం చేస్తూన్న పరిస్థితులు గోచరిస్తున్నాయి.

అదేవిధంగా బీఆర్ఎస్‌కు చెందిన అభ్యర్థి నన్నపనేని నరేందర్ పార్టీ శ్రేణులతో కలిసి గత అనుభవాల దృష్ట్యా తమ అనుకూలమైన వారిని తమ ఓటు బ్యాంకుపోకుండా గట్టి ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు స్వయంగా తాను కూడా గట్టి పోటీ ఇచ్చేందుకు ప్రత్యేక కార్యా చరణ రూపొందించుకొని ఇప్పటికే అన్ని వార్డు లలో ప్రచారాన్ని మొదలు పెట్టారు. తూర్పులోని ప్రధాన పార్టీలన్నీ ఈసారి జరగబోయే ఎలక్షన్లలో ప్రత్యక్షంగా ఓటర్ల దగ్గరికి వెళ్తూ తమ గెలుపును కాయం చేయాలంటూ తమదైన శైలిలో కోరుకుంటున్నారు.దానికి ప్రతిస్పందనగా ఓటర్లు కూడా అనుకూలంగా ఆసక్తిని కనబరుస్తున్నారు. వచ్చే ఫలితాలలో ఎవరి జెండా తూర్పులో రెపరెపలాడుతుందో వేచి చూడాల్సిందే.

తూర్పులో రెండు నామినేషన్లు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పులో శనివారం రెండవరోజు రెండు నామి నేషన్లను అందజేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీలో నిలబడేందుకునామినేషన్ లను జీడబ్ల్యుఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆమ్‌ఆద్మీపార్టీ నుండి త్రిపు రోజు రవికుమార్, స్వతంత్ర అభ్యర్థిగా కొత్తగట్టు రవిలు వేరు వేరుగా ఆర్ఓ షేక్ రిజ్వాన్ భాషకు నామినేషన్ దాఖలను అందజేశారు.

నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్‌ప్రతాప్‌సింగ్

నవతెలంగాణ-వరంగల్

అసెంబ్లీ సాధారణ ఎన్నికల కొరకు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినప్పుడు రిటర్నింగ్ అధికారి ప్రతి డాక్యుమెంట్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్‌సింగ్ పేర్కొన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన 106 వరంగల్ తూర్పుఅసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆయన సందర్శించగా ఆర్ఓ షేక్ రిజ్వాన్‌బాషా అమిత్‌ప్రతాప్‌సింగ్‌కు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ ఎన్నికల వ్యయ పరిశీలన కార్యాలయంలో అభ్యర్థుల ఖర్చుల నమోదు వివరాలను పరిశీలించి నిర్వహణ పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమిత్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ నామినేషన్ నాటి నుండి అభ్యర్థుల ఖర్చులను రికార్డుల్లో నమోదు చేయాలని, రికార్డుల నిర్వహణ ఎన్నికలు ముగిసే వరకు కొనసాగాలని ఆదేశించారు. పార్టీలకు చెందిన వారి ఖర్చులను పార్టీ పేరుతో ఏర్పాటు చేసిన రిజిస్టర్ లో, ఇండిపెండెంట్ అభ్యర్థులకు సంబంధించిన ఖర్చులను షాడో రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు 2బిలను రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఉచితంగా అందించాలని, నియోజక వర్గానికి సంబంధించిన ఓటరు జాబితాలను అభ్యర్థులు పరిశీలించుకోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రం వారీగా జాబితాను అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా ఆన్లైన్ ద్వారా కూడా పరిశీలించుకునే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నామినేషన్ పత్రాల నమోదులో అభ్యర్థులకు సిబ్బంది సహకరించి ప్రతీ కాలమ్ నమోదు చేసేలా చూడాలని, ఒకవేళ ఏదైనా కాలంలో పూరించాల్సింది ఏమి లేనప్పుడు లేదు/వర్తించదు అని ఖచ్చితంగా రాసేలా చూడాలని సూచించారు.



సెక్యూరిటీ డిపాజిట్ అనంతరం రిటర్నింగ్ అధికారికి అభ్యర్థి నామినేషన్ పత్రాలను సమర్పించినప్పుడు అనెగ్జర్-19, ఫార్మాట్-26 అఫిడవిట్, బ్యాంక్ ఖాతా, కుల ధ్రువీకరణ, ఫోటోలు, ఇతర నియోజకవర్గానికి చెందిన వారైతే వారి ఓటు వివరాలు తెలిపే సర్టిఫైడ్ కాపీ, అభ్యర్థి పోటిచేసే పార్టీ గుర్తులను తెలియజేశారా లేదా, మొదలైనవి క్షుణ్ణంగా పరిశీలించాలని, నామినేషన్ స్వీకరణ అనంతరం స్క్రూటీనికి సంబందించిన సమయాన్ని అభ్యర్థులకు తెలియజేయాలని అన్నారు. నామినేషన్ సమర్పించిన అనంతరం అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించినవివరాలను

మిగతా 2లో...

నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేస్తూ క్యాండిడేట్ హ్యాండ్ బుక్ మొదలైనవి అందించాలని, నామినేషన్ తో పాటు అభ్యర్థి సమర్పించిన పత్రాల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిస్ ఉర్ రషీద్, జిల్లా వ్యయ పరిశీలన నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి, సహాయ వ్యయ పరిశీలనాధికారి మానసా, డిపిఆర్ ఓ ఆయుబ్ అలీ, తహశీల్దార్ ఇక్బాల్, నాగేశ్వర్ రావు తదిత రులు పాల్గొన్నారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మట్టెవాడ



ఆర్థిక బాధలకు తోడు ఒంటరి జీవితంపై విరక్తి తో ఓ వ్యక్తి రైలుకింద పడి ప్రాణాలు తీసుకున్న సంఘటన వరం గల్ కాజీపేట రైల్వేస్టేషన్‌ల మధ్య శనివారం జరిగింది. రైల్వే పోలీసులు అందించిన వివరాల మేర కు వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లక్ష్మీపురం బంధంపల్లి గ్రామానికి చెందిన మృతుడు మాదం రవి (42) ఐదేళ్ల క్రితం తన భార్య రమ చనిపోయిన దగ్గర నుండి ఒంటరిగా ఉంటూ గత నాలుగు సంవత్సరాలుగా వరంగల్‌లో కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఒంటరిని అనే బాధతో ఆర్థికపరమైన సమస్యల వల్ల జీవితంపై విరక్తి చెంది అప్ లైన్ వరంగల్ కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య సంతోషిమాత గుడి ఎదురుగా గల రైల్వే ట్రాక్ పై అప్‌లైన్ పై వెళ్తున్న ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ కింద పడి ఆత్మహత్య చేసుకొన్నాడు. రైలు బలంగా డి కొట్టడం తో తలకు ఇతర శరీర భాగాలకు బలమైన రక్తగాయాలై రెండు ట్రాక్ ల మధ్యన పడి అక్కడికక్కడే మృతిచెందాడు. శవ పంచానామా అనంతరం శవాన్ని చనిపోయిన వ్యక్తి తండ్రి సమ్మయ్యకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

పాఠశాలకు ఫర్నిచర్ వితరణ

నవతెలంగాణ-గీసుకొండ

మండలంలోని ఆదర్శ గ్రామం మరియాపురంలో గల సెయింట్ జాన్స్ సిల్వర్ జూబ్లీ సందర్భంగా పాఠశాలలో 1998లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆ పాఠశాలకు ఫర్నిచర్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లం బాల్‌రెడ్డి, సిస్టర్ ఫ్రాన్సినా, సిస్టర్ మేరీ, పంచాయతీ కార్యదర్శి స్వప్న, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి ఒగ్లాపూర్ ఎంపీటీసీ

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఓగ్లాపూర్ ఎంపీటీసీ శ్రీలత రాధాకష్ణ శనివారం ఉదయం పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశం రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాధాకృష్ణ గ్రామ ఏడవ వార్డు మెంబర్ గా ఉన్నారు. ఇరువురు కూడా కాంగ్రెస్‌పార్టీ నుండి గతంలో గెలిచినప్పటికీ తదనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, రాస మల్ల కిరణ్, గుడిపాటి శ్రీధర్‌రెడ్డి, బీరం రజనీకర్ రెడ్డి, పోలేపాక శ్రీనివాస్, దామెర శంకర్, కిన్నెర కోటి తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలకు కేరాఫ్ కాంగ్రెస్

నవతెలంగాణ-గీసుగొండ

మోసపూరిత హామీలు ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీదే కేరాఫ్ అడ్రస్ అని ఎమ్మెల్యే చల్లా కాంగ్రెస్ పార్టీని ఏద్దేవా చేశారు. మండలంలోని ఆరేపల్లి నుండి పలువురు కాంగ్రెస్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి జెడ్పీటీసీ పీడీఆర్ ఆధ్వర్యంలో బీఅర్ఎస్‌లోకి చేరగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరభవన్ రాజ్ కుమార్, రఘుపతి రెడ్డి సిందె విజయ్, నరేష్ నరేష్, ఏకాంబ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-ఐనవోలు

పెరుమాండ్ల గూడెం గ్రామంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గెలుపు కోసం గ్రామంలో గడప గడపకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివద్ధి పథకాల గురించి ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో తక్కలపెల్లి పాపారావు, బూత్ కన్వీనర్ కావటిస్వామి, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపెల్లి చందర్ రావు, దుప్పెల్లి కొమురయ్య, గ్రామ సర్పంచ్ పిడుగు రజిత, పడదెల రవీందర్రావు, జిల్లా మహేందర్, పిడుగు రవీందర్, వరంగంటి రాములు, పిడుగు యాకమల్లు, పిడుగు ఐలయ్య, పిడుగు లింగయ్య, పిడుగు అశోక్, మేకల చేరాలు,కందిక రాజబాబు, కందిక రాజు, కందిక రాజశేఖర్, కందిక హరీష్, కావటి వెంకన్న, జిల్లా బాబు, జిల్లా యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన నగదుకు గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిష్కారం

నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల్లో స్వాధీనం చేసుకున్న నగదు,ఇతర వస్తువులు తిరిగి అప్పగించాలంటే తగిన ఆధార పత్రాలను చూపించాలని జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా త్వరిత పరిష్కరిస్తారని జిల్లా గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ బి సంజీవరెడ్డి అన్నారు.శనివారం వరంగల్ జిల్లాలో వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల్లో 53 కేసులు గ్రీవెన్స్ సెల్ కు వచ్చాయని వాటిని సంబంధించిన నగదు మొత్తం రూ.1,15,44,170ల మొత్తం తగిన ఆధారాలతో జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ ద్వారా ప్రజలకు అందివ్వడం జరుగిందని సంజీవరెడ్డి తెలిపారు. ఎన్నికల్లో గ్రీవెన్స్ పరిష్కారం కోసం నెంబర్ 9100115737 సంప్రదించాలని కోరారు.

ఓటు హక్కు వినియోగంతో ప్రజాస్వామ్యం బలోపేతం



నవతెలంగాణ-నెక్కొండ

ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, మహారాష్ట్ర అడిషనల్ డీజీపీ లక్ష్మీనారాయణ అన్నారు. కన్స్యూమర్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సాధారణ ఎన్నికల్లో ఓటు హక్కు ఆవశ్యకతపై, ఎన్నికల్లో జరిగే అక్రమాలపై ఓటర్లను చైతన్య పరుస్తూ రూపొందించిన కరపత్రాన్ని కన్స్యూమర్స్ కౌన్సిల్ ప్రతినిధులు, జెడి ఫౌండేషన్ ప్రతినిధులు,హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి జెడి ఆవిష్కరించారు. నర్సంపేట మండలం గుంటూరు పల్లి లో జరిగిన కార్యక్రమంలో కరపత్రాలను ఆవశ్య అనంతరం కన్జుమర్స్ కౌన్సిల్ ప్రతినిధులతో మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు ముందు వినియోగదారుల మండలి ఇలాంటి చైతన్య కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. తన వంతుగా ట్విట్టర్ ఖాతా లోను ఈ అంశాన్ని కరపత్రాలను షేర్ చేస్తానని అన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని బాధ్యతాయుతమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కన్జుమర్స్ కౌన్సిల్ స్టేట్ వైస్ చైర్మన్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, జిల్లా కార్యదర్శి ఈగ సత్యనారాయణ, యాదగిరి, వెంకటేశ్వర్లు, హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యద ర్శులు వేములపల్లి రాజు, తూటి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్ ప్రసాద్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ



నవతెలంగాణ-చెన్నారావుపేట

బహుజన రాజ్యస్థాపన కోసం యువతి యువకులు కంకణం కట్టుకోవాలని నర్సంపేట నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి గుండాల మదన్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని మండల కన్వీనర్ ఒంటరి రాముల ఆధ్వర్యంలో బీఎస్పీ బైకుయాత్రను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ యాత్రకు ముఖ్య అతిథిగా గుండాల మదన్‌కుమార్ పాల్గొని బైక్‌యాత్రను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ప్రజల ముందు ఉంచిన మేనిఫెస్టో ఇవ్వాలా ప్రజలకు వాళ్ల బ్రతుకులు మార్చే విధంగా ఉందని. అన్ని గ్రామాల్లో వాడవాడకు తిరుగుతూ ఏనుగు గుర్తును ప్రచారంతో ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బుర్రి సాగర్, గజ్జి దయాకర్, మాసాని రమేష్, స్వప్న, ముదిరాజ్ కుల సంఘ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారికి సముచితస్థానం : దాస్యం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ 51 వ డివిజన్ కు చెందిన వివిధ పార్టీల నుండి 50 మందికి పైగా యువకులు పార్టీ కార్యాలయం బీఆర్ఎస్‌లో చేరగా దాస్యం వినయ్ భాస్కర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేసిఆర్ 2023 మానిఫెస్టో కి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, అభివద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని అన్నారు. యువకులంతా 51వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్‌రావు, డివిజన్ అధ్యక్షుడు గంగాధరి రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారిలో మట్టవంశీ, పోరిక దీపక్, దువ్వ ప్రవీణ్, శ్రీనివాసరావు, రాకేష్, దీపక్, ఉదయ్, రామ్ చరణ్, అక్షిత్, వినయ్ వీరితో పాటు పలువురు పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, నాయకులు కోన శ్రీకర్, శ్యామ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సుపరిపాలన



నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్‌పార్టీతోనే రాష్ట్రం సుపరిపాలన సాధ్యం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతో శ్రీనివాస్ నాయక్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రావులు అన్నారు.మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో శనివారం వంద మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇంటింటి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి సారేద్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గొడుగు బిక్షపతి, గొడుగు రమేష్, బంటి, సంతోష్, పద్మి, మహేష్, సుదర్శన్, వీరన్ననాయక్, మోహన్ నాయక్, పర్వతగిరిలో కూసం రాచందర్, నారాయణపురంలో మోహన్ నాయక్,వడ్లకొండ లో ఎంపిటిసి అత్తి రేవతి,గోరుగుట్ట తండా లో భాస్కర్‌నాయక్, హత్యాతండాలోని లచ్యా తండాలో, మూడెత్తుల తండాలో యాఖునాయక్‌ల ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగించారు.

మాదిగల విశ్వరూప మహా సభకు హాజరు కావాలి



నవతెలంగాణ-హనుమకొండ

ఎస్సీల వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణమాదిగ నాయకత్వంలో జరుగుతున్న పోరాటం అంతిమ దశకు చేరుకుందనీ ఇది మాదిగల న్యాయమైన డిమాండ్ అని న్యూ శాయంపేటలోని అన్ని కుల సంఘాల నేతలు అన్నారు. ఈ నెల 11 జరుగు ఛలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహా సభకు అన్ని కులాలమద్దతు కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మార్పీ ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ ఆధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని కులాల నేతలు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మాదిగల ఉద్యమం నడుపుతున్న మంద కష్ణ మాదిగ మా స్వంత శాయంపేట బిడ్డ అయినందుకు గర్వపడుతున్నామని. మాదిగలు చేస్తున్న పోరాటాన్ని గుర్తించి మాదిగల చిరకాల స్వప్నం అయిన ఎస్సీల వర్గీకరణ కోసం జరుగుతున్న మాదిగల విశ్వరూప మహా సభకు సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా హాజరవడం ఎస్సీల వర్గీకరణ జరుగబోయే ఆశ భావం వ్యక్తం చేశారు మంద కృష్ణ మాదిగ నాయక త్వంలో మాదిగలు చేస్తున్న పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయే ఉద్యమమని భవిష్యత్తులో మంద కృష్ణమాదిగ చరిత్ర గురించి చెప్పినప్పుడు తమ స్వంత గ్రామం అయిన న్యూ శాయం పేట పేరు చరిత్ర పుటల్లో నిలవబోతున్నందుకు గ్రామవాసులుగా ఆనందం వ్యక్తంచేశారు. అనంతరం ఛలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహా సభ కరపత్రాల ఆవిష్కరణ చేసి నవంబర్ 11 న జరుగు మాదిగల విశ్వ రూప మహా సభ హైదరాబాద్ కు ప్రతి కుల సంఘం నుండి ప్రతి ఇంటి నుండి రావాలని ఏకగ్రీవ తీర్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిం డ్ల రాజు, మాజీ కార్పొర్ వేల్పుల మోహన్ రావు, మున్నురు కాపు అధ్యక్షులు , మా జీ కార్పొరేటర్ మాడిశెట్టి శివ శంకర్, మంద కుమార్ మాదిగ, కొయ్యడ మల్లేష్ మాదిగ, మంద రాజు మాదిగ, జన్ను దినేష్ మాదిగ, చేతల్ల శివ మాదిగ, వెనుకంటి సారంగపాణి, కాపు సంఘం ఉపాధ్యక్షులు, మంద ఇద్దయ మాదిగ, కాపు సంఘం సీనియర్ నాయకులు, డాక్టర్ గుండు సదానందం,పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు, జానకి రాములు,కుసుమ శ్యామ్‌లు పాల్గొన్నారు.

ఆడబిడ్డను ఆశీర్వదించాలి

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి నియోజకవర్గ ఆడబిడ్డ చందుపట్ల కీర్తిరెడ్డిని ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని బిజెపి మండల అధ్యక్షులు గడ్డం రమేష్ అన్నారు. కీర్తిరెడ్డి గెలుపు కోరుతూ శనివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చే స్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

నిహాంత్‌కు కల్వకుంట్ల కవిత ఆశీర్వాదం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన తెలంగాణ జాగృతి యువత రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్ కుమారుడు అమ్మ నిహాంత్ పుట్టినరోజు సందర్భంగా శనివారం బంజారాహిల్స్ లోని తెలం గాణ జాగృతి గౌరవఅధ్యక్షురాలు, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ



కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలిశా రు. నిహాంత్ ను ఎమ్మెల్సీ కవిత ఆశీర్వదించి స్వీట్లు తినిపించారు.

నవతెలంగాణ

3

వరంగల్

ఆదివారం | నవంబర్ 5, 2023 | www.navatelangana.com

చెక్ పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన వరంగల్ సీపీ



నవతెలంగాణ-ఖానాపురం

మండల పరిధిలోని మంగళవారి పేట సమీపంలో ఏర్పాటుచేసిన జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందితో మాట్లాడి వారి సౌకర్యాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని స్వయంగా సీపీ దగ్గర ఉండి కొన్ని వాహనాలను తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బుధరావు పేటలో పోలింగ్ బూత్‌లను సందర్శించి పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీ లించారు. ఆయన వెంట నర్సంపేట ఏసీపీ తిరుమల్, దుగ్గొండి సీఐ కిషన్, ఎస్సై మాధవ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

గిరిజనేతరులకు పోడుపై హక్కు పత్రాలు అందిస్తాం

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లబెల్లి

మరోసారి నర్సంపేట ఎమ్మెల్యే గా అవకాశం కల్పించండి నాడు పోడు గిరిజన రైతులకు హక్కు పత్రాలను అందించాను నేడు ఎమ్మెల్యేగా గిరిజనేతరులకు హక్కు పత్రాలు ఇప్పించే పూచి నాదే అని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మూడుచెక్కలపల్లి, ఎర్రచెరువుతండా, వేదానగర్ శంషాబాద్, గోవిందాపూర్, లైన్తండా, కొండాపూర్, ఆసరవెల్లి, రాంపూర్, మేడపల్లి, గొల్లపల్లి, రామారావుతండా,గుండ్లపహాడ్,గాంధీనగర్, ఓల్లేనర్సాయపల్లి, మామిండ్ల వీరయ్యపల్లి, నాగరాజుపల్లి గ్రామాల్లో శనివారం నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సు దర్శన్ రెడ్డి ప్రచారం నిర్వహించగా ప్రచారం తొలి రోజున పెద్దికి ఊరు నీరాజనం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రంగయ్య చెరువు ప్రాజెక్టు పేరిట ఓ మాజీ ఇద్దరు ఎమ్మెల్యేలు కుమ్మక్కై ఊళ్లను ముంపుకు గురి చేసే కుట్రకు పూనుకున్నప్పుడు నేను ఎమ్మెల్యేను కాకపోయినా అడ్డుకొని ఏఒక్క ఊరు ముంపుకు గురికాకుండా రైతులు భూములు కోల్పోకుండా ప్రాజెక్టును రీ డిజైన్ చేయించి ఎక్కడ ఆటంకాలు లేకుండా పూర్తిచేసి గోదావరి జలాలను మన రంగయ్య చెరువుకు తీసుకొచ్చి రైతుల పాదాలను కడిగానని గుర్తు చేశారు.

రంగయ్య చెరువు కాలువలు చివరి ఆయకట్టు వరకు నిర్మించి రెండు పంటలకు నీరు అందించే బాధ్యత నాదే అని అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు రంగయ్య చెరువు రిజర్వాయర్ కాంట్రాక్టు పనులు దక్కించుకొని కోట్ల రూపాయలు మూటకట్టుకోవడానికి పంట పొలాలను, ఊళ్లను ఖాళీ చేయాలని పోలీసులతో లాఠీచార్జి చేయించారని గుర్తు చేశారు. తాను కమిట్మెంట్ తప్ప కాంట్రాక్టు పనులు తెలియని అన్నారు. కెసిఆర్ పాలనలో సబ్బండ వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. అభివద్ధి పనులకు అడ్డుపడుతున్న కాంగ్రెస్ పార్టీకి నాశనం చేయాలని అన్నారు. నర్సంపేట ఖ్యాతిని నలుమూలల తీసుకువెళ్లి మిగిలిన అభివృద్ధి పనులను పూర్తిచేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నర్సంపేట ను మీ ముందు ఉంచుతానని తెలిపారు. నాలుగేళ్లుగా ప్రజల బాగోగులను ఎన్నడూ పట్టించుకోని నాయకులు ఓట్ల కోసం మీ ముంగిట్లకు వచ్చి చెప్పే అసత్య ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. అనునిత్యం ప్రజల వెంటే ఉంటూ కరోనా వంటి కష్టకాలంలో మీ వెంట ఉంటూ సమస్యల పరిష్కారానికి ఎంతగానో కషి చేశానని మరో మారు ఆశీర్వదించి అభివద్ధికి పట్టం కట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, మండల ఎన్నికల ఇంచార్జ్ చెట్టుపల్లి మురళీధర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోటిలింగా చారి, క్లస్టర్ ఇన్చార్జులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, మండ ల నాయకులు, పార్టీకార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-సుబేదారి

అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరిగిన చేతన ర్యాలీలో టీఎన్జీవో కేంద్ర సంఘ నాయకులతో పాటు హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ,కార్యదర్శి బైరి సోమయ్య పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించవలసిందిగా డిమాండ్ చేశారు. దానితో పాటుగా ఉద్యోగుల ఆదాయపు పన్ను పరిమితిని పెంచడంతోపాటు కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు పరచాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్
- అసెంబ్లీ ఎన్నిక వ్యూహాలపై బాధ్యులకు దిశా నిర్దేశం



నవతెలంగాణ-మట్టెవాడ

బంగారు తెలంగాణ దిశగా వెళ్తున్న రాష్ట్రంలో ప్రభుత్వం అందించిన అభి వృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు కళ్ళకు కట్టేటట్లుగా తీసుకువెళ్లి బారాస కు ఓట్లు పడేలా ఓట్ల బాధ్యులు కషి చేయాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్, బారస వరంగల్ తూర్పు ఎన్నికల బాధ్యులు బండ ప్రకాష్ సూచించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో 32, 33, 34, 35, 36, 39 డివిజన్ల 100 ఓట్ల బాధ్యులతో ఆకుతోట కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఎన్నిక ల్లో అ నుసరించాల్సిన వ్యూహాల పట్ల వారికి దిశా నిర్దేశం చేశారు. ఆయనతో , ఖాదీ బోర్డ్‌చైర్మన్ మౌలానాలు ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ లు విజయానికి అనుసరించిన వ్యూహాలను తెలియజేశారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణ బంగారు తెలంగాణ దిశగా సాగుతున్నాం మనం కార్యకర్తలుగా నిరంతరం ప్రజల్లోఉండి కేసీఆర్ అభివృద్ధి సంక్షేమం ప్రజలకు కళ్ళకు కట్టినట్టు వివరించాలని ఎమ్మెల్యేగా నరేందర్ ఈ తూర్పు నియోజక వర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేశారని ఆ చేసిన అభివద్ధిని, కాలనీలోని ప్రగతిని కేసీఆర్ సర్కారు ద్వారా లబ్దిపొందిన ప్రతి ఒక్కరినీ కలసి అర్థమైయ్యే విధంగా వివరించి ఓటు అభ్యర్థించాలన్నారు. కేసీఆర్ గెలుపు ఆవశ్యకత కాంగ్రెస్, బీజేపీ తెలంగాణలో దుర్మార్గంగా వ్యవహరి స్తున్న తీరు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాం గ్రెస్ పాలకుల హత్య రాజకీయాలు, బీజేపీ మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెట్టె విషయాన్ని ప్రజల్లో ఎండగడుతూ కేసీఆర్ మ్యానిఫెస్టోను బలంగా ప్రజల్లోకి తీసుకొని పోవాలన్నారు. నరేందర్ గెలుపుతో ఈ నియోజకవర్గ అభివద్ధి ముందుకు సాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ సర్కార్ ప్రజలకు గొప్ప పాలన అందిస్తుందని మన ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి ప్రతి డివిజన్‌లో డివిజన్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప ని చేయాలి ప్రతికార్యకర్త ఒక సైనికుడిలా ముందుకు కదలలి అని బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోని ప్రజల్లో వివరించాలని లీడర్లు కార్యకర్తల మధ్య సమన్వయంతో పని చేసి మన పార్టీని గెలుపుకు కృషి చేయాలని అన్నారు.

రూ.4100 కోట్ల అభివద్ధి పనులకు ప్రజలకు వివరించి ప్రతి డివిజన్ లో జరిగిన అభివృద్ధి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్, వివిధ డివిజన్లో కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు పోలింగ్ బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే పేదల జీవితాల్లో వెలుగులు

- ఆరు గ్యారంటీలతో ఆర్థిక స్వావలంభన
- కాంగ్రెస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క

నవతెలంగాణ-తాడ్వాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సీతక్క అన్నారు. శనివారం మండలంలోని లింగాల ఏజెన్సీ ప్రాంతం, సరిహద్దు గ్రామాలైన మామిడిగూడెం, కోమట్లగూడెం, ఎల్లాపురం, కాటినగరం గ్రామాల్లో ఉచితంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏజెన్సీ గ్రామాల నుండి 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ హయాం లో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను అమలు చేసి తీరుతామని వివరించారు. ములుగు అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఇక్కడి యువ



తకు ఉపాధి అవకాశాలు లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోట్లు సంపాదించుకొని ములుగు అభివృద్ధిని గాలికి వదిలేశారని విమర్శించారు. ఏ గ్రామానికి వెళ్లినా అభివద్ధి కానరావడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 150మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సీతక్క కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మండల అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ నాయకులు, మహిళ సంఘాల నాయకులు సహకార సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వాహనాన్ని తనిఖీ చేయండి : ఎన్నికల పరిశీలకులు



నవతెలంగాణ-వరంగల్

ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్ అన్నారు. శనివారం వరంగల్ (తూర్పు)106- నియోజకవర్గ పరిధిలోని అన్‌లిమిటెడ్ వద్ద, లేబర్ కాలనీ గొర్రె కుంట క్రాస్ వద్ద స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీమ్ బందాల పనితీరు, వాహనాల తనిఖీ తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించుటకు గట్టి నిఘా పెట్టాలన్నారు.

డబ్బు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై దష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యయ పరిశీలన నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీమ్ బాధ్యులు యుసుఫోద్దిన్, శ్రీనివాస రెడ్డి, సిబ్బంది కృష్ణమూర్తి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

- డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఓటుహక్కును ప్రతీఒక్కరు స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని హనుమకొండ డీఎంహెచ్‌వో బి.సాంబశివ రావు ఓటర్లకు పిలుపునిచ్చారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు డాక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న సిబ్బంది ద్వారాస్వీప్ ఓటర్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం బోడగుట్ట పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని దర్గా, కాజీపేట్ బస్తీ దావఖాన నుండి దర్గా రైల్వే ట్రాక్ వరకు అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు ఉన్న ప్రతిఒక్కరూ నవంబర్ 30 వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తుందన్నారు. ఎన్నికలలో ఎటు వంటి ప్రలోబాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్ల కార్డులు, నినాదాలతో ర్యాలీ నిర్వహించినారు.

ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలు, డాక్టర్లు, సిబ్బందితో దర్గా చౌరస్తాలోని మహాత్మా గాంధీ చౌక్ వద్ద ఓటరు ప్రతిజ్ఞ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ యాకూబ్ పాషా, డాక్టర్ సృజన, డాక్టర్ వివేక్ వర్ధన్, అశోక్ రెడ్డి, సిహెచ్‌ఓ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలలో రూ.97 వేల నగదు సీజ్

నవతెలంగాణ-శాయంపేట

పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట స్టేజి వద్ద సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం పరకాల రూరల్ సిఐ మల్లేష్, ఎస్సై దేవేందర్ బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌తో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టారు. వరంగల్ నుండి పరకాల కు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సిద్ధంశెట్టి నితిన్ వాహనాన్ని ఆపి, అతని వద్దనున్న బ్యాగును తనిఖీ చేయగా అందులో రూ.97 వేల నగదు లభ్యమైంది. ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా ఎలాంటి పత్రాలు లేకుండా నగదు తీసుకెళుతుండగా పట్టుకొని సీజ్ చేసి పరకాల ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు సీఐ మల్లేష్ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో నగదుకు సంబంధించిన పత్రాలు లేకుండా నగదు తీసుకువెళ్ళవద్దని సీఐ సూచించారు.

4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | నవంబర్ 5, 2023 | www.navatelangana.com

ఓటరు అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-సుబేదారి

గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ 49 డివిజన్లో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం మెప్మా పిడి భద్రునాయక్ 49వ డివిజన్లో బిఎల్ఓ లు, సూపర్వైజర్స్, సీఓ నాగరాజుతో ఓటరు అవగాహన పై సమావేశం నిర్వహించారు. హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశానుసారము స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్ల కు ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి తెలుపుతూ అందరూ ఓటు హక్కును వినియోగించు కోవాలని ప్రత్యక్ష చేశారు. ప్రత్యేకంగా సిఓ, ఆర్పి, అంగన్వాడి టీచర్స్ ,ఆశాలకు ఓటింగ్ పర్సంటేజీ ఎందుకు తక్కువ ఉంది ఓటింగ్ పర్సంటేజీ పెంచాలని అన్నారు. ఓటర్లకు అవగాహన కల్పించడం కోసం 49వ డివిజన్ నాగేంద్రనగర్ ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాం ఇంకా ఎక్కువగా చేయాలని మెప్మా పి డి అన్నారు.మన భారత దేశం అభివద్ధి పథంలో నడవాలంటే అందరూ ఓటు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు

ప్రశాంతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవాలి

- గొడవలకు పాల్పడితే క్రిమినల్ కేసులు
- హెచ్చరికలు జారీ చేసిన ఈస్ట్జోన్ డీసీపీ



నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామాలలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు ప్రశాంతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించుకోవాలని ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ సూచించారు.శనివారం రాత్రి మండలంలోని అక్కంపేట గ్రామంలో సిఐ రవిరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్ని రాజకీయ పార్టీల సమావేశంలో ముఖ్య అతిథిగా ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని..ధనస్వామ్యం చేయకుండా చూడాల్సిన బాధ్యత అన్ని పార్టీల నాయకులపై ఉందన్నారు.ఎన్నికల సమయంలో పోలీసులకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని డీసీపీ కోరారు.గొడవలు సష్టిస్తూ దౌర్జన్యాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అఖిలపక్ష నేతలను హెచ్చరించారు. ఆత్మకూరు మండలంలోని సమస్యాత్మకమైన గ్రామాలను గుర్తించామని ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని పార్టీల నాయకులు నిజాయితీగా ఓటర్లకు చెయ్యబోయే పనులు చెప్పి స్వచ్ఛందంగా ఓట్లను అడగాలన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురిచేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అన్ని పార్టీల నాయకులు సహకరించాలని పరకాల ఏసీపి కోరారు. ఈ సమావేశంలో పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, సీఐ రవి రాజు, ఎస్సై ప్రసాద్, పోలీస్ సిబ్బంది అన్ని పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధి జర్నలిస్టు

- టీడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు టీవీ.రాజుగౌడ్

నవతెలంగాణ-ధర్మసాగర్



కెమెరా అన్నది ప్రజలకు ప్రభుత్వానికి వారిది జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని టియు డబ్ల్యూజేఎఫ్ హనుకొండ జిల్లా అధ్యక్షులు టీవీ.రాజ్గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ప్రింట్ మీడియా అసోసియేషన్ ధర్మసాగర్ మీడియా పాయిం ట్ ప్రారంభోత్సవం ఆ మీడియా పాయింట్ అధ్యక్షులు పోలుమారి గోపాల్ అధ్యక్షతన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీవీ రాజు గౌడ్ ముఖ్య అతిథిగా యూనియన్ ఆఫీస్ ప్రారంభించి మాట్లాడుతూ పాత్రికేయ వత్తి కత్తిమీది సాము లాంటిదని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా వ్యవహరించడంలో వారు ఎలాంటి ప్రలోభాలకు లంగకుండా పత్రికల్లో ప్రచురించడం వల్ల ప్రభుత్వానికి ఇటు ప్రజలకు చాలా సందర్భాలలో ఎన్నో కష్టాలను నష్టాలను అనుభవించాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. ఒకరికి న్యాయం చేస్తే మరోకరికి పరోక్షంగా శత్రువులుగా మరి వ్యతిరేక దిశలో పని చేసినారు అనే సందర్భంలో అనేక విలేకరులు తమ ప్రాణాలను సహితం కోల్పోయిన సందర్భాలు కో కుళ్ళలుగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వత్తిలో కొనసాగుతున్న సహచర విలేకరులు కొన్ని సందర్భాలలో పోలీసులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు సహితం నిజాన్ని నిర్భయంగా చెప్పినారనే సందర్భాలలో వారి నుండి అనేక దాడులను ఎదుర్కొన్న సంబంధాలు చెప్పకనే చెప్పవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పిట్టల శ్రీలత, ఎంపీటీసీలు సర్పంచి కురుసపల్లి నవ్య ప్రవీణ్,బొడ్డు శోభ సోమయ్య, రోండీ రాజు యాదవ్, కొలి పాక వనమాల, సీఐ శ్రీధర్రావు, బొడ్డు ప్రభుదాస్, మాజీ జెడ్పిటిసి బోర్డు వాసుదేవ్, ఏలుకుర్తి సర్పంచ్ మాదాసి అరుణ యాదగిరి,ఏలుకుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు బేర మధుకర్, గుర్రపు ప్రసాద్, మహిళ మండలి అధ్యక్షురాలు ముట్టే యామిని, మాజీ ఎంపీటీసీ అంకం రాజమణి, మాజీ ఎంపీటీసీ మాజీ ఉప సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వ్యయ వివరాలు పకడ్బంధీగా నమోదు

- ఎన్నికల వ్యవయ పరిశీలకులు రాహుల్ పంజాబ్రావ్



నవతెలంగాణ-సుబేదారి

అభ్యర్థుల ఎన్నికల వివరాలను పకడ్బందీగా నిబంధనల మేరకు నమో దు చేయాలని ఎన్నికల పరిశీలకులురా హుల్ పంజాబ్రావ్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనల పై వచ్చే ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం అక్రమనగదు, మద్యం పంపిణీ జరకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల వ్యయ వివరాల నమోదు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు హనుమకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎరిధిలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎన్నికల వివరాలను పకడ్బందీగా నిబంధనమేరకు నమోదు చేయాలని ఎన్నికల పరిశీలకులు అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లో ఎన్నికల వ్యయ పరిశీలకులు రాహుల్ పంజాబ్రావ్ గవాండే జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్త పట్నాయక్తో కలిసి హనుమకొండలో గల రెండు నియోజకవర్గాల ఎన్నికల వ్యయ వివరాల నమోదుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

వరంగల్ పశ్చిమ పరకాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలు, అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటుచేసిన బందాలు వాటి పనితీరు తదితర అంశాలను జిల్లా ఎన్నికల అధికారి సిక్త పట్నాయక్ వివరించారు.ఎన్నికల కు సంబందించిన అన్ని రకాల టీమ్ లతో క్రమం తప్పకుండ సమావేశం నిర్వహిస్తున్నామని, ఇప్పటికే శిక్షణ ను సిబ్బంది కి ఇచ్చినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల ఖర్చులు నమోదు కోసం ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు స్టాటిక్ సర్వేలన్సు బందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు పకడ్బందిగా విధులు నిర్వహిం చాలన్నారు. ఎన్నికల సమయంలో నగదు బంగారం, వస్తువుల పంపిణీ జరగకుండా అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయి నుంచి వచ్చే ఫిర్యాదులు సమాచారం తీసుకుంటూ పకడ్బందీగా విధులు నిర్వహించాలని అన్నారు. సహాయ వ్యయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, సహాయ వ్యయ పరిశీలన అధికారులు రిటర్నింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఇన్కం టాక్స్, వాణిజ్య పన్నుల శాఖ, వ్యయ పరిశీలన శాఖలు ఎన్నికల వ్యయం నమోదులో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా రోజువారి దిన పత్రికల్లో , లోకల్ ఛానెల్ లో వచ్చే పేడ్ న్యూస్ పై దష్టి సారించాలన్నారు. సోషల్ మీడియా పై పటిష్టంగా ఉంచాలన్నారు.

రాజకీయ పార్టీ లు సమావేశాలు నిర్వహించే సమయంలో వాటిని నిశితంగా రికార్డ్ చేయాలని, అక్కడ వినియోగించే ప్రతి వస్తు రేట్ చార్ట్ ప్రకారం అభ్యర్థి ఎన్నికల ఖాతాలో నమోదు జరిగే విధంగా నిబంధనలో మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రికార్డ్ అంత పారదర్శకంగా ఉండాలి అని అన్నారు.

ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, డీసివో నాగేశ్వరావు, డీసీపీ అబ్దుల్ బారి, ఐటి అధికారులు, విఎస్టి, ఎస్ఎస్టి, ఎంసిసి,ఎంసిఎంసి, టీమ్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సేవ చేసే నాయకుడిని ఆశీర్వదించండి : చీఫ్విప్ దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

ప్రజలకు సేవచేసే నాయకుడిని ఆశీర్వదించి ఎన్నుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్భాస్కర్ కోరారు. శనివారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మెరు కుల వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ భద్రకాళి మెరు కుల మహిళ పొదుపు మరియు పరపతి సంఘం ఆత్మీయ సమ్మేళనాన్ని అధ్యక్షుడు పొడిశెట్టి అనిల్ కుమార్ సభాధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కెసిఆర్ భరోసానే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తుందన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చే స్తున్నటువంటి ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. ఇటీవల హనుమ కొండకు విచ్చేసిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ మెజారిటీ ఖాయం, గతంలో కంటే 50,000 పైచీలకు మెజార్టీతో గెలుస్తావని చెప్పారని తెలిపారు. ఇక్కడికి వచ్చినటువంటి వారి ఉత్సాహం,పట్టుదల చూస్తుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుంది అన్నారు. ఇంత పెద్ద ఎత్తున విచ్చేసి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మీరందరూ కూడా మీ బంధువులకు, మీ పక్క వారికి, అందరికీ కూడా అభివద్ధి పథకాల గురించి తెలియపరుస్తూ, ప్రతి ఒక్కరిచే ఓటు వేయించే బాధ్యత తీసుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా మీరు కులస్తులందరూ దాస్యం వినయ్ భాస్కర్ కు ఓటు వేస్తామని,అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. కార్యక్రమంలో కాకతీయ పట్టణాభివద్ధి సంస్థ చైర్మన్ సుందర్ రాజు యాదవ్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, కార్పొరేటర్ రంజిత్ రావు, మేరు కుల సంఘం నాయకులు వెంకట్రాజం, రామగిరి రాజు,కీర్తి జయంత్,సంతోష్, ప్రభాకర్,రాకేష్, సాయి లత, అరుణ,బుర్ర శ్రీనివాస్,వెంకటేష్, పుప్పల ప్రభాకర్, చంద్రశేఖర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్లను ఓడించాలి : సీపీఎం



నవతెలంగాణ-ఐనవోలు

కేంద్రాల్లోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ను రా బోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను ఓడించాలని సీపీ ఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రజలకు పిలుపుని చ్చారు. శనివారం వెంకటాపురం గ్రామకమిటీ సమావేశం దీకొండ ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన లింగయ్య మా ట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బీఎస్ఎన్ఎల్, రైల్వే విమానాశ్ర యాలతో పాటు అనేక ముఖ్యమైన సంస్థలను తన అనుచరులైన ఆదానీ, అంబానీలకు మోడీ తాకట్టు పెట్టారని. దళిత, ముస్లిం, క్రిస్టియన్ల పైన మతోన్మాదులు హత్యలు, అత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలు బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెరిగిపోయాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కె నారాయణ రెడ్డి, డి.ఉప్పలయ్య, మోహన్ రావు, బొమ్మ కంటి యాకయ్య, జక్కుల నర్సయ్య, కవిత, మనమ్మ, సలీం రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సంయమనం పాటించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయవద్దని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించాలని వరంగల్ పార్లమెంట్ అధ్యక్షులు ఆర్షనపల్లి విద్యాసాగర్రావు కోరారు. శనివారం హనుమకొండలోని పార్టీ కార్యాలయంలో టీడీపీ పార్లమెంట్ విస్తతస్థాయి సమావేశంలో మొదట స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్రమ కేసులో చంద్రబాబు జైలులో ఉన్న సమయంలో తీవ్ర మన స్థాపం చెంది మరణించిన 200 మంది కార్యకర్తల ఆత్మ శాంతి నిమిత్తం 2 నిమిషాలు మౌనం పాటించి వారికి ని వాళులర్పించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యని ర్వాక కార్యదర్శి హనుమకొండ సాంబయ్య, రాష్ట్ర కార్యదర్శి బాబా ఖాదర్అలీ, ముంజ వెంకట్రాజం, గట్టు ప్రసాద్ బాబు, చాడా మరియసురేఖ, పుట్ట రజనీకాంత్, జనార్ధన్, శ్రీధర్, యాకూబ్, రవికుమార్, జయశంకర్, కార్యదర్శులు కేధాసి స్వామి, హరిదాస్యం సురేష్, కందుకూరి నరేష్, మాచర్ల నగేష్, పిట్టల శ్రీనివాస్, నరేష్ నాయక్, నాగేల్లి సురేష్, కుసుమ శ్యామ్, సంపత్రెడ్డి, తౌటం సం పత్, మహేందర్, కండ్రాతిరాజు,కుమారస్వామి, రవీందర్ గుప్తాలు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేధిత నాటుసారాను ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని, వాహనాన్ని సీజ్ చేసి నాటు సారాను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ కె.జగన్నాధరావు తెలిపారు. సీఐ కథనం ప్రకారం మండలంలోని ప్రగతి సింగారం, కాట్రపల్లి గ్రామాల మధ్య ఎక్సైజ్ పోలీసులు శనివారం తనిఖీలు చేస్తుండగా ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తి పోలీసులను గమనించి వాహనాన్ని, 15 లీటర్ల గుడుంబాను వదిలి పారిపోయాడు.ద్విచక్రవాహనాన్ని, నాట సారాను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. పారిపోయిన వ్యక్తి కాట్రపల్లి తండాకు చెందిన వాంకుడోత్ బావుసింగ్ గా గుర్తించి అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం | నవంబర్ 5, 2023 | www.navatelangana.com

ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ కె.శశాంక్

నవతెలంగాణ-మరిపెడ

నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక ఆదేశించారు. డోర్నకల్ నియోజకవర్గంలో రెండవ రోజు నామినేషన్‌ల ప్రక్రియ పరిశీలించేందుకు శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మరిపెడ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 100 మీటర్ల పరిధిలో వాహనాలను నిలుపుదలచేయించాలన్నారు. కేవలం మూడు వాహనాలను మాత్రమే పోలింగ్ కేంద్రం పరిధిలోకి అనుమతించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు ఐదుగురిని మాత్రమే లోనికి అనుమతించాలని ఎన్నికల అధికారులందరూ ఐడి కార్డులు ధరించి ఉండాలన్నారు.ఎన్నికల కేంద్రం పరిధిలో భద్రత పటిష్టంగా చేపట్టాలని అనుమతి లేనిదే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించరాదన్నారు. కార్యాలయంలో ఏర్పాట్లను పరిశీలించి పలుసూచనలు చేశారు. ఎన్నికల అధికారి వెంట డోర్నకల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నరసింహారావు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తహసిల్దార్ సైదుల్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మధుకర్ రెడ్డి రాజీనామా

- ఎమ్మెల్యే హరిప్రియ నియంత్రుత్వ పోకడలతో విసుగు

నవతెలంగాణ-బయ్యారం



బీఆర్ఎస్ పార్టీకి మాజీ మండలాధ్యక్షుడు, సొసైటి చైర్మన్, మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య అనుచరుడు మూల మధూకర్ రెడ్డి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శనివారం విలేకర్ల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లోఅధికార పార్టీలోచేరి తెలంగాణ ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధిని గ్రామా స్థాయిలోకి తీసుకవెళ్లామని, 2018లో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిన హరిప్రియ నాయక్ చేసిన అభివృద్ధి గత పాలకుల సమయంలో జరుగలేదని పరోక్షంగా కేసిఆర్‌ను విమర్శంచడం తట్టుకోలేక, తనపై వ్యక్తి గత కక్షతో పార్టీలోని అన్ని వర్గాల నాయకులను కలుపుకొని పోకుండా, ఎమ్మెల్యే అన్యాయులు, టీడీపీ పాత నాయకుల క్యాడర్‌ను అందలం ఎక్కిస్తూ, తెలంగాణ ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ పాత నాయకులను కలుపుకొని పోకుండా పార్టీకి నష్టం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో విఫలం చెందడంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే హరిప్రియ వైఖరి మార్చుకోవాలని లేనియెడల బిఆర్ఎస్‌కు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని అధిష్టానం గ్రహించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ పట్ల నాకు ఎంతో గౌరవం ఉందని పేర్కొన్నారు.

తండాలను తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దే

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో మన బతుకులను పట్టించుకున్న ప్రభుత్వం కానీ, నాయకులు కానీ ఎవరూ లేరు... కానీ మన అధినాయకుడు కేసీఆర్ మన జీవితాలను చూసి చలించిపోయి తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దారని మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని పిక్ల తండా గ్రామ పంచాయతీలో శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి నన్ను దీవించండని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పిటిసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మాదార సత్యనారాయణరావు, నారాయణపురం సర్పంచ్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఉగ్గంపల్లిలో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో డోర్నకల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని శనివారం మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్, బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ సింగ్ మాట్లాడుతూ మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొమురెల్లి, మల్లేష్, నూకరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నాగజ్యోతక్క గెలుపు ఖాయం : ఈసం నరేష్

నవతెలంగాణ-కొత్తగూడ



ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతక్క గెలుపు ఖాయమని కొత్తగూడ ఉపసర్పంచ్ ఈసం నరేష్ అన్నారు. శనివారం ఇంటింటికి తిరుగుతూ గోడపత్రికలు వేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని గిరిజనులు ఆదివాసుల సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పాలనలో తండాలను, గూడాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ములుగులో బడే నాగజ్యోతక్కను గెలిపించుకుని అభివృద్ధిని కొనసాగించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆవుల రమేష్, సల్లూరి సారంగపాణి, వేయికండ్ల జితేందర్, నక్క నరేష్, సిద్దబోయిన కిషన్, నాగబెల్లి శోభన్, జిమ్మిడి శ్రీను,మోహన్ రావు, అప్సర్, ఇమ్రాన్, వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- గులాబీ సత్తా చూపాలె...
- మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలి
- తండాబాటలో మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర



పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమ నా రెండు కళ్ళు అని, గులాబీ సత్తా చూపాలె.. మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తండా బాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పలు తండాల్లో మంత్రి సుడిగాలి పర్యటన చేపట్టారు. అంతకుముందు మంత్రి ఎర్రబెల్లికి తండాల్లో ప్రజలు కోలాటాలు, డప్పు చప్పుళ్ళు, బతుకమ్మలతో సాంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. మండల పరిధిలోని కొత్త తండా, మేగ్య తండా, బలుసుల కుండ తండా, ఏనమీది తండా, అమర్ సింగ్ తండా, శంకర్ తండా, బొత్తల తండా, రంగి తండా, బత్తాయితోట తండా, భద్రు తండా, పోచారం, చక్రం తండా, సర్పంచ్ తండా, జాసలి తండా, వంపు తండా, శంక్రు తండా, అదుర్ తండాల్లో మంత్రి ఎర్రబెల్లి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ గత పాలకుల హయాంలో గిరిజన తండాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కనీసం తాగడానికి కూడా నీరు లేక తండ్లేవారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తండాల రూపురేఖలను మార్చిందన్నారు. తండావాసులు గతాన్ని గుర్తుచేసుకొని, అభివృద్ధికి ఓటు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు. కాంగ్రెస్,బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. అనంతరం పలు తండాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి ఎర్రబెల్లి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులకు భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, గోపాల్ రావు, సోమేశ్వర్ రావు, సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనర్సింహా రెడ్డి, శ్రీరాం సుధీర్, ముత్తినేని శ్రీనివాస్, శ్రీరాం సంజయ్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్ నాయక్, ఏదునూరి శ్రీనివాస్, బానోత్ విజయ సోమన్న, ఈరెంటి అనురాధ శ్రీనివాస్, నాయకులు బొమ్మెరబోయిన రాజు, గాంధీ నాయక్, ఆంజనేయులు, యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, అనుదీప్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి, కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి పర్వతగిరికి ప్యారాచ్యూట్ రెడీ చేసుకో

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



పాలకుర్తి ప్రజలు మార్పు కోరుతున్నారని, ఎర్రబెల్లి పర్వతగిరికి పారాచూట్ రెడీ చేసుకోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు శనివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఊసరవెల్లి దయాకర్ రావును తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పేదలకు భూములు ఇవ్వాలన్నా, ఇండ్లు కట్టించలన్నా, మన పొలాలకు నీళ్ళు రావాలన్నా,మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలన్నా, పరిశ్రమలు ఏర్పాటు జరగాలన్నా రావాల్సింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. 9 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇస్తే పేదల జీవితాలను ఆగం చేశారని, అన్ని వర్గాల ప్రజలను మోసగించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మిచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని, తొమ్మిది సంవత్సరాలలో చేయని అభివృద్ధి, ఐదు సంవత్సరాల్లో చేసి చూపిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో 25 రోజులు యశస్విని రెడ్డి గెలుపు కోసం కష్టపడితే ఐదేళ్లు సేవకురాలుగా పని చేస్తుందన్నారు. ఎమ్మెల్యేగా వచ్చే వేతనాన్ని కూడా మీకే అంకితం చేస్తూ అభివృద్ధికి వెచ్చిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు బిజ్జాల వరప్రసాద్, ఎన్ఎస్‌యుఐ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు బసనబోయిన రాజేష్ యాదవ్, యూత్ నాయకులు బసనబోయిన వినోద్ కుమార్,తూర్పాటి రాంబాబు, చర్లపెల్లి రవిశంకర్,అభి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గతంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోనే అభివృద్ధి జరిగిందని పాలకుర్తి ప్రజలు మార్పు కోరుతున్నారని ఎర్రబెల్లి ఇంకెన్ని రోజులు మీ పాలన అని ప్రశ్నిస్తున్నారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు శనివారం కాంగ్రెస్‌లో చేరారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, ఊసరవెల్లి దయాకర్ రావు తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కేసీఆర్ హయాంలో దళిత బంధు, బీసీ బంధు, గిరిజన బంధు, డబుల్ బెడ్ రూమ్, గృహలక్ష్మి ఇయ్యలే.. అన్నీ బంద్ చేసిన బీఆర్ఎస్ సర్కారును కూడా డిసెంబర్ 30 తేదీన బంద్ చేద్దామని ఆమె కోరారు. రాబోయే ఎన్నికల్లో ఈ దగా దయాకర్ రావుని తరిమి కొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ఒక సైనికులు లాగా పనిచేయాలనీ ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముద్దం విక్రం రెడ్డి, అచ్చిరెడ్డి రాజశేఖర్, వినోద్ కుమార్, తూర్పాటి రాంబాబు, చర్లపెల్లి రవిశంకర్, అభి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాచరిక పరిపాలనకు చరమగీతం పాడాలి

- ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-గంగారం



ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయమాటలు చెపుతూ ప్రభుత్వ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, రాచరిక ప్రభుత్వాన్ని గద్దెదించే సమయం ఆసన్నం అయ్యిందని ములుగు నియోజకవర్గకాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శనివారం గంగారం మండల కేంద్రంలోని దుప్పగూడెం, కామారం, రామారారం, కాటినాగారం, కోమట్ల గూడెం, పెద్ద ఎల్లాపురం తదితర గ్రామాల నుండి మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షుడు ముడిగా విజయ్‌ఆధ్వర్యంలో 200 వందల కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజులలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో దొరల తెలంగాణ కావాలో ప్రజల తెలంగాణ కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ఈ మండలంలో గిరిజన గిరిజనేతర రైతుల పోడు భూముల లక్షల ఎకరాలు హరితహారం పేరుతో లాక్కోని పొట్టన కొట్టిన టిఆర్ఎస్‌కు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఈసం రామ, ఎంపీపీ సువర్ణపాక సరోజన, వైస్ ఎంపీపీ ముడిగా వీరభద్ర, ప్రధాన కార్యదర్శి రాధారపు కొమురయ్య, మండల ఎన్నికల ఇంచార్జ్ సుంకర బోయినమొగిలి,జున్నుఅశోక్,ప్రవీణ్,సారయ్య పాల్గొన్నారు

కాంగ్రెస్ కే పట్టం కట్టాలి...

కొత్తగూడ : ప్రజలంతా కాంగ్రెస్‌కే పట్టం కట్టాలని ఎమ్మెల్యే సీతక్క కోడలు, కాంగ్రెస్ నియోజకవర్గ మహిళా నాయకురాలు కుంజ కుసుమాంజలి అన్నారు.శుక్రవారం రాత్రి మండల కేంద్రంలోని గాంధీనగర్ గ్రామంలో కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టకాలంలో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న సీతక్కను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల రణధీర్, మండలాధ్యక్షులు వజ్జ సారయ్య, చల్లా నారాయణరెడ్డి, భానురూప్‌సింగ్, గుమ్మడి సమ్మయ్య, వీరనేని వెంకటేశ్వర్లు, మల్లెల రాంబాబు, పాల్గొన్నారు.

ఏజెన్సీలో మావోల కరపత్రాల కలకలం

నవతెలంగాణ-కొత్తగూడ

కొత్తగూడ ఏజెన్సీలో శనివారం మావోయిస్టు పోస్టర్లు కలకలం రేపాయి. బూటకపు అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలని కరపత్రాల్లో పేర్కొన్నారు. మతతత్వ బిజెపికి మద్దతునిచ్చే అవకాశవాద బిఆర్ఎస్ పార్టీని తన్నితరమాలని పిలుపు నిచ్చారు.ప్రతిపక్ష పార్టీలను నిలదీయాలని ప్రజలకు సూచించారు. జేఎండబ్ల్యూసి కమిటీ పేరుతో పోస్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకొని తనిఖీలు చేపట్టారు.

ఎన్నికల చెక్‌పోస్ట్ తనిఖీ చేసిన కలెక్టర్ శివలింగయ్య



నవతెలంగాణ-బచ్చన్నపేట

పోచన్నపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను, చెక్‌పోస్ట్‌లను శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి అన్ని ఏర్పాట్లు సమకూర్చాలన్నారు. అనంతరం పోచన్నపేట మండల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న విద్యా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు వివరాల పట్టిక పరిశీలించి ముందస్తు అనుమతులు లేకుండా సెలవుల్లో వెళ్లకూడదని, పాఠశాల ఆవరణంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లలకు నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం, త్రాగునీరు సౌకర్యాలను కల్పించాలన్నారు. ఈ తనిఖీల్లో ఎన్నికల నోడల్ ఆఫీసర్ డిఎంఓ నరేందర్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం అమత, మేఘమాల తదితరులు ఉన్నారు.

దొరల పాలన నుండి రాష్ట్రాన్ని విముక్తి చేయాలి

- కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కట్కూర్‌లో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను రైతు బిడ్డను కనుక జనగామ పురిటిగడ్డకు గోదావరి నీళ్ల తీసుకువచ్చానన్నారు. ఇక్కడ రిజర్వాయర్ కడితే ఆ రిజర్వాయర్ నుండి సిద్దిపేటకు నీళ్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరినా కూడా ఇవ్వలేదన్నారు. మంత్రి పదవి ఇస్తా అని ఆశ చూపించినప్పటికీ నా రైతులు బాగుపడాలని గండి కొట్టడానికి వీలు లేదని తేల్చి చెప్పానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆ హామీని నెరవేర్చడానికి అధికారంలోకి రాగానే మూడు నెలల వ్యవధిలోని ఇచ్చిన హామీలను అన్నింటిని ప్రజలకు అందిస్తామని అన్నారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్దే ఇప్పటికీ కనబడుతుందన్నారు. వీరి వెంట నాయకులు నల్లగోని పుష్ప బాలకిషన్ గౌడ్, నిడిగొండ శ్రీనివాస్, వంచ వెంకట్ రెడ్డి, జంగిడి విద్యనాథ్, కంచ రాములు, దాచేపల్లి రాజయ్య, గోలి బుచ్చిరాజు, దిడ్డిగ రమేష్, బొమ్మెన రాజయ్య, మోహన్ రెడ్డి, అట్ల నర్సిరెడ్డి, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరుల్ను పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని ముత్తారం గ్రామ శివారు గుట్ట కింది తండాకు చెందిన వార్డు సభ్యులు భూక్య మల్లేష్, నాయకులు కునుసోత్ జలంధర్ ఆధ్వర్యంలో 100 మంది, దర్దేపల్లి గ్రామానికి చెందిన 30 మంది ఆ గ్రామ పార్టీ అధ్యక్షుడు భూమండ్ల దండయ్య, మాజీ సర్పంచ్ జలగం కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో శనివారం బిఆర్ఎస్ పార్టీకి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యానారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలను ఝాన్సీ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కొడకండ్లలో...



కొడకండ్ల: మండలంలోని పలు గ్రామాల్లో టిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని ఏడున్నదుల గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి దొంగరి సుజాత, మాజీ సర్పంచ్ దొంగ హరికిషన్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూబీసీల బతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి విఫలమైందని, సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని, అందుకే ప్రజలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యూత్ అధ్యక్షుడు రాజేష్ నాయక్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు మూడు నామినేషన్లు

జనగామ-1 పాలకుర్తి-1 స్టేషన్గన్పూర్-1

నవతెలంగాణ-జనగామ

నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన రెండో రోజు జనగామ జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. జనగామ నియోజకవర్గంలో–1,పాలకుర్తి–1స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో–1 నామినేషన్లు చేశారు. జనగామ నియోజకవర్గం, జనగామ మండలం, ఎల్లంల గ్రామానికి చెందిన చేగురి అంజయ్య స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అలాగే పాలకుర్తి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా బాదాం సృజనరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రెండో రోజు ఆర్‌పిఐ (ఏ)రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థిగా మారపాక రమేష్ నామినేషన్ దాఖలు చేశారు.

శ్రీహరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చేపూరి వినోద్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజవర్గ భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చేపూరి వినోద్ అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినోద్ మాట్లాడుతూ కడియం శ్రీహరిని ఈ నియోజకవర్గంలో ఓడించడం కాంగ్రెస్, బిజెపి పార్టీలకు సత్తా లేదని స్పష్టం చేశారు. నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసే సత్తా కేవలం కడియం శ్రీహరికి మాత్రమే ఉందన్నారు. దళితులందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని చెప్పుకునే నాయకులకు సవాలు విసురుతున్నానని, దళితులు ఎవ్వరు కాంగ్రెస్ పక్షాన లేరని అన్నారు. కడియం శ్రీహరి పక్షాన దళితులు ఎక్కువగా ఉన్నారని అన్నారు. దళిత సమాజానికి రావాల్సిన ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందుతున్నారని, రైతులు, విద్యార్థులు, యువకులు, ప్రతీ ఇంటికి ఏదో ఒక లబ్ది చేకూరుతుంద అన్నారు. బీఆర్ఎస్ జెండా నియోజకవర్గంలో ఎగరడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

నేలపోలగులలో ఇంటింటా ప్రచారం...

లింగాలఘనపురం : మండలం నేలపోగుల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరిని బలపరుస్తూ శనివారం భారాస రాష్ట్రయువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఇంటిటికి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్



దుసరి గణపతి,వర్కింగ్ ప్రెసిడెంట్ మెంతేన ప్రభాకర్, హరికృష్ణ, యూత్ అధ్యక్షుడు వడ్లకొండ నరేష్, వార్డు మెంబర్ ఆకుల వెంకటేష్, డాక్టర్ సుదర్శన్, అబ్బగొని ప్రదీప్, మనోజ్, సింగపూర్ అనిల్, భాశపక అనిల్, భాశపాక రవి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గూటికి మాదాసు వెంకటేష్

స్టేషన్‌ఘనపూర్ : మంత్రి కేటీఆర్ సమక్షంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆధ్వర్యంలో శనివారం మాజీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకటేష్ చేరారు. మాదాసు వెంకటేష్ ఇటీవల బిజెపి పార్టీకి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాధ్యతలకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కాగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర స్థాయి నాయకుల ఆహ్వానం మేరకు తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ మాదాసు వెంకటేష్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మా రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కడియంను తరిమికొట్టే రోజులు వచ్చాయి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిర

నవతెలంగాణ-లింగాలఘనపురం



బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని తరిమికొట్టే రోజులు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని నెల్లుట్ల గ్రామంలో టీఆర్ఎస్ ఒకటవ వార్డ్ మెంబర్ దీకొండ రాజుతోపాటు 4గురు వార్డు మెంబర్లు,100 మంది టిఆర్ఎస్ నాయకులను శనివారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూర్ ఇందిర కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా కార్యకర్తలు దేశించి మాట్లాడుతూ ఈ అంబేద్కర్ సాక్షిగా కాంగ్రెస్‌పార్టీలో చేరిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ నాయకులును ఎందుకు పార్టీలో చేర్చుకుంటున్నారని,కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బు ఆశగా చూపి పనులు కాంట్రాక్టర్లు ఆశ చూపి పార్టీలో చేర్చుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల భాస్కర్ స్రవంతి, గడ్డం యాదగిరి, యాకమ్మ కొండ ప్రవీణ్, ఉప్పల సాగర్, ఆర్మీ యాదగిరి, శ్యామల వెంకటేష్, గొర్రె సిద్ధార్థ పాల్గొన్నారు. మరోవైపు మండలంలోని కుందారం,చీటూరు, కోత్తపల్లి, వనపర్తి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ రచ్చబండ కార్యక్రమం గడపగడపకు ఆరు గారంటీ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్ సర్పంచ్‌లు సుగుణ, విజయ మనోహర్, ఎంపిటిసి రజిత ఉపేందర్, బిక్షపతి, జిల్లా నాయకులు మల్లారెడ్డి బాబు, రాష్ట్ర నాయకులు దిలీప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ గౌడ్, సంపత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్, నాగరాజు,రామలింగం, మైసే రాములు, మల్లేశం, కుమారస్వామి పాల్గొన్నారు.

రాజకీయాలంటే డిక్టేటింగ్ కాదు : మాజీ మంత్రి పొన్నాల

నవతెలంగాణ-జనగామ



రాజకీయాలంటే డిక్టేటింగ్ కాదని, సమన్వయం అని,అందుకే కాంగ్రెస్ పార్టీకి బీసీలు దూరమవుతున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. శనివారం జనగామలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొన్నాల మాట్లాడారు. దొంగ సర్వేలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆపార్టీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మొదటిసారి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కుల గణన సర్వే చేయించారని, అది ఇప్పుడు రాష్ట్రానికి, దేశానికి తప్పనిసరి అని పొన్నాల అన్నారు. మహిళా బిల్లు ఆమోదం పొందిన తర్వాత కుల గణన ప్రాధాన్యత పెరిగిందని ఆయన వివరించారు. 50 ఏళ్ల కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ మూడుసార్లు అధికారంలోకి వచ్చిందని, ఇందులో కూడా 50% సీట్లు తెలంగాణకు గెలిచిన దాఖలాలు లేవన్నారు. బీసీ ప్రాతిపదికన సీట్లు కేటాయించాల్సిన అవసరం ఉందని, ఇది చారిత్రక అవసరమని ఆయన అన్నారు. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్ తీసుకువచ్చిన అనేక సంక్షేమ పథకాలు ఇంటింటికి నగదు రూపంలో చేరుతున్నాయని సీఎం కేసీఆర్‌ను కొనియాడారు. అనంతరం విలేకరులు మేడిగడ్డపై స్పందించాల్సిందిగా కోరగా ఆయన నిరాకరించారు. మేడిగడ్డపై ఇప్పుడే ఏమి మాట్లాడలేనని దాటవేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, బండ యాదగిరి రెడ్డి, ఎండి మాజీద్ పాష తదితరులు పాల్గొన్నారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డి సతీమణి విస్తృత ప్రచారం

అడుగడుగునా అపూర్వ స్వాగతం

నవతెలంగాణ-జనగామ

బీఆర్ఎస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి సతీమణి నీలిమ జనగామ పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. శనివారం పట్టణంలోని 26, 27 వార్డులలో టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులతో కలిసి నీలిమ గడపగడపకు తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.గుర్తుల గుర్తుంచుకో..కారును గుర్తుంచుకో అంటూ గడప గడపకు ప్రచారం చేశారు.మహిళలకు బొట్టుపెడుతూ, వృద్ధులను ఆత్మీయంగా పలుకరిస్తూ, యువతకు దిశానిర్దేశం చేస్తూ జనంతో అభ్యర్థి సతీమణి నీలిమ మమేకమవుతున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు చేపట్టబోయే వివరిస్తూ.. కార్ గుర్తుకు ఓటు వేసి పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపును కోరుతూ శనివారం మండల కేంద్రం పాలకుర్తితో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. పాలకుర్తి మండలంలో మంత్రి ఎర్రబెల్లి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. అభివృద్ధి చేసిన మంత్రి ఎర్రబెల్లిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, నాయకులు వీరమనేని సోమేశ్వరరావు, సలేంద్ర సోమన్నతో పాటు వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం | నవంబర్ 05, 2023 | www.navatelangana.com

అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి: జెడ్పిటిసి గొర్రె సాగర్

నవతెలంగాణ-చిట్యాల



మండల వ్యాప్తంగా బి ఆర్ఎస్ ఇంటి ఇంటి ప్రచారం జోరుగా కొనసాగుతుంది శనివారం మండలంలోని పాశిగడ్డ తండలో బీఆర్ ఎస్ నాయకులు నిర్వహించిన ఇంట ింటి ప్రచారానికి హాజరైన జెడ్పీటీసీ గొర్రె సాగర్ ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణా రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని, ప్రజల్ని కోరారు. కార్యకర్తలు అందరూ సమిష్టిగా పని చేస్తూ ముఖ్యమంత్రి చేసిన ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను విస్తతంగా ప్రచారం ప్రజలకు వివరిం చాలన్నారు. బీఆర్ఎస్ అభివృద్ధిని చూసి పార్టీలో చేరిన వ్యక్తులకు కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన లౌడ్యా, సమ్మయ్య లౌడ్యా సమ్మయ్య లౌడ్యా రాజు, జర్పుల పుల్ సింగ్‌లు ఉన్నారు. ఈకార్యక్ర మంలో చిట్యాల, పాశిగడ్డ తండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

రెండవరోజు సాగిన నామినేషన్ల పర్వం
దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-మల్హార్ రావు / మహదేవ్‌పూర్

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా శనివారం ప్రజలకు అభివాదం చేస్తూ సాదాసీదాగా ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నామినేషన్ దాఖలాలు చేసి,తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ముందుగా మంథని మండలంలోని కన్నాల గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, పట్టణంలో శ్రీమహాలక్ష్మి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు.అనంతరం ప్రచార రథాన్ని ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.

పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని ఎనకపల్లి, కృష్ణారావు పేట నుండి శనివారం పార్టీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు,నాయకులు ఏ.ప్రకాష్ ఆధ్వర్యంలో శనివారం మంథినిలో పుట్ట మదన్న సమక్షంలో బీ ఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాకప్పి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్ట గెలవాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మల్హార్ రావు

పెద్దపల్లి జెడ్పి చైర్మన్, బిఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలువాలని శనివారం మం డల ంలోని పెద్దతూం డ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షుడు కందుగుల రఘుపతి, రేగటి మేఘరాజ్, నక్క శేఖర్ కందు గుల, ప్రసాద్, సిల్క్ సురేష్, కోడి పెల్లి సతీష్, మం డల హరీష్, భోగే రాజు, పింగిలి పెద్ద సారయ్య, మంత్రి చిన్న రాజసమ్మయ్య తదిత రులు నాగులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. పుట్ట గెలుపు తోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు.

ములుగు జిల్లా ఇచ్చింది అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ : మంత్రి సత్యవతిరాథోడ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు నియోజకవర్గ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ములుగు జిల్లాను ఇచ్చింది అభివృద్ధి పరిచింది బీఆర్ఎస్ పార్టీ అని రాష్ట్ర గిరిజన శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కమ్మ సంఘం ఫంక్షన్ హాల్ లో బంజారా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈకార్యక్ర మానికి ముఖ్య అతిథిగా మంత్రి సత్యవతి రాథోడ్ హాజరై మాట్లాడారు. తెలంగాణలోని గిరిజనులు, ఆదివాసీల సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ములు గును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, మరింత అభి వృద్ధి చేసుకుందమన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికా రంలోకి వస్తే రూ.400లకే గ్యాస్, సౌభాగ్యలక్ష్మి కింద రూ.మూడు వేలు, తెల్లరేషన్ కార్డు దారులకు బీమా సౌకర్యం కల్పిస్తామని, కాంగ్రెస్ పాలనలో బంజారాలకు చేసిందేమీలేదని, మోసపూరిత హామీలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ మారిందన్నారు. కాంగ్రెస్ వస్తే కర్నాటక కరెంట్ కష్టాలు తెలంగాణలోనూ పునరా వృతం అవుతాయని, కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ అని, కర్నాటకలో 5 గంటల కరెంట్ ఇస్తున్నారన్నారు.



తెలంగాణలో మూడు గంటల కరెంటు చాలని పీసీసీ అధ్యక్షుడు అనడంతో కాంగ్రెస్ రంగు తేలిపో యిందన్నారు. దీన్నిబట్టి చూస్తే కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే తెలంగాణలో మూడు గంటల కరెంటే వస్తుందన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ 24 గంటల పాటు రైతాం గానికి ఉచిత విద్యుత్తును అందిస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. రైతులపై ఉన్న ప్రేమ, చిత్తశుద్ధితో సీఎం కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి మాత్రం రైతుల పట్ల ఎటువంటి మమకారం, చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ పాలనలో తం డాలను జీపీలుగా చేసిన ఘనత నేత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో లంబాడా జాతికి ఏంచేశారో చెప్పాలని గిరిజనులకు బిజెపి అన్యాయం చేసిందని, మేడారానికి జాతీయ హోదా ఇవ్వలేదన్నారు .పదేళ్లపాటు గిరిజన యూని వర్సిటీ ఇవ్వకుండా కాలయపన చేసి గిరిజనులకు ద్రోహం చేసిందని, బిజెపి, కాంగ్రెస్ మాయమాటలు నమ్మే పరిస్థితిల్లో ప్రజలు లేరని, నీళ్ల కోసం కిలోమీటర్లు నడిచిన పరిస్థితి నుంచి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వయంపాలన దిశగా అడుగులు పడ్డా యన్నారు. పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని, సీఎం కేసీఆర్ పాలనలో ములుగు జిల్లాగా ఏర్పాటు చేసుకుని అభివృద్ధి చేసుకుం టున్నామన్నారు. ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి నాగ జ్యోతిని ప్రజలు ఆదరించి అధిక మెజార్టీతో గెలిపిం చాలని, అద్భుతమైన అభివృద్ధిని చేసుకుందామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీ మాలోత్ కవిత, జిల్లా పోరిక గోవిందనాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, బీఆర్ఎస్ మండలాల ఇంచార్జ్ సమ్మరావు, దేవ్ సింగ్, జెడ్పిటిసి హరిబాబు, ఎంపిటీసీ రామచంద్రు, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సాయిబాబు, సర్పంచ్ వాణి, సుమలత, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం: ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రజల సంక్షేమమే బి.ఆర్.ఎస్ లక్ష్యమని భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు శాంతినగర్, హనుమాన్, నగర్ కాలనీలో ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణా రెడ్డి ఇంటింటి ప్రచా రం చేశారు. వీరితో పాటు ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా బసవరాజు సారయ్య మాట్లాడుతూ గండ్ర వెంకట రమణారెడ్డిని భారీమెజారిటీ తో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపుని చ్చారు. ఈ సంద ర్భంగా గండ్ర మాట్లాడుతూ భూపా లపల్లిలో బీఆర్ఎస్ జండా ఎగరేయడం ఖాయమని అన్నారు. ఓపెన్ కాస్ట్ లో నష్టపోయిన ఇళ్లకు ప్రభుత్వాన్ని మెప్పించి డబ్బులు ఇప్పించామన్నారు. భూపాలపల్లి పట్టణంలో డిగ్రీ కాలేజీ, పీజీ కాలేజీ, మైనారిటీ ఆశ్రమ పాఠశాల తీసుకు వచ్చామన్నారు. రానున్న రోజుల్లో మరొక అవకాశం కల్పిస్తే భూపాలపల్లి పట్టణానికి మరింత అభివృద్ధి చేస్తానన్నారు. పట్టణ ప్రజలు ఒకటే ఆలోచించాలి అభివృద్ధి, సంక్షేమం సమ దృష్టితో సాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి మరో అవకాశం కల్పించాలని పనిచేసే ప్రభుత్వానికి, నాయకుడికి పట్టం కట్టాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్.వెంకటరాణి సిద్దు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, వార్డు అధ్యక్షుడు రడపాక రమేష్ లతోపాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థంగా సేవ చేస్తాను... ఒక్కసారి అవకాశం ఇవ్వండి: ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

నవతెలంగాణ- ములుగు/కన్నాయిగూడెం

నేను మీ ప్రభాకర్ అన్న బిడ్డను. ప్రభాకర్ అన్న మీ అభీష్టం మేరకే మీ సేవలో ప్రాణాలు అర్పించాడు. మీ ప్రభాకర్ అన్న ప్రాణంగా ఇప్పుడు నేను మీ ముందుకు వచ్చాను. నిస్వార్థంగా మీకు సేవ చేసేందుకు వచ్చాను. నన్ను గెలిపించి సాదుకుంటారో లేదా సంపుకుంటారో మీ ఇష్టం. నాకు ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేవు. కాంగ్రెస్ నాయకుల్లాగా నాకు ఛత్తీస్‌ఘడ్‌లో కాంట్రాక్టు లేవు. ఒక్క అవకాశం ఇవ్వండి, అభివృద్ధి చేసి చూపిస్తా" అని బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి భావోద్వేగానికి లోనయ్యారు. శనివారం తుపాకులగూడెం, లక్ష్మీపురం, దేవాదుల, రాజన్నపేట, కన్నాయి గూడెం, గురేవుల, ముప్పనపల్లి, బుట్టాయిగూడెంలలో నాగజ్యోతి ఎన్నికల ప్ర చారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ



మరోసారి ప్రజలను మోసం చేసేందుకు పగటి వేషగాళ్లు ఆరు గ్యారంటీలతో వస్తున్నారని, వాళ్ళ మాయమాటలు నమ్మవద్దన్నారు. పక్క రాష్ట్రంఛత్తీస్‌ఘడ్‌లో రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి తదితర పథకాలు లేవని, అలాంటివారు తెలంగాణ రాష్ట్రంలో ఎలా అమలు చేస్తారన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో కేవలం రూ.500లు మాత్రమే పెన్షన్ ఇస్తున్నారన్నారు. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే రూ.3000 ఇచ్చేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఎన్నికల్లో గెలవ గానే ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. అధికార పార్టీ లో ఉంటేనే అభివృద్ధి సాధ్యమైతుందనారు. గిరిజనేతరులకు కూడా పోడుపట్టాలతో పాటు అసైన్డ్ భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు మేనిఫెస్టోలో ఈఅంశాన్ని పొందు పరిచినట్లు గుర్తు చేశారు. కన్నాయిగూడెం మండల కేంద్రంలో ప్రజల అభీష్టం మేరకు బ్యాంకు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గోదావరి నదీ జలాలతో ఈ ప్రాంతం భూములకు పూర్తిస్థాయిలో తాగు, సాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

మీ బిడ్డగా గెలిపించండి .. సేవకునిగా పని చేస్తా : జీఎస్ఆర్



నవతెలంగాణ-గణపురం

మీబిడ్డగా నన్ను ఆశీర్వదించి గెలిపించాలని తదనంతరం మీ సేవకునిగా పనిచేస్తానని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం సీతారాంపురం గ్రామంలో డప్పు చప్పులతో ఊరేగింపుగా గంట సత్యనారాయణ రావు తో భారీ ర్యాలీ కోలాటాలతో నిర్వహించారు అనంతరం ప్రజలను ఉద్దేశించి గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మండల వాసిగా ఎవరికి ఎన్ని కష్టాలు వచ్చినా 108 వాహనంలా సేవ చేశానన్నారు తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే మీ సేవకునిగా పని చేస్తానని హామీ ఇచ్చారు రెండుసార్లు ఓడిపోయానని అయినప్పటికీ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నానన్నారు మరోసారి కాంగ్రెస్ పార్టీలో అవకాశం వచ్చిందని ఈసారి తనను అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గ ప్రజల అభివద్ధికి కొట్లాడుతానన్నారు. తనను ఆశీర్వదిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవుతాడని ఇక మన రాజ్యమే అన్నారు అనంతరం వివిధ పార్టీల నుండి 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

పార్టీని బలోపేతం చేసిన సీతక్కను గెలిపించాలి : ఆక రాధాకష్ణ

నవతెలంగాణ-మంగపేట

తన కృషితో ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన సీతక్కను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త ఆక రాధాకష్ణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం ఆపార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని చుంచుపల్లి, రాజపేట, దోమెడ, చింతకుంట, తిమ్మాపురం, సంగంపల్లి గ్రామాలలో పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసంధర్భంగా ఆక రాధాకష్ణ మాట్లాడుతూ పేద ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకునే సీతక్క సేవలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల కోసం చేపట్టబోయే సంక్షేమ పథకాలు తెలియజేసి సీతక్క గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివప్రసాద్, అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకటి సాంబశివరావు, చాద మల్లయ్య, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పల్నాటి సంతోష్, సీనియర్ నాయకులు నేలపట్ల రామచంద్రారెడ్డి, , పొదేం శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లిలో రెండవ రోజు ఒకే ఒక నామినేషన్

నవతెలంగాణ-భూపాలపల్లి

శాసనసభ ఎన్ని కల్లో భాగంగా భూపా లపల్లి నియోజ వర్గ ంలో మొదటిరోజు రెండు నామినేషన్లు వే యగా రెండవ రోజు శని వారం ఒకే ఒక నామి నేషన్ దాఖలు అయి ంది. శనివారం మధ్యా హ్నం 1.25 గంటలకు మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా యూనిటైడ్ (ఎంసీపీ ఐయూ)పార్టీ తరుపున భూపాలపల్లి నియోజ కవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అశ్రఫ్ మహమ్మద్ నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధి కారి రమా దేవికి నామి నేషన్ పత్రాలను అంద జేశారు.

శనివారం నామినేషన్లు నిల్

ఆదివారం నామినేషన్లు స్వీకరించబడవు: ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఐటిడిఎపిఓ అంకిత్

నవతెలంగాణ- ములుగు



సాధారణ ఎన్నికల నామినేషన్లలో భాగంగా శనివారం ములుగు అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి ఎలాంటి నామినే షన్లు రాలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అంకిత్ తెలిపారు. ఆదివారం నామినేషన్లు స్వీకరించబడవని, సోమవారం ఉదయం 11 గంటల నుండి 3 గంటల వరకు ములుగు ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల ను స్వీకరించడం ఉంటుందని ఆయన తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి: తహసీల్దార్ సృజన్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు కావాల్సిన చర్యలు చేపట్టామని స్థానిక తహశీల్దార్ సృజన్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఉన్న ఐదు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లు, సిబ్బందికి కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. తాగునీరు, విద్యుత్, బాత్‌రూమ్స్, దివ్యాంగులు, వద్ధుల కోసం ర్యాంపుల నిర్మాణాలు చేపట్టామన్నారు. దాదాపుగా పూర్తి కావచ్చాయన్నారు. ఏదైనా సమస్యలుంటే తమ దష్టికి తీసుకురావాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్ఓల పేర్లు, వారి సెల్ నంబర్లను నమోదు చేయించామని, ఓటర్ల సమస్యలుంటే వెంటనే ఆపరిధిలోని బీఎల్ఓలకు కాల్ చేయాలన్నారు. ఆయన వెంట ఆర్ఐ శ్రీనివాస్, జెడ్పీహెచ్ఎస్ జూనియర్ అసిస్టెంట్ రాములు ఉన్నారు.



ఎన్నికల ప్రవర్తన నియమావళిని మీడియా తూచా తప్పకుండా పాటించాలి...

ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్

సామాజిక మాధ్యమాలలో అసత్యాలు, అపోహలు, వదంతులను ప్రచారం చేస్తే చర్యలు: కలెక్టర్, ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు



భారత ఎన్నికల కమిషన్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినందున ఎన్నికల ప్రవర్తన నియమాలను ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా తూచా తప్పకుండా పాటించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్ అన్నారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికలను నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ను, ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్, జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటి పై తక్షణమే స్పందించడం జరుగుతుందని లోకల్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్ లు, సోషల్ మీడియా, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహించే సమయంలో సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు ఇతర ప్రాంతాలో జరిగిన వీడియోలు ఇక్కడ జరిగినట్లు ప్రచారం చేయడం, పాత వీడియోలను ప్రచారం చేయడం, ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ప్రజలను అయోమయానికి గురి చేసే విధంగా అసత్యాలు వదంతులు ప్రచారం చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కమిటి పర్యవేక్షిస్తునదని కలెక్టర్ తెలిపారు. వాట్సాప్ గ్రూప్ లలో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా అడ్మిన్లు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అసత్యాలు ప్రసారం చేసినట్లయితే అడ్మిన్ లపై ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకొనిబడునని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల సీసీ కెమెరాల రికార్డింగ్ కేంద్రంను ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డిఎస్ వెంకన్న, జిల్లా పౌర సంబంధాల అధికారి యండి రఫిక్, ఎంసిఎంసి కమిటీ మెంబర్ ఎస్ శ్రీధర్, కొత్తపల్లి ప్రసాద్ రావు, ఈడిఎం దేవిందర్, ఎస్. సత్యనారాయణ నాయబ్ తహశీల్దార్, సోషల్ మీడియా ఇంచార్జి సయ్యద్ అబ్దుల్ రహీం, ఎస్.భవిత సీనియర్ అసిస్టెంట్, బి.వెంకటేశ్వర్లు అడ్మిన్ అసిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లు ప్రలోభాలకు గురి కాకండి.. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి: ఎస్పీ



నవతెలంగాణ-వాజేడు

ఓటర్లు ప్రలోభాలకు గురి కావద్దని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. వాజేడు మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వాజేడు, వెంకటాపురం మండలాలు మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ప్రాంతాలు కావడంతో అన్ని రకాల రక్షణ చర్యలు చేపడుతున్నామని ఓటర్లు అధైర్య పడకుండా తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర బలగాలు అత్యవసర ప్రాంతాలకు తరలించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సంఘ విద్రోహక శక్తులను అడ్డుకుని ఎన్నికలను ప్రశాంతంగా సాగే విధంగా చర్యలు చేపడుతున్నామని ఓటర్లు అధైర్య పడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏఎస్పీ సిరి శెట్టి సంకీర్త, వెంకటాపురం సిఐ బండారి కుమార్, వాజేడు, పేరూరు ఎస్సైలు సిహెచ్ వెంకటేశ్వర్లు, గొర్ల రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-గణపురం

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి. చేల్పూర్ సర్పంచ్ నడిపల్లి మధుసూదన్ రావు, నారగాని దేవేందర్ గౌడ్, ఎంపిటిసి లు మోటపోతుల శివశంకర్ గౌడ్, సీతారాంపురం ఎంపీటీసీ మంద అశోక్‌రెడ్డి. చెన్నూరి రమాదేవి మధుకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 17 గ్రామ పంచాయతీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో భూపాలపల్లిలో గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు ఖాయ మన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన భూపాలపల్లి లో అభివృద్ధి చేసిన సమర్ధ నాయకుడు గండ్ర రమణారెడ్డి గెలుపు తథ్యమన్నారు. ఈప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు పవన్, నాయకులు గుర్రం తిరుపతిగౌడ్, పోతర్ల మల్లికార్జున్, మార్క కుమార్, గాజర్ల చింటూ శంకర్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్, ఆఫీజూ వడ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపుతోనే పేదలకు న్యాయం

మల్హర్ రావు:



బీఆర్ఎస్ గెలుపుతోనే పేదలకు న్యాయం జరుగుతుందని మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు.శనివారం ప్రచారంలో భాగంగా మండలంలో మల్లారం, చిన్నతూండ్ల, తాడిచెర్ల గ్రామాల్లో కెసిఆర్ ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ ఎన్నికల మేనిపేస్టో ఇంటింటా ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడారు మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు .ఈకార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, నాయకులు చేప్యాల రామారావు, యూత్ అధ్యక్షుడు జాగిరి హరీష్, సర్పంచ్ పులిగంటి, మమత నర్సయ్య, గంటి రమేష్, బూడిద సదా నందం, మల్లేష్, మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలం బీఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ, ప్రస్తుత సహకార బ్యాంకు చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మహదేవ్‌పూర్ ఎంపీటీసీ చల్ల రమాదేవి, సింగిల్ విండో డైరెక్టర్‌లు కల్వూరి సమ్మక్క, పంతంగి సుమన్, మహదేవపూర్ ఉమ్మడి మండల మాజీ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చల్ల సమ్మిరెడ్డి, కల్గురి ఉషయ్య, మంచినీళ్ళ చంద్రయ్య, గోగుల రాజగోపాల్, మోతె సమ్మయ్య, చేకూర్తి స్వామిరాజ్, మహదేవ్‌పూర్ ముస్లిమ్ సోదరులు ఆటో లడ్డు, తాజ్ హుస్సేన్, అక్తర్, సీనియర్ నాయకులు ముదిరాజ్ నాయకులు 100 మంది కార్యకర్తలు కాంగ్రెసు తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాటారం:

కాంగ్రెస్‌కు ప్రజల్లో ఆదరణ పెరగడం వల్లే పార్టీలో చేరికలు జరుగుతున్నాయని మంథని నియోజకవర్గ అభ్యర్థి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. కాటారం మండలం కొత్తపల్లి, దామరకుంట గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన సుమారు 100 మంది గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శ్రీధర్ బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య, గ్రామ సర్పంచ్ అజ్మీర రఘురాం నాయక్, బాసాని రఘువీర్, ఎనగంటి తిరుపతి, ఇండ్ల సందీప్, కుంభం రమేష్‌రెడ్డి , ఆకుల చంద్రశేఖర్, వినేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు దాబాడే బాలాజీ కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మంథనిలో ఏఐసీసీ సెక్రెటరీ, మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాబాడే బాలా శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షలు అక్బర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, నాయకులు మడక ప్రతాప్ రెడ్డిలు ఉన్నారు.

కాళేశ్వరం ఒక ఫెయిల్యూర్ ప్రాజెక్ట్.. పూర్తి బాధ్యత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే

నవతెలంగాణ- ములుగు



కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక పెద్ద ఫెయిల్యూర్ అని పూర్తి బాధ్యత బిఆర్ఎస్ ప్రభుత్వమే తీసుకోవాలని, రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో బాధ్యులను వదిలి పెట్టబోమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కత్తెర పల్లి భాస్కర్ తెలిపారు. శనివారం భాస్కర్ మాట్లాడుతూ అబద్దాల పునాదుల మీద కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో ముఖ్యమైన మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం పూర్తయిన మూడు సంవత్సరాల లోనే కూలిపోయే దశకు చేరుకుంది అంటే ఈ మొత్తం ప్రాజెక్టులో రూ.వేలకోట్ల ప్రజాధనం దుర్వినియోగం జరిగిందన్నారు. రూ.850 కోట్లతో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ ప్రస్తుతం ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడని పరిస్థితుల్లో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుని రీ డిజైన్ చేసి కమిషన్ల కోసం కాళేశ్వరం గా మార్చి డబ్బులు దండుకున్నారన్నారు.

సీపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి: టీపీయూఎస్

నవతెలంగాణ-చిట్యాల

సీపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపి ఎస్) కొనసాగించేటట్లు రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో పొందుపరచాలని టీపీయూఎస్ మండల అధ్యక్షుడు కె.రఘుపతి, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం ఉపాధ్యాయ మండల శాఖ మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయ సమావేశం ఏర్పాటు చేసుకొని ఉపాధ్యాయులకు సమస్యల పరిష్కారం పై చర్చించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సాధారణ ఎన్నికల్లో పోటీ చేయనున్న రాజకీయ పార్టీలు తమ మానిఫెస్టోలలో సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తమ మేనిఫెస్టోలో పొందుపరచాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, ప్రమోషన్లు కల్పించాలని, బదిలీ కాబడిన స్కూలు అసిస్టెంట్లను రిలీవ్ చేయాలని తీర్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.రఘుపతి బుర్ర సదయ్య, భాస్కర్ గౌడ్, అశోక్, సతీష్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ స్పైస్ కాన్ఫరెన్స్ సదస్సుకు నాసిరెడ్డి సాంబశివరెడ్డికి ఆహ్వానం

నవతెలంగాణ-మంగపేట



భారత కామర్స్ అండ్ ఇండస్ట్రీ మినిస్ట్రీ ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో నవంబర్ 18, 19 తేదీలలో రెండు రోజులపాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నేషనల్ స్పైస్ కాన్ఫరెన్స్ సదస్సుకు హాజరుకావాలని భారత ప్రభుత్వం నుండి జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డికి శని వారం ఆహ్వానం అందినట్లు తెలి పారు. ఈ సందర్భంగా నాసిరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ నేషనల్ స్పైస్ కాన్ఫరెన్స్ (జాతీయ సుగంధ సమావేశం) సదస్సుకు హాజరు కావాలని భారత ప్రభుత్వం నుండి తనకు ఆహ్వానం. రావడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా స్పైస్ కార్పొరేట్ పారిశ్రామికవేత్తలు హాజరు కానుండగా రైతు విభాగం ఎఫ్‌పీఓ నుండి సాంబశివరెడ్డికి అరుదైన ఆహ్వానం అందటం విశేషం. కాగా సాంబశివరెడ్డికి నేషనల్ స్పైస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనే అవకాశం రావడం పట్ల రైతు సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

అత్యుత్తమ ఫలితాల సాధనకు లక్ష్య: విద్యాశాఖ కోఆర్డినేటర్ సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ పాఠశాల లో పదవ తరగతి చదివే విద్యార్థుల వార్షిక పరీక్షల ఫలితాల లో గుణాత్మకమైన ప్రగతి సాధించడానికి రాష్ట్ర విద్యాశాఖ రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణా మండలి సంయుక్తంగా లక్ష్య అనే కార్యక్రమం ను రూపొందించినట్టు జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి తెలిపారు . శనివారం మండల కేంద్రం లోని గోవిందరావు పేట బాలిక ల పాఠశాల , పస్రా ఉన్నత పాఠశాల ను సందర్శించి 10 వ తరగతి పాఠ్యాంశాల బోధన విద్యార్థుల యొక్క ప్రగతి గురించి వివరాలు తెలుసుకున్నారు. . ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మండలం లోని ఐదు ఉన్నత పాఠశాలలు ఒక కేజీబీవీ ఒక ఆదర్శ పాఠశాల లో ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు . ఈ పాఠశాలలోని ఉపాధ్యాయులకు లక్ష నిర్వహణ గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. లక్ష మార్గ దర్శకాలను విధిగా పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి జి.దివాకర్ పస్రా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరుకున్న హస్తం నాయకులు



నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కొందరు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బిఆర్ఎస్ ప్రలోభాలకు గురై బిఆర్ఎస్ పార్టీలో చేరారు 24 గంటలు గడిచాక అసంతృప్తి చెందిన వారు శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య అధ్వర్యంలో హస్తం సొంత గూటికి చేరుకున్నారు.వారికి తెలంగాణ కాంగ్రెస్ మేనిపేస్టో చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదం బాబు కాంగ్రెస్ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో వారిలో పొట్ట హరీష్ బాబు ,కంబాల శంకర్, మంతెన, సూర్య కిరణ్,"ఏట రాజేందర్, కంబాల లక్ష్మన్, వడ్ల కొండ రాజ బాబు, సింగనవెన శ్రీశైలంలు ఉన్నారు. శ్రీధర్ బాబు నామినేషన్ వేసిన సందర్భంగా పులమాల, శాలువాతో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్, మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, జంగిడి సమ్మయ్య, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొండ రాజమ్మ సురేష్‌రావులు పాల్గొన్నారు

పేదలకు బీఆర్ఎస్ మేనిఫెస్టో భరోసానిస్తుంది

నవతెలంగాణ -మహాముత్తారం



బడుగు బలహీన వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో భరోసాని స్తుందని స్థానిక సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ అన్నారు. శనివారం మహా ముత్తారం మండలంలోని ములుగు పల్లి గ్రామపంచాయతీ బొగ్గులపల్లి గ్రామంలో కెసిఆర్ మేనిఫెస్టో అలాగే పుట్ట మాదు సొంతగా మేనిఫెస్టోని రిలీజ్ చేసిన సిద్ధాంతం ప్రకారం ఇంటింటా ప్రచారం చేస్తూ ఇప్పటివరకు వచ్చిన పథకాలు కేసీఆర్ గెలిస్తే వచ్చే పథకాలు ఇంటింటా తిరుగుతూ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వార్డు సభ్యులు, యూత్, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు యూత్ సభ్యులు, పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు: సీఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా నడిపేతతే కఠిన చర్యలు ఉంటాయని భూపాలపల్లి సిఐ రామ్ నరసింహారెడ్డి హెచ్చరించారు. శనివారం భూపాలపల్లి పట్టణంలో నెంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు సిఐ తెలిపారు. తర్వాత వాటికి ఫైన్ వేసి అట్టి ఫైన్ కట్టించి నెంబర్ ప్లేట్ పెట్టిన తర్వాత వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది నేరస్తులు టూవీలర్ మీద నెంబర్ లేకుండా ఉన్న వాహనాలను వాడి నేరం చేస్తున్నారని, నెంబర్ ప్లేట్ లేకుండా ఎవరు కూడా వాహనాన్ని నడపవద్దన్నారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, ఎస్ఐ శ్రావణ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



విశ్వరూప మహాసభను జయప్రద్రం చేయండి

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఈనెల 11న హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభను విజయ వంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎసీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మంద కృష్ణమాదిగ అన్నారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని కాకతీయ కాలనీలో జిల్లా స్థాయి మాదిగల విశ్వరూప మహాసభ సన్నాహక సమావేశం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జ్ బొల్లి బాబు అధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ ప్రసంగించారు. మాదిగలు, 57 ఉపకులాలకు న్యాయం జరగాలంటే ఎ,బీ,సీడీ, వర్గీకరణ ఒక్కటే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. దీని కోసం ఎమ్మార్పీఎస్ 20 ఏళ్లుగా ఉద్యమి స్తున్నా ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా అది సాధించ లేదన్నారు. ఈక్రమంలో తాము ఏ పార్టీ జెండాలు మోయాల్సిన ఆడవరం లేదు. ఏ పార్టీ ఆదికారంలో ఉన్నా, లేకున్నా అవసరం లేదన్నారు. ఈనెల 11న హైదరాబాద్‌లో విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభకు తాను రావడానికి అంగీకరించారని, ఈ నేపథ్యంలోనే ఈ నెల 18న జరిగే సభను 1కు వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. కాగా రాష్ట్రంలోని, జిల్లాలు, మండలాలు, ప్రతి గ్రామం నుంచి గడపగడప నుంచి మాదిగలు, ఉపకులాలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణతోనే తమ బిడ్డలకు బంగారు భవిష్యత్ ఉంటుందని స్పష్టం. చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు భట్టు విజయ్, ఎంజేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతెన సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు ఎర్రం సతీష్ కుమార్, నాయకులు సంపత్, చంద్రమౌళి, రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దోర్నాల రాజేందర్, పట్టణ కన్వీనర్ దోర్నాల భరత్, యువసేన జిల్లా అధ్యక్షుడు మంద తిరుపతి, నాయకులు అంతరువులు సురేష్, ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాజుల భిక్షపతి, దోర్నాల సారయ్య, మంతెన చిరంజీవి, కే.నరేష్ ఓదెలు, సంపత్, మొలుగూరి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ములుగులో బీఎస్పీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



గట్టమ్మను దర్శించుకున్న బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జంపన్న నాయక్

నవతెలంగాణ- ములుగు

బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జంపన్న నాయక్ జిల్లా అధ్యక్షులు శనిగరపు మహేష్ ఆధ్వర్యంలో శనివారం మహమ్మద్ గౌస్ పల్లి నుండి మేడారం వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జంపన్న నాయక్ ముందుగా గట్టమ్మ తల్లి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో మీ ముందుకు వస్తున్నానని, నియోజకవర్గ అభివృద్ధికై బాటలు వేస్తానని, రవాణా సౌకర్యం లేని గ్రామాలకు రహదారులు నిర్మించి, యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చేలా చూస్తానన్నారు. ఏటూరునాగారం హాస్పటల్ ను 100 పడకల హాస్పిటల్ గా మార్చి కార్పొరేట్ వైద్యం అందేలా కషి చేస్తానన్నారు. జిల్లాకు సమ్మక్క సారలమ్మ జిల్లాగా నామకరణం ఏర్పాటయ్యేల లక్ష్మీదేవి పేట, రాజుపేట మండలాల ఏర్పాటు కషి చేస్తానన్నారు. రాజ్యాంగబద్ధంగా గిరిజన, గిరిజనేతర్లకు పోడు భూములు, అసైన్డ్ భూములకు పట్టాలు పంపిణీ చేస్తానన్నారు. అదే విధంగా ఏటూరునాగారం లో బస్ డిపో, వరద ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. ఈ ప్రాంత గిరిజన బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జిలు, మహిళా కన్వీనర్లు, బీఎస్పీ జిల్లా నాయకులు, వివిధ మండలాల కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి.. ఇంటింటా ఆరు గ్యారంటీలపై విస్తృత ప్రచారం..





నవతెలంగాణ-మల్హర్ రావు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథ కాలు అందుతాయని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు.జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని మల్లారం, రుద్రారం,తాడిచెర్ల, ఎడ్లపల్లి గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఆరు గ్యారంటీలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.నిరుపేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.ఇందుకు మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్ బాబునే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు, సంగ్గెం రమేష్, సర్పంచ్ జనగామ స్వరూప బాపు, జంగిడి శ్రీనివాస్, బొబ్బిలి రాజు, కేశరపు చెంద్రయ్య, జంగిడి సమ్మయ్య, బండి స్వామి, బండి సుధాకర్, ఇందారపు ప్రభాకర్, సదయ్య, రాజునాయక్, రూపేస్ రావు, లింగన్నపేట శ్రీదర్, రమేష్, లింగయ్య, మురళి, రాజేశ్వర్ రావు, అబ్దుల్ అకిమ్ పాల్గొన్నారు.

మహాముత్తారం:

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకోవాలని డిసిసి కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి కోరారు. శనివారం ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి వర్యులు మంథిని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహ ముత్తారం మండలంలోని బోర్ల గూడెం గ్రామంలో డిసిసి కార్యదర్శి తోటి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని ఆయన తెలియజేశారు..ఈ కార్యక్రమంలో. బిసి సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, మాజీ ఎంపిటిసి వావిళ్ళ పాపయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు,నవారం, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు అంతటి సంపత్, వార్డ్ మెంబర్లు, ముదురుకోల రవి, ముకులోత్ రఘురాం, నాయకులు, సుధటి సుగుణాకర్ రావు, ఓదెల చంద్ర య్య, మంద శ్రీను, , జగరి రాజబాబు, కోడారి రాజేందర్, శ్రీనివాస్ నాయక్ ముక్లోత్ తదితరులు పాల్గొన్నారు.

కాటారం:

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు. కాటారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2,500లు, రైతు భరోసా ద్వారా ఎకరానికి 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు, గృహ జ్యోతి పథకంతో ప్రతి మహిళ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేనివారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు, యువ వికాసం కింద 5 లక్షల విద్య భరోసా కార్డు అమలు చేసామన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని శ్రీను బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, గద్దె సమ్మిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు తెప్పలా దేవేందర్ రెడ్డి, అశోక్, కోడి రవికుమార్, యూత్ అధ్యక్షులు చీమల సందీప్, కుంభం రమేష్ రెడ్డి, మజీద్, కొట్టే ప్రభాకర్, చీమల రాజులు పాల్గొ న్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు





నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మ రావు పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి శనివారం టిపి సి సి సభ్యులు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో చేరారు. మాజీ నీటి సంఘం చైర్మన్ పూజారి కుమారస్వామి, వైశ్య సంఘం నాయకులు కన్న రాజన్న. బంజారా సంఘం నాయకులు సభవత్ రాజీర్ నాయక్, గ్రామ యూత్ నాయకులు ఎన్నమళ్ళ కిరణ్, మాల సంఘం నాయకులు గంపల శంకర్. వీరితో పాటుమరో పదిమంది నాయకులు చేరారు రాబోయే శాసనసభ ఎన్నికల్లో సత్తన్న గెలుపు ఖాయమని సత్తన్న ను గెలుపే తమవంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

మహాముత్తారం:

మహా ముత్తారం మండలంలోని యామన్ పల్లి గ్రామానికి చెందిన సుమారు ఇరువై మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రివర్యులు మంథని ఎమ్మెల్యే ,దుద్దిల శ్రీధర్ బాబు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దామరకుంట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ లో చేరిక



కాటారం:

బీఆర్ఎస్ పార్టీకి చెందిన దామరకుంట మాజీ సర్పంచ్ కోడెల లక్ష్మీనారాయణ బీఆర్ ఎస్ ను వీడి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా శ్రీధర్ బాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో కాటారం పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ బాసాని రఘువీర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల చందు, నీటి సంఘం మాజీ చైర్మన్ రాంచెట్టి చంద్రయ్య, బందం బాల్ రెడ్డి ఎనగంటి తిరుపతి, సంతోషం తిరుపతి, వినీష్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

దొంగల హల్ చల్..? ఆలస్యంగా వెలుగులోకి..

నవతెలంగాణ-మల్హర్ రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని కాపురం ఓసిపి బ్లాక్-1 పరివాహక ప్రాంతంలో గిరిజనుల (నాయకపు) ఇండ్లకు ఉన్న తలుపులు, కిటికీలు ఎత్తుకెళ్ళి దొంగలు హల్‌చల్ సృష్టించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి శనివారం వచ్చింది. స్థానికులు పూర్తి కథనం ప్రకారం గిరిజనుల ఇండ్లు రెండేళ్ల క్రితం ఓసిపిలో తవ్వకాల్లో కోల్పోయి పరిహారం, ఆర్అండ్ ఆర్ ప్యాకేజి జెన్కో కంపెనీ ఇటీవల ఇచ్చింది. అయితే గిరిజనులు అక్కడి నుంచి రాలేకపోతున్నావం అనడంతో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ సంస్థ స్వచ్ఛందంగా గిరిజనులకు భూమి కొనుగోలు చేసి ఇండ్ల నిర్మాణాలు చేసింది. ఇండ్లు ఎంచరామి వేళ్ల ప్రధాన రోడ్డు ప్రక్కన నిర్మించారు. చిట్యాల మండలం తండాకు సంబంధించిన కొందరు వ్యక్తులు గత నెల 28న ఐదు ఇండ్ల కిటికీలు, ఈనెల 1న ఎనిమిది ఇండ్లకు సంబంధించిన తలుపులతోపాటు కిటికీల గ్లాస్ లు దొంగిలించి రహస్యంగా దాచి ఈనెల 2న ఎడ్లబండిలో ఎత్తుకెళ్లినట్లుగా గిరిజనులు బండి అడుగులు, దొంగల అడుగులను గుర్తింపు చాకచక్యంగా పట్టుకున్నారు. మొత్తం నలుగురు యువకులు ఈదొంగతనానికి పాల్పడినట్లుగా తెలిసింది. అందులో ఇద్దరిని తండా స్థానిక ప్రజాప్రతినిధులు విచారించగా ఇద్దరు ఒప్పుకొన్నట్లుగా ఇండ్లకు సంబంధించిన తలుపులు, కిటికీలు కాపురం చేరినట్లుగా విశ్వసనీయ సమాచారం. మొదట ఒక్కరిద్దరు గిరిజనులు తలుపుల దొంగతనంపై కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది. ఇంతటి దొంగతనానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. ఓసిపిలో 24 గంటలు కార్మికులతో హడావిడి ఉన్న ఇక్కడ దొంగతనం జరగడం గమనార్హం.

ఎన్నికల నియమావళిని పాటించాలి

నవతెలంగాణ-టేకుమట్ల



ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్ని కలను ప్రశాంతంగా నిర్వహిం చుకోవాలని ఎన్నికల నియమావళిని అందరూ పాటించాలని స్థానిక ఎస్ఐ గట్ల సుధాకర్ అన్నారు. శనివారం మండలంలోని కుందన పల్లి గ్రామంలో ఎన్నికల నిర్వహణపై గ్రామస్తులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో మెలగాలని తగాదాలకు ఘర్షణలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చ రించారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వినియోగిం చుకో వాలన్నారు. సమయపాలన పాటించి ఎలక్షన్ సిబ్బందికి, పోలీసులకు గ్రామస్తులు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి: ఇన్‌ఛార్జ్ కీర్తి రెడ్డి

నవతెలంగాణ-గణపురం

త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కీర్తి రెడ్డి అన్నారు శనివారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు అధ్యక్షులు జిట్టబోయున సాంబయ్య ఆధ్వర్యంలో మైలారం గాంధీనగర్ బుర్రకాయల గుడెం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడబిడ్డగా మీ ఇంటి ముందుకు వచ్చాను ఆశీర్వదించండి రుణపడి ఉంటానన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు ఈ ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్, బిజెపి మండల నాయకులు మాదాసు మొగిలి, ఐతే నరేష్ ,బీజేపీ మహిళ అధ్యక్షురాలు బొల్లాం అరుణ, ఘనపురం 141 వ బూత్ అధ్యక్షుడు పెండ్యాల శ్రీకాంత్, జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు బూత్ నరేష్ నవీన్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

రేగొండ:

రేగొండ మండలంలోని నారాయణపురం గ్రామంలో శనివారం బిజెపి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భూపాలపల్లి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి నిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండలాధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడు నూతుల నిషిధర్ రెడ్డి ప్రచారంలో పాల్గొని కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కీర్తి రెడ్డి ని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలీసాని తిరుపతిరావు మేతుకుపల్లి బుచ్చిరెడ్డి కాంతాల సర్వోత్తమ రెడ్డి కాంతాల నారాయణరెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు సురుగురి రాజేందర్ రెడ్డి పెండల రాజు బండారి రవి నేరెళ్ల శంకర్ బీజేవైఎం నాయకులు తూర్పాటి మల్లేష్ ఎల్లావుల రాజు బలే రామ్ రత్నాకర్ మోటం నరేష్ రేసోజు శివరాజ్ నూకల రాజు సుకిన శ్రీకాంత్ కన్నబోయిన భాస్కర్ మోటం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నారాయణ పాఠశాలలో రెడ్ కలర్ డే వేడుకలు



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హైస్కూల్‌లో ఆదివారం సమస్త ప్రాణుల పట్ల ప్రేమ, ఆప్యాయతలను స్మరించుకుంటూ "రెడ్ కలర్ డే" వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుండి 1వ తరగతి పిల్లలందరూ డ్రాయింగ్ పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్రవంతి, డైరెక్టర్ రవి, కరస్పాండెంట్ భానుచందర్ ఉపాధ్యాయులు పాల్గొని పిల్లలకు రెడ్ కలర్ డే శుభాకాంక్షలు తెలిపారు.

స్నేహితునికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రేగొండ

అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితునికి, తోటి స్నేహితులు శనివారం ఆర్థిక సాయం చేశారు. కాలంతో పరిగెత్తే రోజుల్లో 23 సంవత్సరాల తర్వాత తోటి స్నేహితుని గుర్తుపెట్టుకుని ఆర్థిక సాయం అందజేశారు. 2000 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ కి చెందిన రేగొండ మండల కేంద్రానికి చెందిన ఎండి అజ్మీర్ పాషా ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ 20 రోజులపాటు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఇటీవల ఇంటికి చేరుకోవడంతో, తన తో కలిసి చదువుకున్న స్నేహితులు ఇంటికి వెళ్లి అతనిఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఓదార్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితునికి రూ.13 వేలు ఆర్థిక సాయం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పట్టేం కోటి లింగం, మాదురి ముక్తీశ్వర్, గన్ రెడ్డి మనోహర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



పోలీసుల వాహన తనిఖీలు

నవతెలంగాణ-గంగారం



మండల కేంద్రంలో ఇల్లందు ప్రధాన రహదారిపై గంగారం ఎస్సై దిలీప్ ఆధ్వర్యంలో 2023 అసెంబ్లీ ఎలక్షన్ల దృష్ట్యా గంగారం మండలంలో వివిధ చోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించి డబ్బు, మద్యం అక్రమ రవాణా జరగ కుండా అరికట్టడం కోసం తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, మండలంలోని అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 కు డయల్ చేయాలన్నారు అదేవిధంగా ఎలక్షన్ దృష్ట్యా జరిగే అక్రమ రవాణా సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు.

యశస్విని రెడ్డి కారు తనిఖీ చేసిన అధికారులు

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు డివిజన్ పరిధిలోని పెద్దవంగరలో ప్రచారం ముగించుకొని తొర్రూర్‌కు వస్తున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అనుమాండ్ల యశస్విని రెడ్డి కారును పోలీసులు తొర్రూరు చెక్ పోస్ట్ వద్ద శనివారం తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను దృష్టిలో ఉంచుకొని తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. యశస్విని రెడ్డి వెంట ఉన్న కార్లను కూడా అధికారులు తనిఖీ చేశారు.

ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మరిపెడ



ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, ఓటు హక్కు పొందటంలో చూపిస్తున్న ఆసక్తి ఉత్సాహాన్ని ఓటు వేయడంలో కూడా చూపించాలని, ఓటు కోసం యువత సత్తా చాటాలని మహబూబాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక పిలుపు నిచ్చారు. శనివారం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ స్వీప్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో ఓటర్ చైతన్య అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. మరిపెడ మున్సిపల్ పరిధిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి కార్గిల్ సెంటర్ వరకు భారీ ఎత్తున చేపట్టిన ర్యాలీలో అంగనవాడి ఉద్యోగులు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకుని 100% ఓటు వేసి యువత సత్తా చాటాలని యువతి యువకులకు ఉద్బోధన చేశారు. ఓటు వేయడం యువత బాధ్యతగా గుర్తించి తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. తద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించినవారవుతారన్నారు. ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా తోటి వారిని యువత అవగాహన పరచాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల పై రూపొందించిన ఫ్లెక్సీల ప్రచారాన్ని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌తో ప్రారంభించారు. ఈ ఎన్నికల స్వీప్ ప్రచార కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర బాబు, ఎంపీడీవో ధన్సింగ్, మున్సిపల్ కమిషనర్ ఎ రాజు, స్వీప్ నోడల్ అధికారి తాహసిల్దార్ సైదులు, నరేష్ సిబ్బంది యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో ఓటర్ గుర్తింపు (ఎపిక్) కార్డులు జారీచేస్తాం...

మహబూబాబాద్ : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు హక్కు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఫోటోతో ముద్రించిన ఓటర్ గుర్తింపు కార్డులు అందజేస్తామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఫోటో ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ తీరును అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి సంబంధిత పోస్టల్, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 2023 వరకు సుమారు 25,540 ఏపిక్ కార్డులను ముద్రించి జారీ చేయడం జరిగిందన్నారు.ఇప్పటివరకు 87,823 ఫోటో గుర్తింపు కార్డులు(ఏపిక్)లకు ఆర్డర్ ఇవ్వడం జరిగిందని 69 వేల 931 కార్డులను స్వీకరించడం జరిగిందన్నారు. అందులో 61,016కు ఆర్డర్ ఇవ్వగా వచ్చిన 53,407 కార్డులను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ సైదానాయక్, మహబూబాబాద్ హెడ్ పోస్ట్ మాస్టర్ రామచందర్, ఎన్నికల విభాగం అధికారి పవన్, సిబ్బంది రంజిత్, పోస్టల్ సిబ్బంది సందీప్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-గార్ల

స్థానిక డిసిసిబి బ్యాంక్ నందు రైతులకు ఎటువంటి ఖాతా, అప్పు లేకున్నా రైతుల దగ్గర నుండి అప్పు లేనట్టుగా నో డ్యూస్ పై సంతకం చేయడానికి 50 రూపాయలు చొప్పున రైతుల వద్ద నుండి తీసుకుంటున్న బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలని టిజిఎస్ మండల కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. క్రాప్‌లోన్ తీసుకోవడానికి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న బ్యాంక్ అధికారుల తీరును నిరసిస్తూ స్థానిక డిసిసిబి బ్యాంక్ ముందు తెలంగాణ గిరిజన సంఘం అధ్వర్యంలో రైతులతో కలిసి శనివారం అందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసిసిబి బ్యాంక్ నందు 50 రూపాయలు కడితేనే సంతకం పెడతామని సంబంధిత అధికారులు రైతులను బ్యాంక్ చుట్టూ తిప్పుకుంటూ నాన ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. బ్యాంక్ అధికారుల తీరుతో రైతుల పట్ట భూమిపై కూడా కనీసం క్రాఫ్ లోన్ తీసుకోవడానికి బ్యాంక్ అధికారులు అడ్డంకులు సృష్టిస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నారని వెంటనే ఎటువంటి రుసుం వసూలు చేయకుండా రైతులకు నో డ్యూస్ సర్టిఫికెట్ పై సంతకం చేసి క్రాఫ్ లోన్ తీసుకునే విధంగా సహకరించాలని లేని యెడల గిరిజన సంఘం ఆధ్వర్యంలో దఫాల వారీగా అందోళ లు చేపడతామని హెచ్చరించారు. అనంతరం బ్యాంక్ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మాలోత్ శాంతి కుమార్, నాయకులు శ్రీను, బి.ఫూల్‌సింగ్, రైతులు బి.శ్రీను, బి.విజయ, ధరావత్ లక్ష్మి, భూక్య హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మినీ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గార్ల



ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్‌లో కస్టమర్ల రద్దీని తగ్గించి బ్యాంక్ సేవలను మరింత సౌకర్యవంతంగా ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేస్తున్న మిని బ్యాంక్‌లను కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ దిలీప్ కుమార్ కోరారు. మండల కేంద్రంలోని జైన్ మందిర్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన పుల్ల ఖండం శిరీష మినీ బ్యాంక్ సేవలను శనివారం ప్రారంభించి మాట్లాడారు. ఈ మిని బ్యాంక్ లలో 20 వేల రూపాయలలోపు నగదు జమ, విత్ డ్రాలు చేయడం, ఖాతాలు తెరవడం, కేవైసీ ఓపెనింగ్ తదితర సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ బ్యాంక్ సిబ్బంది మనోజ్, సంపత్, నిర్వహకులు శిరీష, సభ్యులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అల్లుడి ద్విచక్రవహనాన్ని దగ్ధం చేసిన మామ

నవతెలంగాణ-కొత్తగూడ

వ్యక్తిగత కక్షలతో అల్లుడి ద్విచక్రవాహనాన్ని మామ దగ్ధం చేసిన సంఘటన మండలంలోని గుండంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదిలక్ష్మిపురం గ్రామంలో శనివారం వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదిలక్ష్మిపురం గ్రామానికి చెందిన కుసుమ మల్లేష్ తన కూతురిని అదే గ్రామానికి చెందిన గోరంట్ల వేణు అనే వ్యక్తికి ఇచ్చి పదేళ్ల క్రితం వివాహం జరిపించాడు. వివాహ సమయంలో కొంత భూమిని పసుపుకుంకుమల క్రింద ఇచ్చాడు. దాంతో పాటు మరికొంత భూమిని కొనుగోలు చేసి వ్యవసాయం చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నారు. వివాహం సమయంలో ఇచ్చిన భూమి తిరిగి ఇవ్వాలంటూ అల్లుడిపై గొడవలు పడుతూ మిర్చిపై గడ్డి మందు పిచికారీ చేశాడు. వేణు మొక్కజొన్న పంట కాపలాకు వెళ్లింది గమనించి ఇంటిముందు ఉన్న పల్సర్ ద్విచక్రవాహనానికి నిప్పంటించి పారి పోయాడు. తన తండ్రే అల్లుడిని చంపాలనే ఉద్దేశ్యంతో పొలం వద్ద విద్యుత్ వైరు అమర్చారని కూతురి కాపురాన్ని నాశనం చేయాలని చూస్తున్నాడని ధనలక్ష్మి బోరున విలపించింది. కొత్తగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం

నవతెలంగాణ-నెల్లికుదురు



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం నాడు స్వచ్ఛభారత్ నిర్వహించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బట్టు కవి రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్ళ మొక్కలను తొలగించే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ బంటు కవిరాజు, ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్‌లు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మనమందరం ఆరోగ్యంగా ఉంటామని, మన చుట్టూ ప్రక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సూచించారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు రామ్మూర్తి, బాబు, యాకన్న, వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీనివాస్, సుధాకర్, స్పందన, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చరణ్, గణేష్, రమేష్, రాకేష్, హరీష్, రాజు, వీరన్న, రజాక్, హర్షవర్ధన్‌లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని పొనుగోడు గ్రామానికి సట్ల కుమారస్వామి ఇటీవల గుండెపోటుతో మరణించగా శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి, ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా రమేష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు అన్ని వేళల పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టె వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నరేష్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు వాంకుడొత్ కొమ్మలు, పూజారి శంకర్, గూడూరు పట్టణ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, యూత్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శివ, గూడూరు మండల్ వర్కింగ్ యూత్ ప్రెసిడెంట్ ధరావత్ కిషన్ నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్యం లక్ష్మీ నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు కర్రె యాకయ్య, నాగేశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు : ఎస్ఐ

నవతెలంగాణ-నరసింహులపేట

రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై సతీష్ తెలిపారు. వాట్సప్,ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, టెలిగ్రామ్, సోషల్ మీడియాలలో పోస్టులు పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్క సోషల్ మీడియా అకౌంట్లపై జిల్లా సైబర్ సెల్ ప్రత్యేక నిఘా ఉన్నందున ఎవరు కుడా ఎటువంటి రెచ్చగొట్టే పోస్టులు, గ్రూప్స్ మధ్య తగాదాలు పెట్టే పోస్టులు పెట్టకూడదని, ఎవరైనా అలా పెడితే వారిపై, గ్రూప్ అడ్మిన్‌లపై కఠిన చర్యలుతీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన సీపీఐ నాయకులు

నవతెలంగాణ-తొర్రూరు

సీపీఐ మాజీ పాలకుర్తి నియోజకవర్గ కార్యదర్శి ముద్దం మహబూబ్ రెడ్డి ఆధ్వర్యంలో సీపీఐ, బీఆర్ఎస్ పార్టీల నుండి సుమారు 60 మంది నాయకులు, కార్యకర్తలు శనివారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో తొర్రూరు కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్ రావు అరాచక పాలనను తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూలూరి జగన్, సీనియర్ నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, ఏనుగంటి సత్యనారాయణ, గూడెల్లి సోమ నరసయ్య ఉన్నారు.

భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-నెల్లికుదురు

వివిధ పార్టీల నుండి భారీగా కాంగ్రెస్‌లో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ తెలిపారు మండలంలోని మెచరాజుపల్లి రామంజపురం ఎర్రబెల్లి గూడెం కాచికల్ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుమారు 15 మంది కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి గూడెం గ్రామపంచాయతీ గ్రామానికి చెందిన ఒకటవ వార్డు మెంబర్ శీలం మౌనిక సుధాకర్, శీలం సోమయ్య శ్రీహరి, గాడిపెల్లి సురేష్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది చేరినట్లు తెలిపారు. కాచికల్ గ్రామంలో ఎర్రబెల్లి గూడెం పిఎసిఎస్ డైరెక్టర్ సారంపల్లి వెంకటరెడ్డి మాజీ ఎంపీటీసీ గుగులోతు ప్రకాష్, మాజీ సర్పంచ్ గుగులోతు సత్యమ్మ, మాజీ ఉపసర్పంచ్ గంజి రవీందర్ రెడ్డి, మంజుల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాదవ రెడ్డి. వెంకటేశ్వర్లు బాలాజీ నాయక్. రంజిత్ రెడ్డి లక్ష్మారెడ్డి వెంకటేశ్వర్లు సర్పంచ్ వెలిశాల లక్ష్మి దేవేందర్రావు నాయకులు బండారు మల్లయ్య ఇట్టే దేవేందర్ రెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ డైరెక్టర్ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



పాలకుర్తి నియోజకవర్గంలో ముఖ్య నాయకులు డిసిసిబి డైరెక్టర్ పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు టీపీసీసీ అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో చేరారు. వారితో పాటు రాగన్నగూడెం సర్పంచ్ రెంటాల గోవర్ధన్ రెడ్డి, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుడు శ్రీనివాసరెడ్డి, ఊకల్లు సర్పంచ్ కుంచారపు హరినాథ్, సోమరం సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, తొర్రూర్ బీఆర్ఎస్ యూత్ మండల ప్రెసిడెంట్ కేశవ్ యాదవ్, బీఆర్ఎస్వి తొర్రూరు మండల ప్రెసిడెంట్ మేడి రాకేష్ గౌడ్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పున్నం మధు, మునిగేటి దర్గయ్య, మునిగేటి హుస్సేన్, తాటికాయల రాజు, మునిగేటి యశ్వంత్, ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ సాధించిన గుగులోత్ లింగానాయక్

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, భావోజీ గూడెం గ్రామం, వెంకురం తండాకు చెందిన గుగులోతు లింగా నాయక్ ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా పొందారు. "కంపారటివ్ స్టడీ ఆఫ్ శ్రీమద్భగవద్గీత, బంజారా భగవద్గీత" అనే అంశంపై డాక్టర్.వి. సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధక గ్రంథానికి గాను ఆయనకు డాక్టరేట్ లభించింది. ఈ డాక్టరేట్ పట్టాను లింగా నాయక్‌కు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్.దండెబోయిన రవీందర్, అమెరికాకు చెందిన అడోబ్ కంపెనీ సిఈఓ పద్మశ్రీ డాక్టర్ శంతను నారాయణన్‌ల చేతుల మీదుగా అందుకున్నారు. భారతదేశంలోనే తొలిసారిగా సంస్కృతంలో బంజారా భగవద్గీత పై పరిశోధన చేసి డాక్టరేట్ సాధించిన తొలి వ్యక్తిగా లింగా నాయక్ నిలవడం పట్ల పలువురు వర్షం వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోనే సంస్కృతంలో డాక్టరేట్ అందుకున్న మూడవ గిరిజన పరిశోధక విద్యార్థిగా కూడా లింగ నాయక్ నిలిచారు.

కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీపాల్ రెడ్డి

నవతెలంగాణ-గూడూరు

గూడూరు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీరం శ్రీపాల్ రెడ్డిని నియమిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని పార్టీ కార్యాలయంలో శనివారం అందజేశారు. అలాగే కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా కంకటి ముక్తేశ్వర్ గౌడ్, మండల ప్రధాన వైస్ ప్రెసిడెంట్‌గా గుర్రం సుదర్శన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా సుర గంగయ్యలను ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా వారికి ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్, మండల పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎండి యాకుబ్ పాషా అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, మండల అధ్యక్షులు నునావత్ రమేష్, మైనార్టీ రాష్ట్ర నాయకులు యాకూబ్ పాషా, మాజీ జెడ్పిటిసి కొడిదల సంజయ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, సంపత్ రసూల్, మల్లేష్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్‌కు శ్రీనివాస్ రెడ్డి రాజీనామా

నవతెలంగాణ-ఇనుగుర్తి

సుదీర్ఘ కాలం బీఆర్ఎస్ నాయకుడు గంజి శ్రీనివాస్ బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. మండల కేంద్రంలోని సట్ల రామచంద్రరావు ఇంటి ఆవరణలో శనివారం రోజున గంజి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఆశయాలు ఆయిన నీళ్ల నిధులు అనేక నియామక నియామకాలు వస్తాయని ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని 2001 జూన్ 11న కేసీఆర్ వరంగల్ బహిరంగ సభ సందర్భంగా పార్టీలో చేరానని తెలిపారు. 2001 సంబంధించిన పార్టీ క్యాడర్కు ఉద్యమకారులకు అవమానాలు అవహేళనలు జరుగుతున్నాయి. నాటి నుండి నీటి వరకు పార్టీకి నేను విధేయుడుగా పనిచేసినప్పటికీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ నాకు ఎక్కడ ఒక అవకాశం ఇవ్వకుండా పార్టీలో చేరిన కొత్త వారికే అన్ని అవకాశాలు కల్పిస్తూ నన్ను లక్ష్యం చేసుకొని నాకు రాజకీయంగా భవిష్యత్తు లేకుండా చేయడమే కాకుండా అనేక ఆకర్షణాలు చేసిన 23 సంవత్సరాలు పార్టీకి పనిచేసిన నాకు తీవ్ర మనస్థాపాన్ని కలిగించడంతో శనివారం రోజున నేను నా మద్దతుదారులతో విలేకరుల సమావేశంలో పార్టీకి రాజీనామా చేయడానికి ప్రధాన కారకుడు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అతని యొక్క వైఖరిని విసిరి వేసారి రాజీనామా చేస్తున్నానని తెలిపారు.

బీజేపీలో చేరిన బీఆర్ఎస్ వార్డు మెంబర్

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మర్రిమిట్ట ఆరో వార్డు మెంబర్ సునీత రవి, కొంతమంది నాయకులు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ జెడ్పిటిసి బిజెపి జిల్లా నాయకులు నాయిని ధర్మా రెడ్డి సమక్షంలో బిజెపిలో శనివారం చేరారు. ఈ సందర్భంగా వారిని బిజెపి కండువ కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మర్రి మిట్ట, వెంగంపేట గ్రామంలోని పాత్లే తండా, చక్ర తండాలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్ నాయక్ గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజులు బిజెపి పార్టీ దేనని కేంద్రంలో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి యువత నేడు నరేంద్ర మోడీ వైపు చూస్తుందని ప్రతి ఒక్కరు గూడూరు వాస్తవ్యుడు మన ముద్దుబిడ్డ హుస్సేన్ నాయక్ పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి మానుకోట గడ్డపై కాషాయం జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి జిల్లా మండల నాయకులు జాటోత్ మోదిన్ నాయక్, మంగ చేరాలు శ్రీశైలం, రాజు, సీతారాం, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



ఎర్రబెల్లికి విరాళం అందజేస్తున్న మాజీ సర్పంచ్ దంపతులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు నామినేషన్ ఖర్చుల నిమిత్తం తొర్రూరు మండలం మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మాధవి సాయిలు దంపతులు రూ.10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. శనివారం వారు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని కలిసి ఆ మొత్తాన్ని అందచేశారు. అలాగే మంత్రికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి వారిని సన్మానించి, ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, కిషోర్ రెడ్డి, గాంధీ నాయక్, ఈదురి ఐలయ్య,సుధీర్, కమలాకర్, వేల్పుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్‌ను గెలిపించడం ద్వారానే మహబూబాబాద్ మున్సిపాలిటీ అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబాబాద్‌లో టిఆర్ఎస్ అభ్యర్థి బానోతు శంకర్ నాయక్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత పది సంవత్సరాల క్రితం మానుకోట అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చిన్నంగా ఉందన్నారు. పట్టణం అని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే శంకర్ నాయక్‌ను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, స్థానిక కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, గోగుల రాజు డోలి లింగుబాబు, రేఖ భర్తయ్య, కర్పూరపు గోపి పాల్గొన్నారు.

రైతుబంధు మండలాధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలోని ఇర్సులాపురం గ్రామానికి చెందిన రైతుబంధు మండల అధ్యక్షుడు రేఖ ఉప్పలయ్య కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు ఇర్సులాపురం బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సంకేపల్లి యాకుబ్ రెడ్డి, 30 కుటుంబాలు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కోరం కనకయ్య పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ భూక్య ప్రవీణ్ నాయక్, బత్తిని రామ్మూర్తి గౌడ్, తిరుమల ప్రభాకర్ రెడ్డి, పోలేబోయిన వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు చల్లా సురేష్, పరికిక రాజు, సపవట్ రాందాస్, గుగులోత్ లక్ష్మణ్, గుగులోత్ మహేష్, పసుపులేటి సంపత్, పాతూరి శ్రీను, గట్టు శీను, మండల ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

పాలక పార్టీలను ఓడించే బాధ్యత యువత పై ఉంది

నవతెలంగాణ-గార్ల

రాష్ట్రం ఏర్పడితే ఇంటి కొక ఉద్యోగం, నిరుద్యోగ భృతి వంటి హామీలను ఇచ్చి విస్మరించి ఉద్యోగ నోటిఫికేషన్‌లు జారీ, పరీక్షల రద్దులతో నిరుద్యోగ యువతను నమ్మించి మోసం చేసిన పాలక పార్టీలను ఓడించే బాధ్యత యువతీ, యువకులపై ఉందని పిడిఎస్‌యు మండల కార్యదర్శి యం.మహేష్ కుమార్ అన్నారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో గౌని వీరయ్య భవనంలో శనివారం నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇదిగో ఉద్యోగ నోటిఫికేషన్‌లు జారీ అంటూ నిరుద్యోగులకు ఆశలు కల్పించి గ్రూప్1 పరీక్షతో పాటు అనేక పరీక్ష పేపర్‌లు లీక్ చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడారని ఆవేదన వెలిబుచ్చారు. నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియాకు అనేక సార్లు ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలకు అనుసంధానంగా మండల కేంద్రంలో హాస్టల్ ఏర్పాటు చేయాలని అనేక సార్లు చెప్పిన పట్టించుకోలేదని వాపోయారు.రాంపురం చెక్ డ్యాం పై లెవల్ బ్రిడ్జి నిర్మాణం శంకుస్థాపనకు మాత్రమే పరిమితం చేశారని విమర్శించారు. రానున్న ఎన్నికలలో అధికార బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని యువతకు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు పద్వి రాజ్, సాయి కృష్ణ, నిరంజన్, పవన్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణంలోని ఏకలవ్య నగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నడిగడ్డ సదానందం, మహేందర్‌ల మాతృమూర్తి నడిగడ్డ నరసమ్మ పరమపదించినందున చింతిస్తున్నామని వారి కుటుంబానికి అండగా ఉంటామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతోష్ అన్నారు. స్థానిక పట్టణ పార్టీ అధ్యక్షుడు సోమా రాజశేఖర్‌తో కలిసి పార్థివ దేహానికి పూలమాలవేసి సంతాపం తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని హనుమాన్ల ఝాన్సీ యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, తోర్రూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తొరూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు భుసాని రాము, నర్మ్యాటి గజానంద్, అల్వాల సోమయ్య గాండ్ల సంజీవ, కర్ర అశోక్ రెడ్డి, జలగం రామ్మూర్తి, ముద్దసాని సురేష్, వెలుగు మహేశ్వరి, నడిగడ్డ మధు, ధర్మారపు మహేందర్, మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ తోనే తెలంగాణ సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి అన్నారు. మండలంలోని మెచరాజుపల్లి, పెద్ద తండా, ఎర్రబెల్లిగూడెం, బడితండా, కాచికల్, రామన్నగూడెం గ్రామాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏడేళ్లయాదవ రెడ్డి మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి మాజీ జెడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లుతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలం చెందిందన్నారు. పేద ప్రజలను మోసం చేశారని తెలిపారు. అందుకోసం గ్రామాలలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సమగ్రంగా చెందుతుందన్నారు. తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం సోనియా గాంధీ ప్రత్యేకంగా ఆరు గ్యారెంటీలను విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ గోగుల మల్లయ్య, మాజీ సర్పంచులు పట్నం శెట్టి నాగరాజు, నాయకులు ఇట్టే దేవేందర్ రెడ్డి, బండారు మల్లయ్య, బిలావత్ రాజేందర్, పనికర విజేందర్, గోగుల అశోక్ యాదవ్, గట్టు సుధాకర్, గట్టు ఉపేందర్, భూక్య అరవిందు, లింగయ్య, తాతరాకుమార్ పాల్గొన్నారు.

రెడ్యానువిమర్శించే స్థాయి ఎవరికి లేదు

నవతెలంగాణ-నరసింహులపేట

నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజా జీవితంలో ఉంటూ, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యా నాయక్ విమర్శించే స్థాయి ఎవరికి లేదు అని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కోటగిరి చంద్ర శేఖర్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏనుగును చూసి కుక్కలు మొరిగిన తీరుగా ప్రతి సారి రెడ్యా నాయక్ విమర్శించడమే పనిగా, బిజెపి,ప్రతిపక్షాలు పని చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. రెడ్యా నాయక్ రాజకీయ బిక్షతో పబ్బం గడుపుకుని వారి మీదే వ్యక్తిగత విమర్శలు చేయడం దారుణం అని అన్నారు.ప్రజా నాయకుడిని అకారణంగా, అన్యాయంగా దూషిస్తే ప్రజలే తగిన గుణ పాఠం చెబుతారన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుప్పిగంతులు వేసినా ప్రజలు మాత్రం రెడ్యా నాయక్ వైపే నిలబడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రతిపక్షాలు నోరు అదుపులో పెట్టుకోని, దిగజారుడు రాజకీయాలకు దూరంగా వాస్తవానికి దగ్గరగా ప్రజా క్షేత్రంలో మసలుకోవాలని హితవు పలికారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉషా దయాకర్ రావు




నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని కొత్తవాడకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాసాల లక్ష్మి-మల్లయ్య యాదవ్ కూతురు స్పందన-రాహుల్ యాదవ్‌ల వివాహ మహోత్సవం శనివారం మండల కేంద్రంలోని అక్షర గార్డెన్స్‌లో నిర్వహించగా ఆ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి,ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల రైతు కో-ఆర్డినేటర్ ఈదునూరి నర్సింహారెడ్డి, మండల ఇంచార్జ్ మనోహర్ రావు, ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల ముఖ్య నాయకులు ఏల సోమసుందర్,ఏఎంసీ వైస్ చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి, డైరెక్టర్ కూతాటి నర్సింహులు, సర్పంచ్ ఈదునూరి రమాదేవి, వర్రె మధు, ఎంపీటీసి మహ్మద్ జాకీర్ హుస్సేన్, ఉప సర్పంచ్ తోటకూరి దశరథ,బిఆర్ఎస్ నాయకులు జోగు సోమనర్సయ్య, తోటకూరి కిష్టయ్య, తోటకూరి రాంచంద్రు, జక్కుల గంగరాజు, శీల తిరుమలేశ్, ఆలకుంట్ల వెంకన్న, ఆలకుంట్ల మహేష్,కోతి ప్రవీణ్, గుండె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కట్నం కోసం అత్తింటి వారి వేదింపులు

- **5 సంవత్సరాలుగా తప్పని చీత్కారాలు**
- **ఆడపిల్ల పుట్టిందని విడాకులకు ఒత్తిళ్లు**
- **భర్త వేదింపులతోనే తల్లిని కోల్పోయా**
- **గోపాలపురంలో భర్త ఇంటి ముందు భార్య ధర్నా**



నవతెలంగాణ-హసన్‌పర్తి/హన్మకొండ చౌరస్తా

కట్నం కోసం అత్తింటి వేదింపులు. 5 సంవత్సరాలుగా ఓ అభాగ్యురాలు నరకం చూస్తోంది. కట్నం కోసం భర్త, అత్తింటి వారి వేదింపులతో ఆ అభాగ్యురాలి తల్లి ఆత్మహత్య చేసుకుంది. అంతేకాకుండా ఆడపిల్ల పుట్టిందన్న సాకుతో విడాకులు ఇవ్వాలని ఒత్తిళ్లు. ఆ అమాయకురాలు ఏం చేయాలో తోచలేదు. గత 5 సంవత్సరాలుగా నరకం అనుభవిస్తోంది.ఏం జరిగితే అదే జరిగింది. చావో రేవో అత్తింటి దగ్గరే తేల్చుకునేందుకు ఆ అబల సిద్దపడింది. ఏం జరుగుతుందో ఆలోచించ లేదు. న్యాయం కోసం చివరి వరకు పోరాడేందుకు ఆమె ఒంటరిపోరాటానికి సిద్దపడింది. చుట్టు పక్కల వారు, మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు అమెకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు. వివరాల్లోకి వెళితే... దేవన్నపేటకు చెందిన శ్రీవిద్యకు, గోపాలపురంకు చెందిన కాశీవిశ్వనాథ్‌కు గత 5 సంవత్సరాల క్రితమే వివాహం జరిగింది. భర్త కాశీవిశ్వనాథ్ జనగామ ఇండియన్ ఓవర్సిస్ బ్యాంకులో ఉద్యోగి. వారికి ఒక పాప. ఇరు కుటుంబాల వారి ఒప్పందం ప్రకారం కట్న కానుకలు ఇచ్చి వివాహం చేసుకున్న శ్రీవిద్యకు వరకట్న వేదింపులు తప్పలేదు. పెండ్లిల్లో కొంత బకాయి పడ్డ విషయాన్ని పదేపదే గుర్తు చేసి శ్రీవిద్య భర్త కాశీవిశ్వనాథ్ అతని కుటుంబ సభ్యులు నిత్యం వేదింపులకు గురిచేసేవారు. శ్రీవిద్య పరిస్థితి రోజురోజుకు దినదిన గండంగా మారింది. ఇంతలో వారికి ఆడపిల్ల పుట్టింది. ఇదే అదునుగా చూసిన భర్త కాశీవిశ్వనాథ్ అతని కుటుంబ సభ్యులు ఎలాగైన శ్రీవిద్యను వదిలించుకునేందుకు చూస్తున్నారు. పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి సర్ది చెప్పారు. సమస్య పరిష్కారం కోసం పలుమార్లు చర్చలు జరిపినా ఫలితం లేకపోవడంతో శ్రీవిద్య మహిళా పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించి న్యాయమని వేడుకుంది. ఆమెకు న్యాయం జరగకపోవడంతో తల్లి మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో శ్రీవిద్య పరిస్థితి మరీ ఇబ్బందికరంగా మారింది. అయిన అత్తింటి వారిలో మార్పు రాకపోగా తన భర్తకు మరో వివాహం చేసేందుకు తనకు విడాకులు ఇవ్వాలని ఒత్తిళ్లు పెరిగాయి. చేసేదేమి లేక శ్రీవిద్య తన కూతురుతో కలిసి గోపాలపురంలోని తన భర్త ఇంటి ముందు టెంటు వేసి న్యాయపోరాటానికి సిద్దపడింది. తనకు న్యాయం జరిగేవరకు పోరాడుతానని మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు తనకు అండగా నిలిచి చేయూతనందించి కాపురం నిలబెట్టాలని వేడుకుంది. తనకు భర్త, అత్తింటి వారి నుంచి ప్రాణభయం ఉందని తనకు రక్షణ కల్పించాలని పోలీసులను వేడుకుంటుందో. కుల పెద్ద మనుషులు, పోలీసులు ఎవరు చెప్పినా వినకుండా వేదింపులకు పాల్పడుతున్న భర్త, అత్తింటి వారి నుంచి రక్షణ కల్పించి ఎలాగైన తనకు న్యాయం జరిగేలా చూడాలని శ్రీవిద్య చేతులెత్తి మొక్కుతోంది. వరకట్న వేదింపులతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకొని తల్లిని కోల్పోయిన శ్రీవిద్యకు మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు అండగా నిలిచి న్యాయం చేయాలని గోపాలపురం కాలనీవాసులు కోరుతున్నారు.

బీజేపీని ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలం

- **దళితుల సమస్యలను ఎన్నికల ఏజెండాలలో చేర్చాలి**
- **దళితుల్లో చైతన్యం కల్పించాలి**
- **ప్రజా సంఘాలు, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ**
- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు**



నవతెలంగాణ-హసన్‌పర్తి

భారత రాజ్యాంగ స్థానంలో మన ధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బీజేపీని తిరిగి అధికారంలో రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు అన్నారు. మండల కేంద్రంలోని శుభమస్తు గార్డెన్స్‌లో వ్యవసాయ కార్మిక మహిళా కూలీల రాష్ట్ర కన్వినర్ బొప్పని పద్మ అధ్యక్షతన రాష్ట్ర సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీని ఓడించేందుకు అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు సమాజ సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ రాష్ట్రవ్యాప్తంగా చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద పెద్ద ఎత్తున దాడులు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. బాధితులకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వం దాడులు, దౌర్జన్యాలకు తెగబడుతున్న పెత్తందారులకు కొమ్ముకాస్తున్నదన్నారు. భారత రాజ్యాంగ హక్కులను అమలు చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం సిద్ధపడటం లేదన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నదన్నారు. కార్పొరేట్, బహుళజాతి కంపెనీల ఒత్తిడికి తల్లోగ్గి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, ప్రభుత్వ రంగ పెట్టుబడిలను ఉపసంహరించుకోవడం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయడం లేదన్నారు. విస్తారమైన ప్రైవేట్ రంగ ఉపాధిలో రిజర్వేషన్ల అమలు చేయకపోవడం వలన ఉన్నత విద్య చదివిన దళిత విద్యార్థులు ఉపాధికి దూరమవుతున్నారన్నారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న భూసేకరణలో దళితుల చేతుల్లో ఉన్న అసైన్డ్ భూములన్ని కేంద్రీకరించి లాక్కుంటున్నారన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పెత్తందారుల ఒత్తిడి వలన ఉపాధి పనికి నిధులు తగ్గించి పనిని ఎత్తేయాలని కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. పట్టణాలలో ఉపాధి పని పెట్టాలని చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.దళితులకు మూడు ఎకరాల భూమి పంచుతామని ప్రభుత్వం చేతులెత్తేసిందని దుయ్యబట్టారు. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధపడటం లేదని మండిపడ్డారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై నడిరోడ్డు మీద పెత్తందారులు నరికి చంపుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. అంటరానితనం, కుల వివక్షను పాలకులే పెంచిపోషిస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధపడటం లేదన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు, మంత్రి కోనేరు రంగారావు కమిటీ భూ సిఫార్సులను తెలంగాణ ప్రభుత్వం తుంగలోతొక్కిందన్నారు. దళితుల సమస్యలను ఎన్నికల ఏజెండాలలో చేర్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు, జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప, జిల్లా నాయకులు పుల్ల అశోక్, లోకిని స్వరూప, వేలు రజిత, చిలకా రాఘవులు, జయ తదితరులు పాల్గొన్నారు.

జూపార్క్‌లో చిన్నారుల సందడి



నవతెలంగాణ-ఎన్‌జీవోస్‌కాలనీ

హనుమకొండ ఎన్‌జీవోస్ కాలనీకి చెందిన నవయుగ హైస్కూల్ విద్యార్థులు శనివారం హంటర్‌రోడ్డులోని జూపార్కును సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక సిబ్బంది ఎల్‌కేజీ, యూకేజీ, నర్సరీ విద్యార్థులకు జూపార్క్‌లోని వివిధ రకాల జంతువులు, పక్షులను చూపించి వాటి గురించి వివరించారు. విద్యార్థులు జూపార్క్‌లోని జంతువులను ప్రత్యక్షంగా చూసి మురిసిపోయారు. సంబురంగా విద్యార్థులు పార్కు అంత కలియతిరిగి పులులు, సింహాలు, నెమళ్లు, మోసల్లు, జింకలు, ఏనుగులు వంటి వివిద రకాలైన జంతువుల గురించి చర్చించుకున్నారు.

పోరుగడ్డపై గెలుపు ఎవరిది

- **గెలుపు ఓటముల ప్రభావితం చేయనున్న సీపీఎం**

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో విసునూరు రాపాక రామచంద్రారెడ్డిని గడగడలాడించి, ఎర్రజెండా నాయకత్వాన వీరోచిత పోరాటం చేసిన గడ్డ పాలకుర్తి. పాలకుర్తి ప్రాంతంలో గెలుపు ఎవరిదని ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. పాలకుర్తి ప్రాంతంలో ఎందరో అమర వీరుల పోరాట ఫలితంగా నిజాం ప్రభుత్వాన్ని మట్టి కరిపించిన చరిత్ర ఎర్రజెండాది. అమరవీరుల స్ఫూర్తితో పాలకుర్తి మండలంలో సీపీఎంపార్టీని ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారు. గతంలో పాలకుర్తి మండలంలో పాలకుర్తి, బమ్మెర, తిరుమలగిరి,ముత్తారం, సిరసన్నగూడెం, దర్దేపల్లితో పాటు వివిధగ్రామాలలో ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ సర్పంచులుగా ఎన్నికై కొనసాగిన చరిత్ర ఉంది. వివిధ గ్రామాలలో సీపీఎం పార్టీ సభ్యులుగా, సానుభూతిపరులుగా ప్రజల్లో పెనవేసుకున్న పరిస్థితి నెలకొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక, వ్యవసాయ కూలీ, ఇళ్లస్థలాల సమస్యలపై సీపీఎం పోరాటం సాగిస్తున్న తీరు గర్వించదగినది. పాలకుర్తి మండల కేంద్రంలోని మంచిపుల గ్రామంలో దళితులకు ఇళ్ల స్థలాలు గతంలో అప్పటి ప్రభుత్వం పట్టాలు ఇవ్వగా కొంత మంది స్థలాలను కబ్జా చేయడానికి ప్రయత్నించగా సీపీఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు చెందే విధంగా నేటికీ పోరాటం సాగిస్తున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో జరగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో సీపీఎంకు ఐదు నుంచి పదివేల వరకు ఓటింగ్ ఉంటుందని విశ్లేషకులు అంచన. పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు ఓటములను ప్రభావితం చేసేది సీపీఎం పార్టీ ఓటింగేనని ప్రజల్లో చర్చ జరుగుతుంది.

నామినేషన్ దాఖలు చేసిన మారపాక రమేష్



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

డివిజన్ కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా చిల్పూర్ మండలంలోని క్రిష్ణాజి గూడెం గ్రామానికి చెందిన మారపాక రమేష్ శనివారం నామినేషన్ వేశారు. ఈసందర్భంగా మారపాక రమేష్ విలేకరులతో మాట్లాడుతూ 2014 లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పోటీ చేసి 2500లో ఓట్లు సాధించి నాలుగో స్థానంలో నిలవడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించ కపోవడంతో ఎందరో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటీవల చనిపోయిన ప్రవళిక హత్య కేసులో ప్రేమ పేరుతో చనిపోయిందని కేటీఆర్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఆమె గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలు రాసిన హాల్ టికెట్ నెంబర్లు కూడా ఉన్నాయన్నారు. ఉద్యోగాలపై ఎవరు ప్రశ్నించిన విద్యార్థులపై అక్రమకేసులు పెడుతున్నారని ఆరోపించారు. నిరుద్యోగ విద్యార్థులకు అండగా నిలిచేందుకు ఎమ్మెల్యేగా పోటీలో ఉన్నానని అన్నారు.



చిన్నారులను ఆశీర్వదించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం కేంద్రంలోని బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి గట్టగల్ల నాగరాజు కుమార్తె ఈక్షిత నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, వార్డు సభ్యులు వేముల శ్రీను, బోయినీ జంపన్న, గూటం రవి, కుంటి రామ చంద్రం, యకయ్య, ఆనంద్, విష్ణు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
12
వరంగల్
ఆదివారం నవంబర్ 05, 2023 www.navatelangana.com

15 కిలోల గంజాయి పట్టివేత



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామ సమీపంలో ఎస్సై తోట మహేందర్, సిబ్బందితో శనివారం వాహనాలు తనిఖీల నిర్వహిస్తుండగా నెక్కొండ నుండి నర్సంపేటవైపు ఆటోలో ఒక వ్యక్తి బ్యాగుతో అనుమానాస్పదంగా తిరుగుతూ పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా, అనుమానంతో పోలీసులు బ్యాగు తనిఖీలు నిర్వహించగా 3 లక్షల 75 వేల విలువగల 15 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. విచారణలో భాగంగా మహారాష్ట్రకు చెందిన సచిన్ సుభాష్ భాగం, అని ఆంధ్రప్రదేశ్ లోని పలాస నుండి ఎండు గంజాయిని నెక్కొండ రైల్వే స్టేషన్ దిగి వరంగల్, నర్సంపేట తదితర ప్రాంతాలలో విక్రయించేందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ హతిరం, ఎస్సై తోట మహేందర్ లు తెలిపారు. నర్సంపేట ఏసిపి తిరుమల్ సిఐ, ఎస్ఐ, సిబ్బంది సహకరించిన ఆర్పిఎఫ్ బలగాలను అభినందించినట్లు తెలిపారు.

వైన్ షాప్ ఏర్పాటుకు ప్రజలు వ్యతిరేకం



నవతెలంగాణ-రాయపర్తి

రాయపర్తి మండలకేంద్రంలో మూ డు వైన్ షాపులు ఉండగా అందులో ఒకషాపును రాయపర్తి నుండి కొండూరు గ్రామానికి వెళ్లే దారిలో కనకమ్మ గడ్డ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నారని తెలియడంతో శనివారం స్థానిక ప్రజలు, 3వ వార్డు మెంబర్ బాషబోయిన విజయ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. తమ అభీష్టానికి వ్యతిరేకంగా వైన్ షాపు ఏర్పాటు చేస్తే చూస్తూ ఉరుకోబోమని తెలిపారు. ప్రజల నివాసాల మధ్యలో వైన్ షాపు ఏర్పాటు చేయడం సరికాదు అన్నారు. గ్రామ పంచాయతీ పాలక వర్గం వైన్ షాపు ఏర్పాటుకు అనుమతి ఎవ్వరాదు అని వేడుకున్నారు. స్థానిక ప్రజలు మాటను తిరస్కరిస్తే ధర్నా, రాస్తారోకో వంటి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర, రాజు, ఎల్లేశ్, బీమేశ్వర్, ఎల్లస్వామి, రామచంద్రు, రాదమ్మ, యాకయ్య, సతీష్, విజయ, ఆదిలక్ష్మి, అనసూయ, లక్ష్మీ జంపన్న, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

వితంతువు 'ఆసరా' కాజేసిన పంచాయతీ కార్యదర్శి

- పెన్షన్ దుర్వినియోగంపై డీఆర్డీవో అధికారుల విచారణ





నతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం పత్తిపాక గ్రామంలో ఓ లబ్ధిదారులైన వితంతు ఫించన్ ఆరు నెలల డబ్బులు కార్యదర్శి రాకేష్ కాజేసినట్లు అధికారుల విచారణలో వెల్లడైంది. ఈ క్రమంలో పత్తిపాక గ్రామంలో శనివారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయం ఏపీఓ(పెన్షన్) పరమాత్మ గ్రామంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెలితే... పత్తిపాక గ్రామంకు చెందిన చాగంటి యాకలక్ష్మీ తన భర్త నర్సయ్య చనిపోగా ఈఏడాది జనవరి మాసం వితంతు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంది. ఫిబ్రవరి మాసంలో యాకలక్ష్మీకి వితంతు పెన్షన్ రూ.2016 మంజూరైంది. ఈ క్రమంలో ప్రతినెల గ్రామ కార్యదర్శి రా కేష్‌ను లబ్ధిదారు, అతని కుమారులు అడిగిన క్రమంలో పెన్ష న్ మంజూరు కాలేదని, మంజూరైన క్రమంలో సమాచారమిస్తామని గత తొమ్మిది నెలలుగా దాటవేశారన్నారు. ఈ క్రమంలో మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు, ఫించన్ మంజూరుపై సమాచారం సేకరించినట్లు బాధిత లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పిబ్రవరి మాసం నుంచి ఫించన్ మంజూరైందని, ఆనెల నుంచి ప్రతినెల లబ్ధిదారు ఖాతానుంచి కార్యదర్శి రాకేష్ సాయిరెడ్డిపల్లె బీపీఎం రామారావు వద్ద కార్యదర్శి తన బయోమెట్రిక్(వేలిముద్రల) ద్వారా ఫించన్ ప్రతినెల విడుదల చేసినట్లు రిపోర్టు(నివేదిక)లో తేలిందన్నారు.

ఈ క్రమంలో ఆక్టోబర్ మాసం చివరితో లబ్ధిదారు ఫించన్‌ను బిపిఎంనుండి రెండు నెలల డ్రా చేసింది. పూర్తి వివరాల కోసం బీపీఎంను కోరగా ప్రతినెల కార్యదర్శి ఫించన్ డబ్బులు వేలిముద్రల ద్వారా డ్రా చేస్తున్నట్లు చెప్పారు. అట్టి సమాచారం మేరకు కార్యదర్శి ఫించన్ డబ్బులు కాజేసిన విషయంలో లబ్ధిదారు మండల పరిషత్‌తోపాటు జిల్లా కలెక్టర్, డిఆర్డీఓ, డిపిఓలకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో శనివారం పత్తిపాక గ్రామ పంచాయతీలో అధికారులు లబ్ధిదారు, కార్యదర్శి, బీపీఎంతో విచారణ చేసి వాంగ్మూలాలను సేకరించారు. ఈ క్రమంలో లబ్ధిదారుల ఫిర్యాదులో కార్యదర్శి డబ్బులు డ్రా చేసినట్లు నిర్ధారణ కాగా కార్యదర్శి ఆ డబ్బులను బీపీఎం వద్ద ఉంచినట్లు అధికారులకు వాంగ్మూలమివ్వగా, బీపీఎం ఇద్దరూ యాకలక్ష్మీలుగా డబ్బులివ్వలేదని విచారణలో అధికారులకు తెలిపారు. విచారణలో పంచాయతీ కార్యదర్శి రాకేష్ నిధులును డ్రా చేసి లబ్ధిదారులకు ఇవ్వకపోగా అట్టి డబ్బులను బీపీఎం వద్దనే ఉంచానని బుకాయిస్తున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అధికారులకు వివరణ కోరగా విచారణ నివేదికను ఉన్నతాధికారులకు నివేదిక అనంతరం అధికారుల చర్యలుంటాయన్నారు.

పీపీఎఫ్ నుండి నలుగురి తొలగింపు

నవతెలంగాణ కాశిబుగ్గ

వరంగల్ పాస్టర్స్ ఫెలోషిప్ నుండి నలుగురిని తొలగించినట్లు అధ్యక్షుడు డాక్టర్ ఎన్.ప్రేమ్ కుమార్ తెలిపారు. శనివారం 19వ డివిజన్ ఓసిటీలో పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ పాస్టర్ ఫెలోషిప్ నుండి కార్యదర్శి యోబు, చైర్మన్ కొర్లపాటి జేమ్స్, ఉపాధ్యక్షుడు జన్ను ప్రమోద్, కోశాధికారి జనార్ధన్ లను తొలగించినట్లు తెలిపారు. కమిటీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున వారిని తొలగిస్తున్నామని, ఇకపై వారికి వరంగల్ పోస్టర్స్ ఫెలోషిప్ తో ఎలాంటి సంబంధం లేదని అన్నారు.

సమావేశంలో పాస్టర్స్ ఫెలోషిప్ జాయింట్ సెక్రెటరీ యాకోబు, కమిటీ సభ్యులు కాలేబు, గిద్యోన్, యోహాన్, మాణిక్యం, బిక్షపతి, ప్రమోద్ కుమార్, చందర్, తదితరులు పాల్గొన్నారు.

పుష్పితలయను భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ కాశిబుగ్గ

వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిత్రపు పుష్పితలయను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్ కోరారు. శనివారం బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్ అధ్యక్షతన వరంగల్ తూర్పులో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ గత తొమ్మిది సంవత్సరాలుగా దోపిడికి గురవుతుందని, దోపిడి దొంగల పాలనకు చమరగీతం పాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా దోపిడీ రాజ్యమే వస్తుందని అన్నారు. తెలంగాణలో నూటికి 99శాతం ఉన్న బహుజనలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, వారంతా ఒక్కటై బిఎస్పీ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. తెలంగాణ అమరుల ఆశయాలు నెరవేరాలంటే బహుజన బిడ్డ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రి కావాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి చిత్రపు పుష్పతలయ, బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొట్ల కార్తీక్, నాయకులు జన్ను అనిల్, వనం మహేందర్, జన్ను భరత్, నీలిమ, సుమలత, శ్యాం సుందర్, శ్రీకాంత్, లోకేష్ పాల్గొన్నారు.

బీసీ సెల్ చైర్మన్‌గా కొండ రమేష్ నియామకం

నవతెలంగాణ-కమలాపూర్

కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ గా కొండ రమేష్ గౌడ్ నియమించినట్లు ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ తెలిపారు. శనివారం మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండా రమేష్ గౌడ్ ని మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ చైర్మన్ గా శుక్రవారం ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నా నియామకం పట్ల సహకరించిన పొన్నం ప్రభాకర్, బల్మూరు వెంకట్, వొడితల ప్రణవ్, కవ్వంపల్లి సత్యనారాయణ, నాయిని రాజేందర్ రెడ్డిలకు కతజ్ఞతలు తెలిపారు.

దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని నంబర్ వన్ కాలనీ చెందిన టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రాజీనామా చేసిదొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ నాయకులు కుండే కుమారస్వామి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల మురళి, మాజీ సొసైటీ డైరెక్టర్ జంగిలి సమ్మయ్య టిడిపి ఉపాధ్యక్షుడు అల్లాడి నారాయణ, గ్రామ పెద్దలు బర్ల దేవదాసు, కొంకటి రమేష్, కందిక సునీల్, సంపత్, తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పల్లకొండ కుమారస్వామి, సూత్రపు సుధాకర్ లతోపాటు 70 మంది పలువురు కాంగ్రెస్‌పార్టీలో భారీగా చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ప్రలోభాలకు లొంగకుండా ప్రతిఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి నర్సంపేటలో అధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అన్ని అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాయిని రాజేందర్ రెడ్డి రిటర్నింగ్ అధికారికి 2 సెట్లు నామినేషన్ పత్రాలు దాఖలు చేసారు. మొదటి సెట్ లో నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తం రావ దాల్వి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య పీసీసీ సభ్యులు ఇనుగాల వెంకట్రాంరెడ్డితో కలిసి నామినేషన్ దాఖలు చేసారు. రెండవ సెట్ నామినేషన్‌లో పీసీసీ సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ మిర్జా అజీజుల్లా తో కలిసి నామినేషన్ పత్రాలు దాఖలు చేసారు.

ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ సంజయ్ జాగీర్దా ర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ రియాజ్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, ఏఐసిసి ఎస్సీ డిపార్టుమెంటు అధ్యక్షుడు డాక్టర్ రామకష్ణ, నాయకులు రాయపురం సాంబయ్య, నల్ల సత్యనారాయణ, మాడిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అరూరి హ్యాట్రిక్ విజయానికి కృషి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ హ్యాట్రిక్ విజయం కోసం శనివారం మండలంలోని ఏనుగల్ లో గ్రామ పార్టీ అధ్యక్షుడు మాసాని వెంకట్,సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి నరసింగం, చింత నెక్కొంలో గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు రఘు,ప్రసాద్,పర్వతగిరిలో సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు,ఇస్లావత్ తండా లో సర్పంచ్ రమేష్ ఆధ్వర్యం లో జోరుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం చేశారు.మండలం లోని కొంక పాక లో బీ ఆర్ ఎస్ విస్తత ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపిటిసి లు,ఉప సర్పంచ్ లు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి

నవతెలంగాణ-పరకాల

ఒక్క అవకాశం ఇవ్వండి పరకాలను అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తానని బిజెపి అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక స్వర్ణ గార్డెన్లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా పరకాల బీజేపీ అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాదరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంతో పాటు పరకాల నియోజకవర్గం అభివద్ధి చెందలేదని, దోపిడీ నాయకులు చేతిలో అభివద్ధి చెందలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఊరు బిడ్డగా ,అభివద్ధి చేసే బిడ్డగా ఒక్క అవకాశం ఇచ్చి రాబోయే ఎన్నికల్లో గెలిపిస్తే అన్ని రంగాల్లో పరకాలను అభివద్ధి చేస్తానని అన్నారు. అనంతరం కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపి లో చేరిన వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.

ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, మేఘనాథ్,ఆర్పి జయంతి లాల్, రాజభద్రయ్య, వెంకటస్వామి, నిరంజన్, గోపీనాథ్, మేకల రాజు వీరయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓట్లను దండుకునేందుకే చల్లా మీ ముందుకు : రేవూరి

నవతెలంగాణ-దామెర

దళితులను అవమానపరిచిన ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి దళితుల ఓట్లను దండుకోవడానికి మీముందుకు వస్తున్నాడని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం దామెర మండలంలోని ముస్తాల పల్లి, తక్కలపాడు, ఓబులాపూర్ ,దమ్మన్నపేట, లాదెళ్ల సింగరాజుపల్లి, వెంకటాపూర్, కో గీలవాయి గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మీ ఆనందాన్ని చూస్తుంటే నా గెలుపు ఖాయం అన్నారు .దళితులు రిజర్వేషన్లతో ఉద్యోగాలు పొంది దళిత అధికారుల వల్లే వ్యవస్థ అధ్వానంగా మారిందని చల్ల ధర్మారెడ్డి అన్న మాటలు గుర్తు చేశారు. దళితులు లేనందువలనే గంగాదేవి పల్లె అభివద్ధి చెందిందని ఇతర గ్రామాలలో దళితులు ఉన్నారు కాబట్టి అభివద్ధికి నోచుకోలేదని ఒక సందర్భంలో ఆయన అన్నారని అన్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి సొంత కాంట్రాక్టులు కమిషన్లు కు ప్రాధాన్యత ఇచ్చే ప్రజాసేవకుడు కావాలా మనకు అన్నారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న మాయల మరాఠీ కేసీఆర్ మాటలు ఎటు పోయాయో గమనించాలని కోరారు. నిరుద్యోగ భతి, మూడెకరాల భూమి, దళిత బంధు, బీసీ బంధు, డబుల్ బెడ్రూం ఇల్లు, ఎటు పోయాయో మీరు గమనించాలని అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఒక అవకాశం ఇస్తే కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పారు. మళ్లీ బి ఆర్ ఎస్ మోసపూరిత పాలన నమ్ముకుంటే ఎవరు గొయ్యి వారే తవ్వుకున్నట్లు



అవుతుందని చెప్పారు మీరే విజ్ఞతతో ఆలోచించి ఈసారి ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో తనను గెలిపించి అభివద్ధికి బాటలు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజలకు సమన్యాయం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మన్యం ప్రకాష్ రెడ్డి, దొమ్మటి సాంబయ్య, గన్నోజు శ్రీనివాస చారి, మండల సీనియర్ నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి ,బీరం సుధాకర్ రెడ్డి, బీరం రజనీకర్ రెడ్డి, పోలేపాక శ్రీనివాస్, దామెర శంకర్, కిన్నెర కోటి, రాచమల్ల కిరణ్ గ్రామ కమిటీల అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో 50మంది పార్టీలో చేరిక



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన రెడ్డి సామాజిక వర్గం, యాదవ సంఘం కు చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు తమ పార్టీలను వీడి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సమక్షంలో శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరగా. వీరికి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, చేసిన అభివద్ధి పనులకు ఆకర్షితులై ప్రతిపక్షాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా అధికార పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, భూపాలపల్లి గడ్డపై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసేలా కషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వంగాల నారాయణరెడ్డి, సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, చల్ల శ్రీనివాసరెడ్డి, దూదిపాల తిరుపతిరెడ్డి, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, రాజిరెడ్డి, సదయ్య, సాంబరెడ్డి, కిరణ్, సమ్మయ్య, నరసింహారెడ్డి, తిరుపతి, వెంకటకష్ణ పాల్గొన్నారు.

టీఎస్ఆర్‌జేసీలో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల కళాశాలలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఇందుమతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023-2024 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరం బైపీసీలో 25 సీట్లు, ఎంఈసీలో 8 సీట్లు ఖాళీలున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినీలు టీఎస్ఆర్‌జేసీ-2023 పరీక్షలోఉత్తీర్ణత సాధించిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థినులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 6వ తేదీ నుండి 8వ తేదీలోపు ప్రవేశం పొందవచ్చని తెలిపారు. ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కే.ఇందుమతి తెలిపారు. ఇతర వివరాలకై 9866559727 సెల్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

కాంగ్రెస్ మండల ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్‌గా పోలెపాక అశోక్

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 65వ డివిజన్ దేవన్నపేటకు చెందిన పోలెపాక అశోక్‌ను హసన్‌పర్తి మండల ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్‌గా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కేఆర్.నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేయాలన్నారు. రెండు రాష్ట్రాల్లో కాంగ్రేస్ పార్టీ ఉనికికే ప్రమాదమని తెలిసి నాలుగున్న కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన త్యాగమూర్తి సోనియా అని అన్నారు. సోనియాగాంధీ త్యాగాన్ని గుర్తించి ప్రజలు వర్ధన్నపేట ఎమ్మెల్యే సీటును బహుమతిగా ఇవ్వాలని ప్రజలను ఆయన అభ్యర్థించారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-నెక్కొండ


మండల కేంద్రంతోపాటు అలంఖానిపేట, రెడ్లవాడ, సాయిరెడ్డిపల్లె, వెంకటాపురం, అప్పల్‌రావుపేట, తోపనపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నేతలు విస్తృత ప్రచారం నిర్వహించారు. నెక్కొండలో సొసైటీ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్‌యాదవ్, సొసైటీ మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు బిక్షపతి ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీరభద్రయ్య, సురేష్, భద్రయ్య, రాజు,శ్రీధర్, యాకాంతం, ముత్తయ్య, కేదారి, శ్రీనాథ్, విజయ్, చరణ్, ప్రభాకర్, కిషన్‌రావు, కిషన్‌రెడ్డి, అమీర్ పాల్గొన్నారు.

బీజేపీలో భంగపడ్డ రాష్ట్ర అధికార ప్రతినిధి

కాంగ్రేస్, బీజేపీల ఆహ్వానంతో డైలమాలో రాకేష్‌రెడ్డి

ఎట్టకేలకు బీఆర్ఎస్‌లో చేరిన ఏనుగుల రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి / హనుమకొండ



అసెంబ్లీ ఎన్నికల్లో ఆశావాహుల పరిస్థితి రోజురోజుకు డోలాయమానంలో పడింది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకే టికెట్ ఇస్తారని ఎంతో ఆశగా ఎదురు చూసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డికి అధిష్టానం చుక్కలు చూపించింది. ఎంతో కాలంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వరుస విజయాలు సాధిస్తున్న దాస్యం వినయభాస్కర్‌ను ఎలాగైనా ఓడించాలన్న ఆశయంతో పావులు కదిపిన రాకేష్‌రెడ్డి పరిస్థితి కుడిదిలో పడ్డ ఎలుకలాగా తయారైంది. గత కొంతకాలంగా పార్టీ పటిష్టత కోసం పనిచేస్తున్న రావు పద్మకు బీజేపీ అదిష్టానం టికెట్ ప్రకటిచింది. నిరాశనిస్పృహలకు గురైన రాకేష్‌రెడ్డికి ఆ పార్టీలో ఓదార్పు కూడా కరువైంది. దీంతో మనస్థాపం చెందిన ఆయన పార్టీకి రాజీనామా చేయాలని సిద్దపడ్డారు. పార్టీ టికెట్ తనకు దక్కలేదన్న ఆవేధనతో ఆయన ఏ పార్టీలో చేరాలన్న మీమాంసకు గురయ్యారు. మొదటగా బీఆర్ఎస్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తమ పార్టీలో చేరితే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశ చూపడంతో రాకేష్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలున్నట్లు ప్రచారం జరిగింది. ఆ తరువాత వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్‌ను ఓడించాలన్న సంకల్పంతోనే వరంగల్ పశ్చిమ నుంచి బీజేపీ టికెట్ ఆశించినట్లు వస్తున్న ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు పావులు కదిపారు.

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్వయంగా రాకేష్‌రెడ్డికి ఫోన్ చేసి కాంగ్రెస్‌లో చేరాలని కోరినట్లు తెలిసింది. అంతేకాకుండా వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు కూడా రాకేష్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేరాలని కోరినట్లు తెలిసింది. రెండు పార్టీల నుంచి తనకు వచ్చిన అవకాశాలను రాకేష్‌రెడ్డి అవకాశంగా తీసుకొని ఎలాగైనా బీజేపీ పార్టీ నుంచి పశ్చిమ టికెట్ ఇస్తారని ఆశించి భంగపడ్డారు. దీంతో రాకేష్‌రెడ్డి ఇటు కాంగ్రెస్, అటు బీఆర్ఎస్ పార్టీ అధినేతల అహ్వానంతో బీజేపీలో తనకు అవకాశం ఇస్తారని ఆశించారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి బీజేపీ పశ్చిమ టికెట్‌ను రావుపద్మకే ఇవ్వడంతో రాకేష్‌రెడ్డి వెనకడుగు వేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఏం చేయలని పరిస్థితిలో శనివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రాకేష్‌రెడ్డి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.

బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రచారం జోరు

నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని అన్ని వార్డుల్లో ఆయా కౌన్సిలర్ల ఆధ్వర్యంలో టిఆర్ఎస్ గెలుపు కోసం ఇంటింటా టిఆర్ఎస్ నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని 18 వ వార్డు పరిధిలో స్థానిక కౌన్సిలర్ రాజు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు గడప,గడపకు తిరుగుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాలపై రైతుబంధు ,దళిత బంధు ,బీసీబంధులపై వివరిస్తూ మళ్లీ అధికారంలోకి వస్తే గహలక్ష్మితో పాటు కళ్యాణ లక్ష్మి పథకలతోపాటు నిరుపేదల అభివద్ధి కోసం, నిరుపేదలకు ఉచితంగా రేషన్ ద్వారా సన్న బియ్యం అందజేస్తారని తెలపడంతో పట్టణవాసులు ప్రచార జోరుకు ఆకర్శితులు అవుతున్నారు.

మృతుడి కుటుంబానికి నాగుర్ల పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లె గ్రామానికి చెందిన తాళ్లపెల్లి రవి గౌడ్ గుండెపోటుతో మృతి చెందగా, మత దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. పరామర్శించిన వారిలో స్థానిక సర్పంచ్ తిప్పర్తి సాంబశివ రెడ్డి, ఉపసర్పంచ్ నాగుర్ల ధర్మారావు, వరికెల కిషన్ రావు, సురావు రాజయ్య, శివరావు తదితరులున్నారు.

రెండో రోజు నామినేషన్ల పరంపర

నవతెలంగాణ-పరకాల

ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు శనివారం స్వతంత్ర అభ్యర్థుల నలుగురు స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు అభ్యర్థుల నుండి పూర్తి ఆధారాలను సేకరించి నమోదు చేశారు .అదేవిధంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస రావు సంబంధిత కార్యాలయ పరిధిలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీస్ బందోబస్తు చర్యలు ఏర్పాటు చేశారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రంతోపాటు అలంఖానిపేట, రెడ్లవాడ, సాయిరెడ్డిపల్లె, వెంకటాపురం, అప్పల్‌రావుపేట, తోపనపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నేతలు విస్తృత ప్రచారం నిర్వహించారు. నెక్కొండలో సొసైటీ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్‌యాదవ్, సొసైటీ మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు బిక్షపతి ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీరభద్రయ్య, సురేష్, భద్రయ్య, రాజు, శ్రీధర్, యాకాంతం, ముత్తయ్య, కేదారి, శ్రీనాథ్, విజయ్, చరణ్, ప్రభాకర్, కిషన్‌రావు, కిషన్‌రెడ్డి, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-శాయంపేట

60 ఏళ్ల కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్య శ్రీ, 108 వైద్య సేవలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లాంటి అనేక సంక్షేమ పథకాలు అందాయని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని ప్రగతి సింగారం, గోవిందాపూర్, గొల్లపల్లి, నూర్జహాన్ పల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కూరాకుల రాజు, బాబు శ్రీనివాస్, లాడే మనోహర్రావు, రాజేందర్, కోరగాని వీరన్న, రామచంద్రు, అప్పారావు, అంకుష్, చింతం రమేష్, పవన్, శ్యామ్, సాయిలు, లక్ష్మణ్ తోపాటు 20 మంది కార్యకర్తలు శనివారం జిఎస్ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిఎస్ఆర్ మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కార్యకర్తలు అందరూ సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, చల్లా చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిందంరవి, మారపల్లి రవీందర్, బాసాని శంకర్, దుబాసి కృష్ణమూర్తి, డిటి రెడ్డి, మార్కండేయ, సతీష్, కట్టయ్య, రమేష్, కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధిని ఆదరించాలి : ఎంపీపీ

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్రవెంకటరమణారెడ్డి హయాంలోనే శాయంపేట మండలాన్ని అన్ని రంగాలలో అభివద్ధి చేశారని, నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించారని, సార్వత్రిక ఎన్నికల్లో అభివద్ధిని ఆదరించి ఎమ్మెల్యే గండ్రను గెలిపించాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని ప్రగతి సింగారంలో సర్పంచ్ పోతూ సుమలత రమణారెడ్డి తో కలిసి ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పత్తిపాకలో స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచి జయపాల్ రెడ్డి, దూలం నాగరాజు, పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ఆది రెడ్డి, ఇంద్రయ్య, సమ్మయ్య, సురేంద్ర చారి, శ్యాంసుందర్ రెడ్డి, కందగట్ల ప్రకాష్, పసుల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థిగా రవీందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

భారత చైతన్య యువజన పార్టీ వరంగల్ పశ్చిమ అభ్యర్థిగా నగరానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి సాయిని రవీందర్ ఎంపికయ్యారు. శనివారం భద్రకాళి ఆలయంలో పూజలు చేసిన అనంతరం రవీందర్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలో బడుగు బలహీన వర్గాల సమస్యలపై పోరాడుతూ వారికి అండగా ఉంటున్న తనను ఆదరించి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సాజిద్ పాషా, శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓదెల రవితేజ, రామ్ చందర్, కుమార్ యాదవ్, తాళ్లపల్లి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని అమ్మేందుకు బీజేపీ కుట్ర

విభజించు - పాలించు పాలసీతో దేశ సమగ్రతకు ముప్పు

- రైతులు, కూలీలు, కార్మికులకు వ్యతిరేకంగా మోడీ విధానాలు
- అందుకే బీజేపీని ఓడించాలి : ఎస్వీకే వెబినార్‌లో అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులు డా. అశోక్ ధావలే

హైదరాబాద్ : దేశాన్ని కార్పొరేట్లకు అమ్మేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులు డా. అశోక్ ధావలే అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా వ్యాపారుల పరం చేస్తుందని చెప్పారు. బ్రిటీష్ వారు అమలు చేసిన విభజించు - పాలించు పాలసీని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నదనీ, దీనివల్ల దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లుతుందన్నారు. "బీజేపీని ఓడించాలని కిసాన్ మోర్చా ఎందుకు పిలుపునిచ్చింది" అనే అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రం శనివారం నిర్వహించిన వెబినార్‌లో అశోక్ ధావలే మాట్లాడారు. దేశంలో రైతులు, రైతు కూలీలు, కార్మికులు, మహిళలు, దళితులు, ఆదివాసీలు, బీసీలు, విద్యార్థులకు వ్యతిరేకంగా బీజేపీ విధానాలున్నాయనీ, అందుకే త్వరలో జరిగే ఐదు రాష్ట్రాల ఎన్నికలతో పాటు సాధారణ ఎన్నికల్లో కూడా బీజేపీని ఓడించాలని సంయుక్త కిసాన్ మోర్చా, అఖిల భారత కిసాన్ సభ పిలుపునిచ్చిందని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను దేశ రైతాంగం సమిష్టిగా ఏకతాటిపైకి వచ్చి తిప్పికొట్టిందన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో రోడ్లపై 380 రోజులు రైతులు ఆందోళన చేయడంతో మోడీ ఆ చట్టాలను వెనక్కి తీసుకున్నారని గుర్తుచేశారు. ఆ ఉద్యమంలో 750 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. అమరులకు నివాళు లర్పించారు.

మోడీ అధికారం చేపట్టిన తర్వాత దేశంలో లక్షకు పైగా రైతులు, రైతు కూలీలు ఆత్మహత్య చేసుకున్నారని నేషనల్ క్రై రికార్డ్సు బ్యూరో ప్రకటించిందనీ, ప్రపంచ ఆకలి సూచి-2023లో బారత దేశం 111వ స్థానంలో ఉందని ఆయన పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యలకు మోడీ ప్రభుత్వ విధానాలే కారణమని చెప్పారు. రైతులు పండించే ప్రతి పంటకు ఎమ్మెస్పీ ఇవ్వాలన్న స్వామినాథన్ కమిషన్ సిపార్సులను మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, డీజిల్ రేట్లు విపరీతంగా పెంచడంతో రైతుకు సాగు భారంగా మారిందన్నారు. ప్రతి పంటకు ఎమ్మెస్పీ ప్రకటించాలనీ, రైతులు, రైతు కూలీలకు ప్రతి నెలా పెన్షన్ ఇవ్వాలని, రైతు రుణాలు మాఫీ చేయాలని అశోక్ ధావలే డిమాండ్ చేశారు. వరికి కేంద్రం ప్రకటించిన మద్దతుధర కంటే అధికంగా కేరళలో రైతులకు ఆరాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26,27,28 తేదీల్లో దేశ వ్యాప్తంగా మహా ధర్నాకు ఎస్‌కెఎంతో పాటు అన్ని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అశోక్ ధావలే చెప్పారు.

మహాదేవ్ యాప్ పేరిట కాంగ్రెస్ అవకతవకలు

- కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాదేవ్ యాప్ పేరిట కాంగ్రెస్ పార్టీ ఆర్థిక అవకతవకలకు పాల్పడు తున్నదని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ప్రతి ఒక్కరి నెంబర్ వస్తుందనీ, అప్పుడు వాళ్లు కూడా జైలుకు వెళ్లాల్సిందేనని ఎమ్మెల్సీ కవితనుద్దేశించి అన్నారు. తెలంగాణ సర్కారు గొప్పలు చెప్పిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందనీ, ఆ ప్రాజెక్టు బిగ్గెస్ట్ ఇంజినీరింగ్ బ్లండర్ అని విమర్శించారు. బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శని వారం హైదరాబాద్‌కు వచ్చారు. రాజా సింగ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం హోటల్ కత్రియాలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా తాను బ్యాట్ మెన్‌గా వచ్చాననీ, బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు. ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్‌లలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో దోచుకున్నాయని ఆరోపించారు.

రాజస్థాన్ సచివాలయ ంలో కోట్లు, కిలోల కొద్దీ బంగారం దొరకడమే దానికి నిదర్శనమన్నారు. విదేశాల నుంచి కూడా ఆ పార్టీకి డబ్బులు వస్తున్నాయనీ, మహాదేవ్ యాప్ పేరిట రూ.508 కోట్లు ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ భాగేల్ కు అందాయని ఆరోపించారు. కాంగ్రెస్ గ్యారెంటీలు వర్కవుట్ కావట్లేదన్నారు. తెలంగాణ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ ఆలస్యంతో ఎంతోమంది మరణించారని తెలిపారు. సీఎం కేసీఆర్ మంచి చేస్తారనుకుంటే నిరు ద్యోగులను మోసం చేశారని ఆరోపిం చారు.

కేసీఆర్ జాతీయ రాజకీయాలు చేద్దామనుకుంటే ఆయన బిడ్డ కవిత ఢిల్లీ లిక్కర్ కేసులో జాతీయ స్థాయి వార్తల్లో నిలిచిందని విమర్శించారు. లిక్కర్ కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి జైల్లో ఉన్నారనీ, తప్పు చేసిన వారె వ్వరూ తప్పించుకోలేరని చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరివార్ సర్వీస్ కమీషన్‌గా మారిందని ఆరోపించారు. గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీలపై చర్చకు సిద్ధమేనా అని ప్రశ్నించారు. హామీలన్నీ విస్మరిం చారని విమర్శించారు.

మేడిగడ్డ బ్యారేజ్‌పై సీబీఐ విచారణ జరపాలి

- నిజానిజాలను ప్రజలకు తెలపాలి : కిషన్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి/ మహాదేవపూర్

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కుంగుబాటుపై సీఎం కేసీఆర్ వెంటనే సీబీఐ విచారణకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. లేదంటే ప్రభుత్వమే సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను తెలంగాణ సమాజానికి తెలపాలని కోరారు. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌లో కుంగిపోయిన పిల్లర్లు, ప్రాజెక్టును శనివారం కిషన్ రెడ్డి నేతృత్వంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, భూపాలపల్లి మంథని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులు చందుపట్ల కీర్తి రెడ్డి, చందుపట్ల సునీల్ రెడ్డి పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా మేడిగడ్డ ప్రాజెక్టును విహంగ వీక్షణం చేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బ్యారేజ్‌లో 20వ పిల్లర్లు కుంగిపోవడం, పగుళ్లు ఏర్పడటంతో మేడిగడ్డ ప్రాజెక్టు పూర్తిగా ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కోట్ల రూపాయల ప్రజా సొమ్మును కేసీఆర్ దుర్వినియోగం చేశారన్నారు. అతనే ఇంజినీరింగ్, కాంట్రాక్టర్ ఇతర అవతారాలెత్తి అవినీతికి పాల్పడ్డారని, ప్రజలెరికీ మేలు జరుగకపోగా సీఎం కుటుంబ సభ్యులే లబ్ది పొందారని ఆరోపించారు. ప్రాజెక్టులో జరిగిన ఘటన తెలియగానే విచారణ కోసం కేంద్ర జల మంత్రిత్వ శాఖకు లేఖ రాశానని, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు కాళేశ్వరాన్ని పరిశీలించి కేంద్రానికి కీలక అంశాలు నివేదించినట్టు తెలిపారు. ఆ నివేదికను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిందన్నారు.

ఫాక్స్‌కాన్‌పై కేటీఆర్ తప్పుడు ప్రచారం

- టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌కు రావాల్సిన కర్నాటక రాష్ట్రానికి తరలించాలంటూ డీకే శివకుమార్ ఫోక్స్‌కాన్ కంపెనీకి లేఖ రాసినట్టు మంత్రి కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం సమస్యను పక్కదారి పట్టించేందుకు కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వార్ రూమ్ నుంచి డీకేతో మాట్లాడామనీ, ఆయన లేటర్‌హెడ్ ట్యాపర్ చేసినట్టు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందని తెలిపారన్నారు. గ్రామ, బూతు స్థాయి నాయకుడిలా కేటీఆర్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను బదనాం చేసేలా ఆయన ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఫేక్ న్యూస్, మార్ఫింగ్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఓయూలో బస్సు పెట్టి కర్నాటకకు రమ్మంటే కేటీఆర్ రాలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళారీ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు.

15 రోజులు... 54 నియోజకవర్గాలు

సీఎం కేసీఆర్ ప్రచారం షెడ్యూల్ ఖరారు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 13 నుంచి 28వ తేదీ వరకు 15 రోజుల్లో 54 నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం చేసేలా ప్రణాళిక రూపొందించారు.

ఇప్పటి వరకు 30 నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభల పేరుతో సుడిగాలి పర్యటనలు చేస్తూ, పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న ఆయన ఈ స్పీడ్‌ను మరింత పెంచారు. రోజూ కనీసం మూడు నుంచి నాలుగు నియోజవర్గాల్లో జరిగే బహిరంగ సభల్లో ఆయన పాల్గొంటారు. ఈ నెల 9 నుంచి 12 వరకు జరిగే సభల షెడ్యూల్ గతంలోనే ఖరారైన విషయం తెలిసిందే. ఈ నెల 9న సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో నామినేషన్లు దాఖలు చేస్తారు.

25న హైదరాబాద్‌లో జరిగే ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొంటారు. 28వ తేదీ వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజవర్గాలతో పాటు తాను పోటీచేస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో జరిగే సభతో ఎన్నికల ప్రచారాన్ని ముగిస్తారు.

దేశానికి దిక్సూచి తెలంగాణ మోడల్

- షోలాపూర్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశానికి తెలంగాణ మోడల్ దారిచూపుతుందనీ, సీఎం కేసీఆర్ పాలనలో అన్నిరంగాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మహారాష్ట్రలో చేనేత కార్మికుల బాధలు, కష్టాలు తీరాలంటే తెలంగాణ నమూనానే ఏకైక పరిష్కారమని అభిప్రాయపడ్డారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా షోలాపూర్ వెళ్లిన ఆమె అక్కడి వస్త్ర పరిశ్రమలను సందర్శించి, వాటి నిర్వాహకులు, కార్మికులతో మాట్లాడారు. దానికి సంబంధించిన వీడియోను ఆమె ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మహారాష్ట్రలోని పరిశ్రమలకు నీరు, విద్యుత్ కొరత తీవ్రంగా ఉన్నాయనీ, కరెంటు చార్జీలు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. మౌలిక సదుపాయాలు కూడా సరిగ్గా లేవన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలవుతున్న పథకాలను ఆమె వివరించారు.

బీజేపీకి వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యం

- ఎన్ఈపీ, ఫీజుల పెంపుపై ఆగ్రహం
- 16 విద్యార్థి సంఘాలతో కూటమి
- కేంద్రం తీరును తప్పుబడుతూ భారీ ఎత్తున ప్రచారానికి ప్రణాళికలు



న్యూఢిల్లీ : కేంద్రంలోని అధికార బీజేపీకి వ్యతిరేకంగా విద్యార్థులు ఏకమయ్యారు. బీజేపీని, నూతన విద్యా విధానం (ఎన్ఈపీ), క్యాంపస్‌లలో మతతత్వం, ఫీజుల పెరుగుదలను వ్యతిరేకిస్తూ దాదాపు 16 విద్యార్థి సంఘాలు చేతులు కలిపాయి. ఇందులో వామపక్ష, ప్రతిపక్షాలకు చెందిన విద్యార్థి సంఘాలు ఉన్నాయి. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, సీఆర్జేడీ, డీఎంకే విద్యార్థి విభాగం, ఎన్ఎస్‌యూఐ, సమాజ్‌వాదీ ఛాత్ర సభ వంటి పేరు పొందిన విద్యార్థి సంఘాలు ఇందులో ఉన్నాయి. ఎలాంటి సంప్రదింపులు జరపకుండానే తీసుకొచ్చిన ఎన్ఈపీని విద్యార్థి సంఘాలు తప్పుబట్టాయి. ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచి ముఖ్యమైన భాగాలను తొలగించి విద్యారంగానికి మతం రంగు పూస్తున్నారని ఆరోపించాయి. ఈ మేరకు ఈ విద్యార్థి సంఘాలు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. " విద్యారంగం విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి గతంలో ఎన్నడూ లేని విధంగా మరింత స్పష్టంగా ఉన్నది. ప్రభుత్వ విద్యా వ్యవస్థలను నిర్వీర్యం చేసి రాజ్యాంగ దృష్టికి ప్రాథమికంగా విరుద్ధంగా ఉండే మత విధ్వంసక పథకంతో భర్తీ చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నది. దేశం పేరు ఇండియాను పుస్తకాల నుంచి తొలగించే ప్రయత్నాన్ని బీజేపీ ఇప్పటికే మొదలు పెట్టింది" అని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. వచ్చే ఏడాది దేశంలో లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్నాయనీ, అలాగే, బీజేపీ ప్రభుత్వాన్ని నియంత్రించే ప్రపంచంలోనే అతిపెద్ద ఫాసిస్టు సంస్థ ఏర్పడి 2025 నాటికి వందేండ్లు పూర్తి చేసుకుంటున్నదని ఆరెస్సెస్‌ను పరోక్షంగా ఉటంకిస్తూ వెల్లడించాయి.

'విద్యార్థులకు తెలిసేలా ప్రచారం'

ఎన్ఈపీ ప్రేరిత ఫీజుల పెంపుపై తాము దేశవ్యాప్తంగా త్వరలోనే ప్రచారాన్ని నిర్వహించి విద్యార్థులకు తెలియబరుస్తామని ఎస్ఎఫ్ఐ జనరల్ సెక్రెటరీ మయూఖ్ బిశ్వాస్ అన్నారు. క్యాంపస్‌లలో కాషాయీకరణను సహించబోమని స్పష్టం చేశారు. ఎన్ఈపీ దేశ సమగ్రత, సహకార సమాఖ్య విధానాన్ని వ్యతిరేకమని డీఎంకే విద్యార్థి విభాగం హెడ్ సివిఎంపి ఎళిలరసన్ ఆరోపించారు. బీజేపీ పాలనలో ప్రయివేటీకరణ దారుణంగా పెరిగిపోతున్నదని సీఆర్జేడీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక భారతి ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ పాలనలో యూనివర్సిటీలలో ఫీజులు పెరిగాయనీ, జేఎన్‌యూ వంటి క్యాంపస్‌లలో పోరాటాలు జరిగాయన్నారు.విద్య కేంద్రీకరణ, ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు భారీ ప్రచారానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయని భారతి ఆరోపించాం

నేనెందుకు కబ్జాలు చేస్తా?

- నాకే ఏడెనిమిది వందల ఎకరాల భూముంది
- కేసీఆర్ అంటే విశ్వాసం...బీఆర్ఎస్ అంటే భరోసా
- అధికారంలోకి మళ్లీ మా ప్రభుత్వమే
- కాళేశ్వరంపై కమిటీ రిపోర్టు..ఎలక్షన్స్ స్టంట్ : ప్రెస్‌క్లబ్ మీట్ ది ప్రెస్‌లో మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'నేనెందుకు కబ్జాలు చేస్తా? నాకే ఏడెనిమిది వందల ఎకరాల భూముంది. కష్టపడి సంపాదించున్న. తెలంగాణలో జరిగిన అభివృద్ధితో నా ఆస్తుల విలువ అమాంతం పెరిగింది. కబ్జా చేసినట్టు నిరూపించండి. అది నిజమైతే నేనే దగ్గరుండి రిజిస్ట్రేషన్ చేయిస్తా. ఎవరిష్టమొచ్చినట్టు వారు మాట్లాతారు. దారిన పోయే దానయ్య చేసే ఆరోపణలు పట్టించుకోను' అని మంత్రి మల్లారెడ్డి అన్నారు. 'కిషన్‌రెడ్డి లేఖ రాశారంట..డ్యామ్ స్టేఫీ వాళ్లు వచ్చి కాళేశ్వరం అడుగుకుపోయిరంట...డ్యామ్ పనికిరాదని నివేదిక ఇచ్చిరంట..ఒక్కరోజులో ఇదంతా సాధ్యమా? బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి కాళేశ్వరంపై కమిటీ రిపోర్టు ఇచ్చింది. ఇదంతా ఎన్నికల స్టంట్' అని విమర్శించారు. కేసీఆర్ అంటే విశ్వాసమనీ, బీఆర్ఎస్ అంటే భరోసా అని చెప్పారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని నొక్కి చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతున్నదనీ, అన్నింటిలోనూ నెంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు. 56 ఏండ్లు పాలించిన కాంగ్రెసోళ్లు కరెంటు ఇచ్చే అవకాశమున్నా ఇవ్వలేకపోయారనీ, సరిపోను నీళ్లున్నా ప్రజలకు అందించలేకపోయారని విమర్శించారు. వాళ్లకు పరిపాలించ చేత కాలేదన్నారు. రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్ష పదవి కొనుక్కుని సీట్లు అమ్ముకుంటున్నాడని కాంగ్రెస్ నేతలే ఆరోపిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ఆలూలేదు సూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టుగా కాంగ్రెసోళ్లు అప్పుడే తాము గెలిచి ఎమ్మెల్యేలు అయినట్టు భ్రమించి మంత్రి పదవుల కోసం కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. కర్నాటకలో కాంగ్రెస్ గెలిచిందని జబ్బలు సరుసుకుంటే సరిపోదన్నారు. దేశమంతటా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే బీజేపీ గెలుస్తూ వస్తోందన్నారు. ప్రాంతీయ పార్టీలున్న చోట్ల బీజేపీ పప్పులు ఉడకట్లేదన్నారు. పాలనలో ప్రజలపై భారాలు మోపే విషయంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని విమర్శించారు. మోడీ పాలన మస్తు ఫిరమైపోయిందనీ, ధరలు పెంచుకుంటూ పోతే పేదలు ఎట్లా బతుకుతారని ప్రశ్నించారు. రాష్ట్ర సంపద పెంచుడు...పేదలకు పంచుడు ఒక్క కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాకనే మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. తాను విద్యాసంస్థలు, యూనివర్సిటీ పెట్టి దేశంలోనే ఎక్కడా లేని విధంగా 220 కోర్సుల్లో విద్య అందిస్తున్న ఘనత తనదన్నారు. 40వేలకు పైగా విద్యార్థులు తమ కళాశాల్లో ఇంజినీరింగ్ విద్య అభ్యసిస్తున్నారని చెప్పారు. తనకే డబ్బులు ఫుల్‌గా ఉన్నాయనీ, వేరేవాళ్ల ఆస్తులను కబ్జా చేయాల్సిన అవసరం తనకు లేదని కొట్టిపడేశారు. జవహర్‌నగర్‌లో 40 వేల మంది పేదలకు ఇండ్ల స్థలాల సమస్యను క్లియర్ చేసిన ఘనత తనదన్నారు. డంపింగ్ యార్డుతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే తట్టుకోలేక కేటీఆర్ వెంట పడి అక్కడ చెత్త ద్వారా విద్యుత్ తయారు చేసే ప్లాంట్ పెట్టించామన్నారు. 300 మంది కాదు..ఎంత మంది అయినా సరే తనపై పోటీ చేసే హక్కుందనీ, ప్రజలు తననే ఆశీర్వదిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాలనాయుడు, రవికాంత్‌రెడ్డి, గోపరాజు, తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ నివేదికలో తొందరపాటు అంశాలున్నాయి

- ఎన్‌డీఎస్ఏ కు రజత్ కుమార్ లేఖ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్

మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ లేవనెత్తిన అంశాలు, ఆరోపణలపై తగిన వివరాలతో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నివేదికకు సంబంధించి వివరణ ఇస్తూ నీటిపారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మెన్‌కు లేఖ రాశారు. "నివేదికలో చాలా వరకు సంబంధం లేని అంశాలున్నాయి. వాస్తవాలను పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదు. రాష్ట్ర అథారిటీ ఇచ్చిన వివరాలను పూర్తిగా పరిశీలించలేదు. నివేదికలో తొందరపాటు అంశాలున్నాయి. విచారణ పూర్తికాకుండా కుంగుబాటుకు సరైన కారణాలు నిర్ధారించలేం. ప్రస్తుత స్థితిలో కేంద్ర అథారిటీతో అంగీకరించలేం. క్వాలిటీ కంట్రోల్ సరిగా లేదన్న అభిప్రాయంతో ఏకీభవించలేం" అని రజత్ కుమార్ లేఖలో పేర్కొన్నారు.


కుంగిన ఆనకట్టను పరిశీలించిన అనంతరం జాతీయ అథారిటీ ఇచ్చిన నివేదికపై నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈఎన్సీలు, ఇంజినీర్లతో సమావేశమైన ఆయన నివేదికలోని అంశాలపై చర్చించారు. అనంతరం అథారిటీ చైర్మన్కు లేఖ ద్వారా వివరణ ఇచ్చారు.

మేం సిద్ధం: ఎల్ అండ్ టీ

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డిజైన్లు, నాణ్యతా ప్రమాణాలకు లోబడే మేడిగడ్డ ఆనకట్టను నిర్మించామని, ఏదో బ్లాక్ దెబ్బతిన్న కొంత భాగాన్ని పునరుద్ధరించేందుకు కట్టుబడి ఉన్నామని లార్సెన్ అండ్ టుబ్రో సంస్థ ప్రకటించింది. ఆనకట్ట పునరుద్ధరణ పనులకు సంబంధించి ఆ సంస్థ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డిజైన్లు, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఆనకట్ట నిర్మించి 2019లో అప్పగించినట్టు పేర్కొంది. మేడిగడ్డ ఆనకట్ట ఐదు సార్లు వరద సీజన్లను ఎదుర్కొందని తెలిపింది. మేడిగడ్డ అంశం ప్రస్తుతం సంబంధిత అధికార వర్గాల పరిశీలన, విచారణ, చర్చల్లో ఉందని ఎల్‌అండ్ వివరించింది. తదుపరి కార్యాచరణపై అధికారులు నిర్ణయానికి వచ్చిన వెంటనే దెబ్బతిన్న భాగాన్ని పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపింది.

ఈనెల 7న 'హనుమంతుడు అందరివాడే' బుక్ రిలీజ్

- కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ వెల్లడి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నా 50 ఏండ్ల రాజకీయ అనుభవాన్ని కూర్చి 'హనుమంతుడు అందరివాడే' పేరుతో నా జీవిత చరిత్ర పుస్తకాన్ని రాస్తున్నట్టు మాజీ ఎంపీ వి హనుమంతరావు వెల్లడించారు. విద్యార్థి, యూత్ కాంగ్రెస్, పీసీసీ అధ్యక్షులుగా, కేంద్ర, రాష్ట్ర మంత్రిగా నా అనుభావాలను పొందుపరిచినట్టు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వచ్చే తరం వారికి తెలియాలంటూ బుక్ రాస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చౌహన్, కర్నాటక మంత్రి బోసురాజు, దీపాదాస్ మున్షి హాజరు కానున్నారు.

వైఖరి మార్చుకోకుంటేబీజేపీని భూస్థాపితం చేస్తాం

- తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్సీలను వర్గీకరించే అంశంపై బీజేపీ వైఖరి మార్చుకోకుంటే ఆ పార్టీని రాష్ట్రంలో భూస్థాపితం చేస్తామని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ హెచ్చరించింది. శనివారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో జేఏసీ చైర్మెన్ చెరుకు రాంచందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆ సమావేశాన్ని ఉద్దేశించి రాంచందర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇల్లును, బీజేపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామనీ, ప్రధాని మోడీని అడ్డుకుంటామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయడానికి వీలుకాదని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. కిషన్ రెడ్డి, మోడీలు మాలల, రాజ్యాంగ వ్యతిరేకులని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాలల పంతం - బీజేపీ అంతం అనే నినాదంతో ఆ పార్టీని ఓడిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్ నల్లాల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

అమెజాన్ ఉద్యోగుల భారీ సమ్మె

- ఒక్క పౌండ్ వేతనం పెంపుపై ఆందోళన



లండన్ : దిగ్గజ రిటైల్ కంపెనీ అమెజాన్‌కు ఉద్యోగ, కార్మికులు సెగ చూపిస్తున్నారు. బ్లాక్ ఫ్రైడే పేరుతో సమ్మె చేపడుతున్నట్టు హెచ్చరించారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతమైన కంపెనీ తమ ఉద్యోగులకు కేవలం ఒక్క పౌండ్ మాత్రమే వేతనం పెంచడంతో యాజమాన్యంపై ఆ వర్గాల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలోనే బ్రిటన్‌లో వచ్చే మంగళవారం నుంచి శుక్రవారం వరకు సమ్మె చేయనున్నట్లు అమెజాన్ ఉద్యోగులు తెలిపారు. నవంబర్ 24న బ్లాక్ ఫ్రైడే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే నాలుగు రోజుల పాటు వాక్ అవుట్ నిరసన చేపట్టారు. ఒక్క పౌండ్ వేతనం పెంపును నిరసిస్తూ కొవెర్టి వేర్‌హౌజ్ వద్ద 1000 మంది పైగా కార్మికులు ఆందోళన చేయడానికి సిద్ధం అవుతున్నారు.

ప్రస్తుతం పది గంటల పని విధానంతో గంటకు 11.80 పౌండ్లు మాత్రమే చెల్లిస్తుందని.. ఇది తమ జీవన వ్యయాలకు సరిపోవడం లేదని జీఎంబి ఆర్గనైజర్ రాచెల్ ఫాగన్ పేర్కొన్నారు. ఒక్క పెద్ద కార్పొరేషన్‌లో కార్మికులకు అతి తక్కువ చెల్లింపులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొవెంట్రిలోని తమ సమ్మె బ్రిటన్‌లోని మొత్తం లాజిస్టిక్‌ను ప్రభావితం చేయనుందని ఆమె తెలిపారు. అమెజాన్ తన వేతన పెంపు ప్రాధాన్యతల్లో మార్పులు చేయాలని రాచెల్ డిమాండ్ చేశారు.

అంచనాలు మించిన ఎస్‌బీఐ..



- క్యూ2లో రూ.14,330 కోట్ల లాభాలు

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మార్కెట్ నిపుణుల అంచనాలు మించి ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో ఎస్‌బిఐ నికర లాభాలు 8 శాతం వృద్ధితో రూ.14,330 కోట్లుగా నమోదయ్యాయి. రూ.14,220 కోట్ల మేర లాభాలు ఆర్జించే అవకాశాలున్నాయని మార్కెట్ నిపుణులు తొలుత అంచనా వేశారు. కాగా.. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.13,265 కోట్ల లాభాలు సాధించింది. క్రితం క్యూ2లో ఎస్‌బిఐ నికర వడ్డీపై ఆదాయం (ఎన్ఐఐ) 12.3 శాతం పెరిగి రూ.39,500 కోట్లుగా చోటు చేసుకుంది. రుణాల జారీలో 12.39 శాతం వృద్ధి నమోదయ్యింది. విదేశీ కార్యాలయాల రుణాలు రూ.5 లక్షల కోట్ల మార్క్‌ను చేరాయి. మొత్తం బ్యాంక్ డిపాజిట్లలో 11.91 శాతం వృద్ధి చోటు చేసుకుందని ఆ బ్యాంక్ తెలిపింది.

గడిచిన సెప్టెంబర్ త్రైమాసికం ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.55 శాతానికి తగ్గాయి. 2022 ఇదే సెప్టెంబర్ నాటికి 3.52 జిఎన్‌పిఎలు ఉన్నాయి. క్రితం క్యూ2 ముగింపు నాటికి ఎస్‌బీఐ నికర ఎన్‌పిఎలు ఏకంగా 0.64 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే కాలానికి 0.80 శాతంగా ఉన్నాయి. 2023 సెప్టెంబర్ నాటికి బ్యాంక్ మొత్తం డిపాజిట్లు 11.91 శాతం పెరిగి రూ.46.89 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

బిఒబి లాభాల్లో 28శాతం వృద్ధి

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) 2023-24 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 28.4 శాతం వృద్ధితో రూ.4,253 కోట్ల నికర లాభాలు సాధించింది. బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ)6.5 శాతం పెరిగి రూ.10,831 కోట్లుగా చోటు చేసుకున్నట్లు పేర్కొంది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో రూ.1,826 కోట్లుగా ఉన్న వడ్డీయేతర ఆదాయం.. గడిచిన క్యూ2లో ఏకంగా రూ.4,171 కోట్లుగా నమోదయ్యింది.

క్రోమ్‌లో దీపావళి ఆఫర్లు

హైదరాబాద్ : దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక డిస్కౌంట్లను అందిస్తున్నట్లు టాటా గ్రూపునకు చెందిన క్రోమ్ తెలిపింది. 'ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్' క్యాంపెయిన్‌లో తమ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు, గృహోపకరణాలు, స్మార్ట్‌ఫోన్లు, ఇతర విభాగాల ఉత్పత్తులపై పలు ఆకర్షణీయ ఆఫర్లను అందిస్తున్నామని పేర్కొంది. తగ్గింపు ధరలు నవంబర్ 15 వరకు అందుబాటులో ఉంటాయని తెలిపింది.

బోస్టన్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌తో అపోలో జట్టు

చెన్నయ్ : అడ్వాన్స్ పెడియాట్రిక్ కేర్‌లో విజ్ఞానాన్ని పంచుకోవడానికి అమెరికా కేంద్రంగా పని చేస్తున్న బోస్టన్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌తో జట్టు కట్టినట్లు అపోలో హాస్పిటల్స్ వెల్లడించింది. ఇందుకోసం పెడిసింక్ 2023 కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొంది. రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశంలో పెడియాట్రీషన్లకు సబ్ స్పెషాలిటీస్‌పై మరింత అవగాహన పెంచినట్లు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సనీతా రెడ్డి పేర్కొన్నారు.

నగరంలో లెక్కో కుచీనా షోరూం ఏర్పాటు

హైదరాబాద్ : ఇటాలియన్ ప్రేరేపిత మాడ్యులర్ కిచెన్‌లు, వార్డ్‌రోబ్‌లకు చెందిన లెక్కో కుచీనా హైదరాబాద్‌లోని నాగోల్‌లో కొత్త షోరూంను తెరిచింది. దాదాపు 2000 చదరపు అడుగుల్లో దీన్ని ఏర్పాటు చేసింది. నాణ్యత విషయంలో రాజీ పడకుండా, అత్యంత సున్నితమైన డిజైన్‌లను అందరికీ అందుబాటులో ఉంచాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నామని లెక్కో కుచీనా బిజినెస్ హెడ్ త్రిశూల్ డెవంగ, స్టోర్ పార్ట్‌నర్ రామ్ మోహన్ రావు పేర్కొన్నారు. తమ ఉత్పత్తులకు జర్మన్ ఇంజనీరింగ్ నాణ్యత హామీ ఇస్తున్నామన్నారు 2025 నాటికి దేశ వ్యాప్తంగా విస్తరించాలని నిర్దేశించుకున్నామన్నారు.

రెకిట్ నుంచి ఎసిడిటి తగ్గించే సిరప్

హైదరాబాద్ : ఎసిడిటి, గుండెల్లో మంటను తగ్గించడంలో సహాయపడే గావిస్కాన్ డబుల్ యాక్షన్ సిరప్‌ను ఆవిష్కరించినట్లు రెకిట్ తెలిపింది. ఆరోగ్యం, పోషకాహారం ఉత్పత్తుల కంపెనీ రెకిట్ ఈ కొత్త సిరప్‌ను తెలంగాణ మార్కెట్లోకి విడుదల చేసినట్లు శనివారం వెల్లడించింది. కడుపులో మంట వంటి లక్షణాలను గుర్తించడం చాలా కీలకం, ఛాతీలో అసౌకర్యాన్ని తగ్గించడానికి గావిస్కాన్ ఉపయోగపడుతుందని ఆ సంస్థ తెలిపింది.

బీఆర్ఎస్‌లో చేరిన రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బీజేపీ నుంచి వరంగల్ ఈస్ట్ టిక్కెట్ ఆశించి భంగపడి, ఆపార్టీకి రాజీనామా చేసిన రాకేష్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన్ని మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వాదానికి రూపురేఖను ఇచ్చిన వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. గొప్ప విజన్‌తో ఐటీ రంగాన్ని మంత్రి కేటీఆర్ ముందుకు తీసుకెళ్తున్నారనీ, భవిష్యత్ తెలంగాణ నిర్మాత ఆయనేనని చెప్పారు. మూడోసారి బీఆర్ఎస్ విజయం సాధించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన సయ్యద్ ఇబ్రహీం

- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనారిటీ నేత సయ్యద్ ఇబ్రహీం శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆపార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రి కే తారకరామారావు గులాబీ కండువా కప్పి ఆయన్ని పార్టీలోకి ఆహ్వానించారు. తిరిగి సొంతగూటికి చేరినట్టు ఈ సందర్భంగా ఇబ్రహీం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విజయం కోసం తాను పనిచేస్తానని చెప్పారు.